


# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 17 మే 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 204
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...





☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

**అనుగ్రహం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ పంచమి రా.2.33, పూర్వాషాఢ మ.3.07 వర్జ్యం రా.11.19 నుంచి 12.58 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.37 నుంచి 7.18 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- ఇటీవలి లాభాల నేపథ్యంలో మదుపరుల లాభాల స్వీకరణ
- సెన్సెక్స్ 200, నిఫ్టీ 42 పాయింట్లు నష్టం
- మెరుగ్గా రాణించిన స్మాల్, మిడ్ క్యాప్ షేర్లు

## పిల్లలమర్రికి అందాల భామలు..


3 లో

మిస్ వరల్డ్ పోటీల కోసం హైదరాబాద్ వచ్చిన సుందరీమణులు శుక్రవారం సాయంత్రం పాలమూరు పర్యటనకు వెళ్లారు. అక్కడ 750 ఏళ్ల చరిత్ర కలిగిన పిల్లలమర్రిని సందర్శిస్తారు. అక్కడ 2 గంటల పాటు సందడి చేశారు. మిస్ వరల్డ్ పోటీల కోసం హైదరాబాద్ వచ్చిన సుందరీమణులు తెలంగాణలో పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం పర్యటనకు వెళ్లారు. అక్కడ పిల్లలమర్రిని సందర్శిస్తారు.

### అంతర్జాతీయ సమాజం దృష్టికి

# పాక్ ఉగ్ర కుట్రలు


6 లో

- పలు దేశాల రాయబారులు, విదేశాంగ మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్
- ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచ దేశాలకు వివరించాలని నిర్ణయం
- విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్రం చర్యలు
- మే 22నుంచి జూన్ మొదటివారం వరకు ప్రతినిధుల పర్యటనలు
- సరిహద్దు ఉగ్రవాదం అంశంపై దేశ ఐక్యతను ప్రదర్శించే ప్రయత్నం

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్పై భారత్ ఇప్పటికే దౌత్య చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత దాయాది పై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేంద్రం పలు దేశాల రాయబారులు, విదేశాంగ మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదంపై పాకిస్థాన్ పోషిస్తున్న పాత్రపై న్యూదిల్లీ వైఖరిని అంతర్జాతీయ సమాజానికి స్పష్టం చేయడానికి విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

- అప్పులు తెచ్చి.. మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల పరిహారం
- ఉగ్రవాదాన్ని ఆపరేషన్ సిందూర్‌తో భారత్ 23 నిమిషాల్లోనే తుడిచేసాం
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్


6 లో

పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని కేంద్ర రక్షణమంత్ర రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు.

### విద్యుత్ డిమాండ్

# పెరిగింది


2 లో

- గ్రేటర్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలి
- ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది
- గ్లోబల్ కెపాబులిటీ సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారింది
- భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలి
- విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, రాబోయే భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## బీసీలు పనికి రారా..?

- సమాచార శాఖ కమిషనర్లలో బీసీలకు మొండిచేయి
- బీసీల ఎజెండా ఏమైంది?
- మిగిలిన 3 కమిషనర్లను బీసీలకే ఇవ్వాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

తెలంగాణలో సమాచార శాఖ కమిషనర్లుగా బీసీలు పనికి రారా అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృాఎష్ణయ్య కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని కీలక పదవులను బీసీలకు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.


2 లో

### 19న రాష్ట్ర క్యాబినెట్

## సమావేశం



రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఈ నెల 19న జరిగే అవకాశం ఉంది. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవంపై ఈ భేటీలో చర్చించనున్నారని సమాచారం. నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఎంత మంది అర్హులవుతారు, ఎంతమేర నిధులు అవసరమవుతాయన్న వివరాలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించే అవకాశాలున్నాయి.

వివరాలు-3లో

### భూభారతి చట్టం

# దేశానికే ఆదర్శం

- ప్రతి రైతు సమస్యకు పరిష్కార మార్గం
- భూ సమస్యల పరిష్కారం కోసమే ధరణి పోర్టల్ రద్దు
- ఈ చట్టం అమలులో రెవెన్యూ శాఖ అధికారులు కీలక పాత్ర పోషిస్తారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృాఎహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.


3 లో

## అంతా ఇంతే!




పొత్తుల కోసమేమో సార్

### నా వ్యాఖ్యలను

# వక్రీకరించారు

- గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి జరిగింది
- ఆ ప్రభుత్వంలోని మంత్రులు కమిషన్లకు కక్కుర్తి పడ్డారని స్పష్టం చేసా
- ఇలాంటి దుష్ప్రచారాలు ఇంకొకసారి చేస్తే సహించేది లేదు
- మంత్రి కొండా సురేఖ


2 లో

తాను వరంగల్లో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. నేను వరంగల్లో చేసిన వ్యాఖ్యల మీద కొంతమంది పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నరు.

## మాది రైతు ప్రభుత్వం

- రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు
- ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుంది
- పేమెంట్ ఆలస్యం లేకుండా వెంటవెంటనే పడేలా చర్యలు తీసుకుంటాం
- రైతులకు ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్‌కి పిర్యాదు చేయండి
- మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు అని, ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు ,దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఎస్ అన్ని జిల్లాల కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ జరిగింది.

### కేటీఆర్‌కు పిచ్చి

# ముదిరింది

- కమిషన్లతో ప్రభుత్వాన్ని నడిపిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే
- అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించిన ప్రజలు
- ఇందిరమ్మ పాలనలో అందరికీ న్యాయం చేస్తాం
- మంత్రి సీతక్క



2 లో

గత బీఆర్ఎస్ పాలనలో కమిషన్లకు కక్కుర్తి పడ్డారని, అందుకే ఆ పార్టీని ప్రజలు చీదరించుకున్నారని పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృాఎద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క విమర్శించారు. శుక్రవారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది అని ఆరోపించింది. కేటీఆర్ కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడు అంటూ మండిపడింది.



## మంత్రివర్గ విస్తరణపై బీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్మెంట్ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్చాట్లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా డిప్యూటీ సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విభేదాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్మెంట్ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినా కూడా రేవంత్ను పలకరించలేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణారావు నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. రివ్యూస్ అన్నీ కూడా ముఖ్యమంత్రి నివాసంలో పెట్టడంతో సీనియర్ మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు.
కొన్ని శాఖల్లో రేవంత్ జోక్యం చేసుకోవడం మంత్రులకు నచ్చడం లేదని చెప్పుకొచ్చారు. భూముల వ్యవహారంలో సీఎం, రెవెన్యూ మినిస్టర్కు గ్యాప్ పెరిగిందని స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. మంత్రి వర్గంలో అనుకూలం కంటే వ్యతిరేక మంత్రులే ఎక్కువ అని రేవంత్ భావిస్తున్నారని... అందుకే మంత్రి వర్గ విస్తరణను ముఖ్యమంత్రి ఆవుతున్నారని వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ రేవంత్కు ఇష్టం లేదన్నారు.

# విద్యుత్ డిమాండ్ పెరిగింది

- గ్రేటర్ పరిధిలో స్మార్ట్ పోల్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలి
- ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది
- గ్లోబల్ కెపాబులిటీ సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారింది
- భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలి
- విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, రాబోయే భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.
పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. ఇది ఒక గొప్ప విజయం. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది. 202526 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని భవిష్యత్తు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్కుమార్ సుల్తానియా, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, టీజీ రెడ్కో ఎండీ అనిల ఈ సమావేశంలో పాల్గొన్నారు.
పెరుగుతున్నవిద్యుత్తు అంచనాలకు సరిపడేలా విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ పైన దృష్టి సారించాలని అన్నారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి లో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలని, కొత్త గా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని చెప్పారు. గ్లోబల్ కెపాబులిటీ సెంటర్ల హబ్గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. భవిష్యత్తు లో డేటా సెంటర్ల హబ్ గా మారబోతుందని, హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలని.. ఫ్యూచర్ సిటీ లో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీల్లేదని, హై టెన్షన్ లైన్ల ను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సెక్రెటేరియట్, నక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలన్నారు. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునే ప్రణాళిక ఉండాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు.

# మాది రైతు ప్రభుత్వం

- రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు
- ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుంది
- పేమెంట్ ఆలస్యం లేకుండా వెంటవెంటనే పడేలా చర్యలు తీసుకుంటాం
- రైతులకు ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్‌కి పిర్యాదు చేయండి
- మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు అని, ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు ,దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఎస్ అన్ని జిల్లాల కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ జరిగింది. రుద్రంగిలో ఉండడం వల్ల వేములవాడ నుండి ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది. అధిక తూకం లేకుండా,ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా చర్యలు లేకుండా చర్యలు తీసుకోవడం తో పాటు పేమెంట్ ఆలస్యం లేకుండా వెంటవెంటనే పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రైతులకు ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్ కి పిర్యాదు చేయండి. రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. పంట ఎండిపోయింది అనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా, నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకున్నాం. మాది రైతుల ప్రభుత్వం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## కోడి గుడ్డు పైన ఈకెలు పీకినట్లు బిఆర్ఎస్ రాజకీయం

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి




తెలంగాణ బ్యూరోప్రతినిధిః కోడి గుడ్డు పైన ఈకెలు పీకినట్లు బిఆర్ఎస్ రాజకీయం చేస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. సైకో రాము (కేటిఆర్) కల్లు తాగిన కోతులాగా మాట్లాడుతున్నాడు అని అన్నారు. శుక్రవారం గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. రామప్పగుడి దగ్గర అత్యుచ్చాహం తో ఎవరో మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల కాళ్ళు కడిగిఉండొచ్చు. దానికి తెలంగాణ మహిళ ల ఆత్మ గౌరవం ఏమైంది అంటూ సోనియాగాంధీ కి ట్విట్ చేయడం ఏంటి. పదేండ్లు వాళ్ళ ఇంటి ఆడబిడ్డ గురించి తప్ప ఏ ఇంటి ఆడబిడ్డ గురించి మాట్లాడలేదు.
అలాంటి కేటిఆర్ మహిళల ఆత్మ గౌరవం గురించి మాట్లాడుతున్నాడు. కలెక్టర్ల కాళ్ళు కడిగించుకున్న దౌర్భాగ్య పరిస్థితి మీది కేటిఆర్. జనాన్ని తప్పుదోవ పట్టించాలని కేటిఆర్ రోజు ఎదో ఒకటి తప్పుడు ప్రచారం చేస్తుండు. బిఆర్ఎస్ అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తుంటే ,కేటిఆర్ డిస్టర్బ్ చేస్తున్నాడు. గతంలో దండుకున్న వందల కోట్ల రూపాయల తో కొన్ని యూట్యూబ్ చానల్స్ తో కేటిఆర్ తప్పుడు ప్రకారం చేస్తున్నారు. మార్ఫింగ్ వీడియోలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కొండా సురేఖ ఏ సందర్భంలో మాట్లాడిందో ఆమే సమాధానం చెప్తుంది అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# నా వ్యాఖ్యలను వక్రీకరించారు

- గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి జరిగింది
- ఆ ప్రభుత్వంలోని మంత్రులు కమీషన్లకు కక్కుర్తి పడ్డారని స్పష్టం చేసా..
- ఇలాంటి దుష్ప్రచారాలు ఇంకోకసారి చేస్తే సహించేదిలేదు
- మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తాను వరంగల్లో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. నేను వరంగల్లో చేసిన వ్యాఖ్యల మీద కొంతమంది పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నరు. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ పని చేయడానికి అయినా అప్పటి మంత్రులు పైసలు తీసుకునేవారని నేను మాట్లాడినా. అవి అక్షర సత్యం కూడా. ఆ మాటలకి నేను ఇప్పటికీ కట్టుబడి ఉన్నా. బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రుల పనితీరును... వారు ప్రతి ఫైలుకు డబ్బులు తీసుకునే వారని నేను ఆ వ్యాఖ్యలు చేసిన... అది నిజమో కాదో వాళ్ళకి తెలుసు. అయితే కొంతమంది నా వ్యాఖ్యలను తప్పుగా వక్రీకరించడం సహేతుకం కాదు. మా ప్రభుత్వం అద్భుతంగా పరిపాలన చేస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు తమ పెయిడ్ సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేసే కుట్ర చేస్తున్నారు. అందులో భాగంగానే ఆ వీడియోలో నా వ్యాఖ్యల్ని ముందు వెనక కొంత తీసేసి, మిగతా కొంత పార్ట్ ను కావాలనే హైలైట్ చేయడం వెనుక ఉన్న కుట్ర ఇదే. నేను అన్నది కేవలం గత ప్రభుత్వంలో మంత్రులు పైసలు తీసుకొని పనిచేసేవారినీ మాత్రమే. కానీ నా వ్యాఖ్యలను పెయిడ్ సోషల్ మీడియా వాళ్ళు ఎడిటింగ్ చేసిన మార్ఫింగ్ వీడియో చేసి రెండు రోజులుగా సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ వీడియోను ఇలా సర్క్యులేట్ చేసి... మా కేబినెట్ సభ్యుల మధ్య గొడవ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరికాదు. మీ ఆశలు నెరవేరవు అసలే. మా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులంతా అద్భుతంగా పనిచేస్తున్నారు. మా ప్రభుత్వానికి పనిచేసుడు తెలుసు. పరిపాలన చేయడం మాకు తెలుసు. మీ బీ ఆర్ ఎస్ వాళ్ళకి సోషల్ మీడియాలో దొంగ ప్రచారం, తప్పుడు ప్రచారం ఎలా చేయడమో మాత్రమే తెలుసు. ఇటువంటి దుష్ప్రచారాలు ఇంకొకసారి చేస్తే ఎంత మాత్రం సహించేదిలేదు. ఇలా చేసే ఏ ఒక్కరిని వదిలి పెట్టేది లేదు. అసలు మీ బీఆర్ఎస్ నేతల నిర్వాకం వల్లనే కదా మంత్రులకు డబ్బులు ఇస్తే తప్ప ఫైళ్లు క్లియర్ కావు అనే భావన ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. కానీ మా కాంగ్రెస్ మంత్రులు అలా కాదు. మీ బీఆర్ఎస్ హయాంలో పైసలిస్తేనే పనులు జరిగేవి. ఈ విషయం మీ హయంలో పని చేసిన మంత్రి నాయిని నరసింహారెడ్డి... కేసీఆర్ మానస పుత్రిక ఆయన మిషన్ కాకతీయలో ఉన్న కమిషన్ బాగోతాన్ని కమిషన్ కాకతీయ అని సంబోధించి మీ అవినీతిని బయట పెట్టలేదా? ఇక దళిత బంధులో ప్రతి ఎమ్మెల్యే 30% కమిషన్ తీసుకుంటారని అప్పటి సీఎం కేసీఆర్ మీ ఎమ్మెల్యేల గురించి చెప్పలేదా?ఊర్ల మీద పడి ప్రజల రక్తాన్ని పిలిచారు కాబట్టే ప్రజలు మీకు ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. అయినా మీ బుద్ధి మారలేదు. ప్రతి అంశానికి వక్రభాష్యాలు చెబుతూ మీ వంకర బుద్ధిని బయట పెట్టుకుంటున్నారు. పద్ధతి మార్చుకోకపోతే అవినీతికి, అబద్ధాలకు పుట్టిన విష పురుగు బీఆర్ఎస్ ను ప్రజలే నామరూపాలు లేకుండా నలిపేస్తారు అని మంత్రి కొండా సురేఖ తెలియజేశారు.

# కేటీఆర్‌కు పిచ్చి ముదిరింది

- కమిషన్లతో ప్రభుత్వాన్ని నడిపిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే
- అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించిన ప్రజలు
- ఇందిరమ్మ పాలనలో అందరికీ న్యాయం చేస్తాం
- మంత్రి సీతక్క




తెలంగాణ బ్యూరోప్రతినిధిః గత బీఆర్ఎస్ పాలనలో కమిషన్లకు కక్కుర్తి పడ్డారని, అందుకే ఆ పార్టీని ప్రజలు చీదరించుకున్నారని పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క విమర్శించారు. శుక్రవారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది అని ఆరోపించింది. కేటీఆర్ కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడు అంటూ మండిపడింది. చెల్లి రేపో మాపో రాజీనామా చేస్తదని తెలుస్తుంది అన్నారు. కమిషన్లకి కక్కుర్తి పడ్డది కేటీఆర్.. బీఆర్ఎస్ పార్టీది కమిషన్ల ప్రభుత్వం, కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం మాది అని ఆమె అన్నారు. ఇక, సుందరిమణుల్లో ఒకరికో ఒక్క అమ్మాయి అలా చేస్తే దాన్ని ప్రభుత్వానికి అంట గట్టడం అవివేకం, దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేటీఆర్ అబద్ధాలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు..గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో భూములు మారిపోయాయని మంత్రి సీతక్క పేర్కొంది. అయితే, ధరణిలో మోఖ మీద ఉన్న రైతులకు కాకుండా వేరే వాళ్ళకి భూములు పట్టాలు చేశారని సీతక్క అన్నారు. భూమి న్యాయంగా ఎవ్వరికి దక్కాలో వారికే దక్కేందుకు తీసుకొచ్చిందే భూ భారతి లక్ష్యం.. భూ స్వాములకు తిరిగి భూములు తీసుకోవడం కోసం ధరణి పని చేసింది.. జూన్ 2వ తేదీ నుంచి రైతుల కన్నీళ్లు తుడిచేది భూ భారతి అమలు చేస్తున్నాం.. ఇక, రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు.. ఐటిడిఎల పరిధిలో ఉన్న వాళ్ళకు స్పెషల్ గా ఇండ్లు ఇస్తాం.. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే ఇందిరమ్మ ఇండ్లు.. ప్రజా ప్రతినిధులు అర్హత లేని వారు ఉంటే చెప్పండి తొలగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ లిస్టులో రాకపోతే తరువాత వచ్చే లిస్టులో ఉంటదని మంత్రి సీతక్క వెల్లడించింది. ఇక, భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా రెండో విడత పెంచికల్ పెట్ లో నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు. 12 ఏళ్ల నుంచి ఎదుర్కొంటున్న చిక్కుముడులను తీయడానికి భూ భారతి చట్టం తీసుకొచ్చాం.. కాస్తూ కాలం తీసేయడంతో రైతులు ఆత్మహత్యలు, అధికారులపై దాడులు జరిగాయి.. కేసీఆర్ మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాహుల్ గాంధీ కూడా ధరణిని తీసేస్తామని అన్నారు.. రైతు హక్కులు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. పోడు చేస్తున్న రైతులకు గిరి వికాసం క్రింద సోలార్ ను అందించి భూమి సస్యశ్యామలం చేయాలని కోరారు.. ప్రతి నియోజకవర్గంలో3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం.. ఐటిడిఎ నుంచి కూడా ఆదివాసులకు అందించేందుకు చర్యలు చేపట్టాం.. ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు రైతులకు సహకరించాలి, ఎలాటి ఇబ్బందులు పెట్టొదని పేర్కొన్నారు. కొత్త అడవిని కొట్టవద్దు. దాని కోసం అవగాహన కల్పిస్తామని మంత్రి సీతక్క చెప్పారు.

# హరీష్‌రావుతో కేటీఆర్ భేటీ

### తాజా పరిణామాలపై సుదీర్ఘ చర్చ





తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. మాజీ మంత్రి హరీశ్రావు నివాసానికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. అనారోగ్యంతో ఉన్న హరీశ్రావు తండ్రి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అనంతరం తాజా పరిణామాలు, రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య దాదాపు రెండు గంటల పాటు చర్చ జరిగినట్టు సమాచారం. సామాజిక మాధ్యమాల్లో తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఇటీవల ఖండించిన హరీశ్రావు.. అధినేత కేసీఆర్ మాట ప్రకారమే నడుచుకుంటానని స్పష్టం చేశారు. కేటీఆర్కు నాయకత్వ బాధ్యతలు అప్పగించినప్పటికీ తాను సహకరిస్తానని చెప్పారు. తనపై కుట్రలు చేస్తున్నారని, సమయం వచ్చినప్పుడు బయటపెడతానని ఎమ్మెల్సీ కవిత ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్రావు భేటీ ప్రాధాన్యం సంతరించుకొంది.

# స్వయం ఉపాధి పథకాలు ఎంచుకోవాలి

- చాయ్ వ్యాపారానికి కార్పొరేట్ లుక్
- యువత కోసం టాలీవుడ్ నటుడి కార్పొరేట్ ఉపాధి మార్గం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జనాలకు రుచికరమైన గరం చాయ్ తాగిపిస్తూ, యువతకు కార్పొరేట్ స్థాయి ఉపాధి చూపిస్తున్నాడు సినీ నటుడు, వ్యాపారవేత్త, సామాజిక సేవకులు అభినవ్ సర్దార్. తెలుగు రాష్ట్రాల్లో టీ బిజినెస్కు పర్ఫెక్ట్ కార్పొరేట్ బ్రాండ్గా తీర్చిదిద్దిన 'హైదరాబాదీ చాయ్ అడ్డా' సంస్థను దేశవ్యాప్తంగా విస్తరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో తాజాగా తన నూతన ప్రీమియం ఫ్రాంచైజీని హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పీపట్నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పీపట్నాయక్ మాట్లాడుతూ.. "ఈ తరం యువత ఉద్యోగాలు సైతం వదిలి టీ వ్యాపారంలో దూసుకుపోయేందుకు సరదా పడుతున్నారు. యువతకు కార్పొరేట్ స్థాయి వ్యాపారం చూపించేలా నటుడు అభినవ్ సర్దార్ చాయ్కు కొత్త నిర్వచనాన్ని చెబుతూ 'హైదరాబాదీ చాయ్ అడ్డా' సంస్థను ప్రారంభించారు. ప్రీమియం ఫ్రాంచైజీలను దేశవ్యాప్తంగా అందిస్తూ యువతకు చక్కని ఉపాధి చూపిస్తున్నారు. జీవితంలో ఎదగాలనుకునే వారికి చక్కని వ్యాపార అవకాశం ఇది" అని అన్నారు. 'హైదరాబాదీ చాయ్ అడ్డా' సంస్థ నిర్వహకులు అభినవ్ సర్దార్ మాట్లాడుతూ.. "దేశంలోని యువతకు కార్పొరేట్ స్థాయిలో ఉపాధి అందించాలనే ఉద్దేశంతో దేశంలోనే తొలిసారిగా 2016లో 'హైదరాబాదీ చాయ్ అడ్డా'ను ప్రారంభించాము. ప్రతి చాయ్ కప్పులో సంప్రదాయాన్ని, ఆధునికతను మేళవించిన.. చాయ్ను కేవలం పానీయం కాకుండా ఒక భావోద్వేగ అనుభవంగా మార్చే లక్ష్యంతో ప్రారంభమైన హెచ్సీఏ, ఇప్పుడు ఒక సాంస్కృతిక ఉద్యమంగా మారింది. ఇప్పటికే ఫ్రాంచైజీలు తీసుకున్న వారు చాలా సంతోషంగా ఉన్నారు, ఈ కాన్సెప్ట్ చాలా మందికి నచ్చడంతో ఫ్రాంచైజీలను తీసుకుని స్టోర్స్ ప్రారంభించాలనుకుంటున్నారు. ఇందుకోసం ఫ్రాంచైజీ మోడళ్లను దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాము. అభిరుచి కలిగిన వ్యాపారవేత్తలు ఈ బిజినెస్ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం ఆర్జించే లాభసాటి వ్యాపారం ఇది. ఉద్యోగం కంటే ఈ వ్యాపారంతో ఎక్కువ సంపాదించవచ్చు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్, నిర్మాత లగడపాటి శ్రీధర్, జెమిని సురేష్, నటులు లోహిత్ కుమార్, షానీ, పలువురు మోడల్స్, టీవీ కళాకారులు పాల్గొని 'హైదరాబాదీ చాయ్ అడ్డా' ఫ్రాంచైజీని తీసుకుని స్టోర్ను యువత అందిపుచ్చుకుని కార్పొరేట్ ఉపాధి పొందాలని సూచించారు.

## ఫీజు రియంబర్స్మెంట్‌పై సర్కార్ నిర్లక్ష్యం..

- ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కోర్సుల ఫీజులు పెంచవద్దు..
- పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్లు ఫీజుల బకాయిలు చెల్లించాలి
- వేముల రామకృష్ణ అధ్యక్షులు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 8వేల కోట్లకు చేరిన ఫీజుల బకాయిలు అంధకారంలో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు మారిందని తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆవేదన చెందారు. వెంటనే బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థి సంఘం నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులపై కాలేజ్ యాజమాన్యాలు ఫీజులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు, కోర్సు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. ఉద్యోగాలు కోల్పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కోర్సుల ఫీజులు పెంచవద్దు.. పేద విద్యార్థులకు విద్యల దూరం చేయవద్దు.. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బగ్గాలు చెల్లించకుంటే, ఫీజులు పెంచితే తెలంగాణ ఉద్యమ తరహా ఆర్ కృష్ణయ్య నేతృతంలో మరో విద్యార్థి ఉద్యమం తథ్యం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### జే.ఎన్.హెచ్.ఎస్. అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లోని ది జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యాలయములో హౌసింగ్ సొసైటీస్ సందర్శన్ లో భాగంగా సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మండభేరి గోపరాజును తెలంగాణ తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురుంచి అడిగి తెలుసుకున్నారు అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ రాష్ట సహకార శాఖచే రిజిస్టర్ కాబడిన హౌసింగ్ సొసైటీస్ లకు రాష్ట కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ గృహ నిర్మాణ సంక్షేమ పథకాలలో హౌసింగ్ సొసైటీస్ లోని నిరుపేద సభ్యులకు అవకాశం కల్పించి హౌసింగ్ సొసైటీస్ అభివృద్ధికి తోడ్పాటు అందిచే విధముగా కృషి చేస్తూ రాష్ట కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్ళుటకు తెలంగాణ రాష్టములోని హౌసింగ్ సొసైటీస్ అన్ని ఒకే వేదిక పైకి కలిసి రావాలన్నారు. ఇంకా ఈ కార్యాక్రమంలో ది జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పాలక మండలి సభ్యుడు కమలాకర్ చార్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు పనికి రారా..?

- సమాచార శాఖ కమిషనర్లలో బీసీలకు మొండిచేయి
- కాంగ్రెస్.. బీసీల ఎజెండా ఏమయ్యింది
- మిగిలిన 3 కమిషనర్లను బీసీలకే ఇవ్వాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో సమాచార శాఖ కమిషనర్లుగా బీసీలు పనికి రారా అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని కీలక పదవులను బీసీలకు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.
సమాచార శాఖ కమీషనర్లలో ఒక బీసీకి ఇవ్వరా! ఇంత అన్యాయమా? – బి.సి ఏజెండా ఏమైంది. మిగిలిన 3 కమిషనర్లను బీసీలకే ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ నేత ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. సమాచార శాఖకు చీఫ్ కమిషనర్ తో సహా 6 మంది కమిషనర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇందులో ఒక్కరికి కూడా బీసీలకు చెందిన వారిని నియమించలేదని ఆర్. కృష్ణయ్య ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఇకనైనా మిగిలిన 3 కమిషనర్ పోస్టులలో మొత్తం బీసీలకు నియమిందాలని ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఒకవైపు ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతంకు రిజర్వేషన్లు పెంచుతామని అసెంబ్లీలో బిల్లు పాస్ చేశారు. ఇంకొక వైపు రాహుల్ గాంధీ జనాభా ప్రకారం బీసీలకు పదవులు ఇస్తామని వరుస ప్రకటనలు ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జనాభా గణనను తెలంగాణ బీసీ ఎజెండా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తూ తెలంగాణ మోడల్ ఆదర్శంగా తీసుకున్నారంటూ రాజీవ్ గాంధీ ప్రకటననలను గుప్పిస్తున్నారు. తెలంగాణ మోడల్ అంటే ఇలా ఒక్కరికీ కూడా పదవిలో కూడా బీసీలకు ఇవ్వకపోవటమేనా అని ప్రశ్నించారు. ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర బి.సి వ్యతిరేక చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుంది. మంత్రివర్గంలో కేవలం ఇద్దరికీ ఇచ్చి అవి ప్రాధాన్యత లేని శాఖలు ఇచ్చి అవమానపరిచారు. కార్పొరేషన్ చైర్మన్ ఇతర నామినేటెడ్ పదవులలో బీసీలకు 20 శాతం పదవులు కూడా ఇవ్వలేదు. అదికారుల నియమకాలలో బి.సి.లకు అన్యాయం చేస్తున్నారు. ఇక స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి జీవో తీసి అమలు చేయకుండా కేంద్రం మీద నెడుతూ తప్పించు కోవాలని చూస్తున్నారు. పేరుకు ప్రచారం కోసం బీసీ అజెండా వాడుకుంటున్నారు.
కానీ ఆచరణలో అగ్రకులాలకు పదవుల ఇస్తూ బీసీలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అలాగే కాలేజీ విద్యార్థులకు పీజుల బకాయిలు చెల్లించకుండా వారు చదువుకోకుండా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టర్లకు వేల కోట్లు బిల్లులు 10 శాతం కమిషన్లు తీసుకొని చెల్లిస్తున్నారు. కానీ రాష్ట్రంలో లక్షమంది విద్యార్థులకు ఒక కాంట్రాక్టర్లకు ఇచ్చే బిల్లుకు ఇచ్చే మొత్తంతో 14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫీజులు ఇవ్వవచ్చునని అన్నారు. బహిరంగంగా ఇంత అవినీతి పాల్పడుతూ కమిషన్లు తీసుకుంటున్న అవినీతి చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం విద్యార్థులకు ఇన్ని ఇబ్బందులు పెడుతున్న ప్రతిపక్షాలు నోరు మెదపడం లేదని ఆర్.కృష్ణయ్య విమర్శించారు.

సూర్య
హైదరాబాద్ శనివారం
17 మే 2025





# పదవుల పంపిణిలో రెడ్ల ఆధిపత్యం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల ఓట్ల తో అధికారంలోకి వచ్చిన తర్వాత ,సామాజిక న్యాయం అనే పదం తరుచుగా వినిపించినా, ఆచరణలో మాత్రం బీసీలకు గాయం చేసినది.ముఖ్యమంత్రి పదవి నుంచి, కేబినెట్, నామినేటెడ్ పదవులు ,సలహా దారులు ఒకటేమిటి సమస్త ఒకే సామాజిక వర్గానికే నింపేసింది.బీసీల ఆశల మీద కాంగ్రెస్ పార్టీ మరోసారి నీళ్లు చదివిందన్నారు. తెలంగాణ జనాభాలో బీసీలు 56.36% కంటే ఎక్కువ ఉన్నా, వారిని కాదని ఒక సామాజిక వర్గానికే పెద్ద పీట వేయడం, బీసీలకు ప్రభుత్వం అధికార వ్యవస్థలో గౌరవప్రదమైన స్థానం కల్పించ కుండా చేసింది.కీలక శాఖలు, ప్రాజెక్టు చైర్మన్లు,కార్పొరేషన్ చైర్మన్లు, సలహాదారులుగా బీసీలకు సముచిత స్థానం లభించకపోవడం ప్రజాస్వామ్య సమతుల్యతకు విరుద్ధం. రాహుల్ గాంధీ పేర్కొన్న సామాజిక న్యాయం ప్రకటన కేవలం నినాదంగా మిగిలిపోయింది. ఇప్పటివరకు బీసీ వర్గాలు నిశ్శబ్దంగా ఉన్నా, అది అంగీకార మౌనం కాదని స్పష్టం అవుతోంది. విద్యార్థి, యువజన సంఘాలు, సామాజిక ఉద్యమ నాయకులు సముచిత ప్రాతినిధ్యం కోరుతూ వేదికలపై గళమెత్తుతున్నారు. ఇది భవిష్యత్తులో ఆత్మగౌరవ నినాదంతో పెద్ద ఉద్యమంగా మారే అవకాశం స్పష్టం గా ఉంది. బీసీల అభివృద్ధికి అవసరమైన విధానాలు, నిధుల కేటాయింపులు, ఉపాధి అవకాశాలు, చిన్న పరిశ్రమల ప్రోత్సాహం వంటి అంశాలను ప్రభుత్వంలో బీసీ నేత ప్రాతినిధ్య కీలకం. చట్ట సభలలో బీసీల ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల ఆ వర్గం ఆర్థికంగా మరింత వెనుకబడే పరిస్థితి నెలకొంది.తెలంగాణలో బీసీ ఓటు బ్యాంక్ చాలా ప్రభావ ఒకగితే, అధికారం వైపు వారి ప్రయాణం ఖచ్చితంగా ఉంటుంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్కు బీసీల ఓటు కీలకంగా మారినప్పటికీ, ప్రస్తుతం అదే వర్గంలో అసంతృప్తి వెల్లివిరుస్తోంది. ఈ ఓటు ప్రభావం వేదికల వైపుకు మళ్లుతుండడం సూచనలు కాంగ్రెస్కు రాజకీయంగా హెచ్చరికగానే భావించాలి. ఈ మధ్య కాలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు నిదర్శనం అని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం నినాదంగా కాకుండా, కార్యాచరణగా మారాలి.

# భూభారతి చట్టం దేశానికే ఆదర్శం

- ప్రతి రైతు సమస్యకు పరిష్కార మార్గం
- భూ సమస్యల పరిష్కారం కోసమే ధరణి పోర్టల్ రద్దు
- ఈ చట్టం అమలులో రెవెన్యూ శాఖ అధికారులు కీలక పాత్ర పోషిస్తారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూభారతి చట్టంలో పైలట్ మండలం గా ఎంపిక చేసిన జిల్లాలోని పెంచికల్ పేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తనసరి అనసూయ (సీతక్క), ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్, దోత్రే, ఎస్.పి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, మేధావుల సూచనలు, 18 రాష్ట్రాలలోని భూ చట్టాలపై అధ్యయనం చేసి న్యాయనిపుణుల సలహాలు, ప్రజల అభిప్రాయాలతో రూపొందించిన భూభారతి చట్టంలోని అంశాలు ప్రతి రైతు సమస్యకు పరిష్కార మార్గం చూపుతుందని తెలిపారు. జూన్ 2వ తేదీ నాటికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న మండలాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధరణి లో గల లోపాలు, సమస్యల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భూ సమస్యల పరిష్కారం కొరకే ధరణి పోర్టల్ లు రద్దుచేసి భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం అమలులో రెవెన్యూ శాఖ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. జూన్ 2వ తేదీ నాటికి 10 వేల 956 గ్రామాలలో గ్రామ పాలన అధికారుల వ్యవస్థ ప్రారంభిద్దామని తెలిపారు. రెగ్యులర్ సర్వేయర్లు కాకుండా ఇంకా 5 వేల మంది లైసెన్స్ సర్వేయర్లను 3 నెలల పాటు శిక్షణ అందించి నియమించడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అధికారుల సమన్వయంతో అర్హుల జాబితా రూపొందించడం జరిగిందని తెలిపారు. అటవీశాఖ అధికారులు పోడు సాగు చేసే వారి పట్ల అత్యుత్సాహం ప్రదర్శించకూడదని, పంట సాగుకు అడ్డు పడకూడదని తెలిపారు. జిల్లాలోని రైతుల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి మాట్లాడుతూ భూమితోనే మానవ జీవితం ముడిపడి ఉందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో భూ సమస్యలు పెరిగాయని, గత ప్రభుత్వంలో భూమి లేకుండా పట్టాలు చేశారని, అసలు పట్టాదారుకు భూమి దక్కకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా సాదా బైనమాల పరిష్కారానికి మార్గం లభిస్తుందని, ప్రతి రైతు భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, పోడు సాగు చేసుకునే వారికి అటవీ అధికారులు అడ్డు పడకూడదని తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు నిబంధనల ప్రకారం తమ వంతు ప్రోత్సాహం అందించాలని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో భూభారతి చట్టం ల్యాండ్ మార్క్ గా నిలుస్తుందని తెలిపారు. ధరణి వ్యవస్థలోని లోపాలతో భూ సమస్యలు తలెత్తాయని అన్నారు. భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాల ద్వారా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, న్యాయస్థానాలకు వెళ్లే అవసరం ఉండదని, మండల తహసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ స్థాయిలలో భూ సమస్యల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో జిల్లాలోని పెంచికల్ పేట మండలం పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందని, జిల్లాలోని 15 మండలాలలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి చట్టంలోని అంశాలు, హక్కులను వివరించడం జరిగిందని తెలిపారు. పెంచికల్ పేట మండలంలోని 19 రెవెన్యూ గ్రామాలలో ఇప్పటికే నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 236 దరఖాస్తులు వచ్చాయని, 84 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, మిగతా 152 దరఖాస్తులు సాదా బైనమా, పి. ఓ. టి. కేసులు, తన సమస్యలపై వచ్చాయని తెలిపారు. జూన్ 2వ ఏది నాటికి మిగతా మండలాలలో రెవిన్యూ సదస్సుల నిర్వహణకు యంత్రంగాన్ని సిద్ధంగా ఉంచామని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి ప్రాణహిత నది ప్రవహిస్తున్న సాగునీటికి ఉపయోగం లేకుండా ఉందని, తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణం కొరకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సర్వేలు నిర్వహించి నిర్మాణాలు చేపట్టి ఈ ప్రాంత భూములకు సాగునీటిని అందించాలని కోరారు. ఈ ప్రాంతంలో ఎక్కువమంది రైతులు ఆదివాసీలేనని, వారు పోడు వ్యవసాయ సాగు చేస్తున్నారని, అటవీశాఖ అధికారులు పోడు సాగును అడ్డుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన భారతి చట్టంలో పేద రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అంతకుముందు నిర్మల్ నుండి హెలికాప్టర్ ద్వారా వచ్చిన రాష్ట్ర మంత్రులను హెలిప్యాడ్ వద్ద జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# 19న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఈ నెల 19న జరిగే అవకాశం ఉంది. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవంపై ఈ భేటీలో చర్చించనున్నారని సమాచారం. నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఎంత మంది అర్హులవుతారు, ఎంతమేర నిధులు అవసరమవుతాయన్న వివరాలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించే అవకాశాలున్నాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంపై కూడా మంత్రిమండలి చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## గత ప్రభుత్వం కాలేశ్వరం పేరుతో దోపిడీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుకే మళ్లించిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ అన్నారు. అయినా ఆ ప్రాజెక్టు నిర్మాణంలోనే దెబ్బతిన్నదని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అక్రమాలు చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి నిధులను కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్లించిందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. సాగర్ రింగడ్ చౌరస్తాలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఫ్లైఓవర్ లూప్ను గురువారం జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్రెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు సుజాతానాయక్తో కలిసి మధుయాష్కీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం, పది రోజుల్లో ఫ్లైఓవర్ పనులు పూర్తవుతాయని, వాహనదారులకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఎల్బీనగర్ నుంచి వచ్చే వాహనాలు కర్మన్ఘాట్, చంపాపేట, సంతోష్నగర్ వైపు వెళ్లేందుకు సులభతరం కానుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్రెడ్డి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్రెడ్డి, శ్రీపాల్రెడ్డి, దేరంగుల కృష్ణ, తోకటి కిరణ్, ప్రవీణ్రెడ్డి, కందికంటి శ్రీధర్గౌడ్, సుధీర్ పాల్గొన్నారు.

## తెలంగాణలో 22కోట్ల ఏళ్ల నాటి రాక్షసబల్లి అవశేషాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మంచు యుగం.. రాతి యుగం నాటి చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లు లభ్యమైన తెలంగాణ ఇప్పుడు మరో ప్రాచీన యుగానికి నిలయమని తేలింది. అంటే.. 26 లక్షల సంవత్సరాల క్రితం నాటి మంచు యుగానికంటే ముందే.. ట్రయాసిక్ యుగంలోని తొలి భాగం(జురాసిక్ యుగం-- 20-25 కోట్ల సంవత్సరాల క్రితం)లోనూ తెలంగాణ చరిత్రకు సంబంధించిన ఆధారాలు నిర్ధారణ అయ్యాయి. 1980లలో జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో.. ప్రాణహిత-గోదావరి లోయలోని అన్నారం అనే గ్రామానికి దక్షిణాన కిలోమీటరు దూరంలో శాస్త్రవేత్తలు ఓ రాక్షసబల్లి(డైనోసార్) అవశేషాలను గుర్తించారు. అప్పటి నుంచి కొనసాగిన పరిశోధనలు తాజాగా పూర్తయ్యాయి. ఈ పరిశోధనల్లో ఆ రాక్షసబల్లి వయసు 22.9-23.3 కోట్ల సంవత్సరాల మధ్య ఉంటుందని నిర్ధారణ అయ్యింది. ఆ అవశేషాలు ట్రయాసిక్ యుగంలో జీవించిన హరేరాసారియా వర్గానికి చెందినది శాస్త్రవేత్తలు తేల్చారు. ఇది మాంసాహార డైనోసార్. దక్షిణ అమెరికా వెలుపల ఈ జాతి రాక్షస బల్లిని కనుక్కోవడం ఇదే మొదటిసారి. ఈ డైనోసార్కు శాస్త్రవేత్తలు మలేరీరాప్టర్ కుట్టీ అని పేరు పెట్టారు. ప్రాణహిత-గోదావరి లోయల్లోని మలేరీ ఘాట్ల వద్ద ఈ డైనోసార్ అవశేషాలు లభించడంతో ఆ ప్రాంతం పేరును.. తొలిసారి దీన్ని కనుగొన్న శాస్త్రవేత్త తారావత్ కుట్టీ పేరును కలిపి.. దీనికి మలేరిరాప్టర్ కుట్టీ అని నామకరణం చేశారు. రాతి యుగానికి ముందు మంచు యుగం.. అంతకు ముందు ఉష్ణయుగం ఉన్నట్లు చరిత్రకారులు చెబుతుంటారు. ట్రయాసిక్ యుగంలోనూ వేడి ఎక్కువగా ఉండేదని చెబుతారు. అప్పటి వాతావరణ మార్పులకు అనుగుణంగా డైనోసార్లు ఎలా అభివృద్ధి చెందాయనే పరిశోధనలు ఇంకా సాగుతున్నాయి. తెలంగాణలో లభించిన డైనోసార్ అవశేషాలతో.. ఈ పరిశోధనల్లో మరింత వేగం పుంజుకోనున్నట్లు తెలుస్తోంది.



# 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- యాసంగి లోనూ రికార్డ్ స్థాయిలో దిగుబడి
- 130 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా
- 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు
- తడిసిన ధాన్యం కొనుగోలుకు ఆదేశాలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యాసంగి సీజన్ లో ఇప్పటి వరకు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 60.14 లక్షల ఎకరాలు సాగు చేయగా ధాన్యం దిగుబడి అంచనా 130 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతి పై శుక్రవారం మధ్యాహ్నం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్, డైరెక్టర్ ప్రసాద్ లతో పాటు మార్కెటింగ్, వ్యవసాయ శాఖాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుందన్నారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు ధాన్యం దిగుబడి ప్రతిబింబిస్తుందన్నారు. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 8,348 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా ఉండేందుకు గాను పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గత రబీ సీజన్ తో పోల్చి చూస్తే ఈ రబీ సీజన్ లో అదనంగా 1,311 కొనుగోలు కేంద్రాలు కొత్తగా ఏర్పాటు చేశామన్నారు.ధాన్యం కొనుగోలులో రానున్న 10-12 రోజులు కీలకం అని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు. ధాన్యం కొనుగోలును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ప్రభుత్వం నిర్దేశించుకున్న రీతిలో ఇప్పటికే 71 శాతం మేర కొనుగోలు ప్రక్రియను పూర్తి చేశామన్నారు. కొనుగోలు ప్రక్రియ సునిశితమైనందున ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. తాజాగా అక్కడక్కడా సంభవిస్తున్న వర్షాలకు తడిసింది అని భావిస్తున్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అయితే ధాన్యం కొనుగోలు అంశంలో జరుగుతున్న అసత్యపు ప్రచారాన్ని నివారించే విదంగా చర్యలు చేపట్టి రైతులకు భరోసా కలిగించాలని ఆయన అధికారులకు చెప్పారు. తప్పుడు ప్రచారం అని నిర్ధారణ జరిగితే వాస్తవాలను ప్రజలకు బహిర్గతం చేయాలని ఆయన సూచించారు.తెల్ల రేషన్ కార్డుల జారీ అంశంపై స్పందిస్తూ అర్హులైన వారి దరఖాసస్థుల పరిశీలన తుది దశకు చేరిందన్నారు.నిర్ణిత గడువు లోపు పరిశీలన పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 90 లక్షల తెల్ల రేషన్ కార్డుల ద్వారా 2.82 కోట్ల మంది లబ్ది పొందుతున్నరన్నారు.

## చర్చిల వద్ద ట్రాఫిక్ చాలాన్ల సమస్య నివారించాలి

### సీఎం ప్రజావాణిలో బిషప్స్, పాస్టర్స్ వినతి : డీజీపీకి లేఖ రాసిన చిన్నారెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని చర్చిల వద్ద ప్రతి ఆదివారం క్రిస్టియన్స్ ప్రార్థనలు చేసే సమయంలో వాహనాలు రోడ్డు ప్రక్కన పెడుతుంటే ట్రాఫిక్ పోలీస్ లు చాలాన్లు వేస్తున్నారని, ఈ సమస్యను నివారించాలని కోరుతూ బిషప్స్, పాస్టర్స్, క్రిస్టియన్ సంఘం ప్రతినిధులు సీఎం ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన చిన్నారెడ్డి డీజీపీకి లేఖ రాశారు. చర్చిల వద్ద చాలాన్ల సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి ఆ లేఖలో పేర్కొన్నారు. క్రిస్టియన్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనే సాల్మన్ రాజ్ నేతృత్వంలో ప్రతినిధులు సీఎం ప్రజావాణికి వచ్చారు.

# ప్రయాణికుల రక్షణకే రైల్వే పోలీస్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఇటీవల జరిగిన రైల్వేఘటనల మేరకు మల్కాజ్ గిరి రైల్వే పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా ప్రయాణీకులకు భద్రత, రక్షణ పై దయానంద్ నగర్ స్టేషన్ లో అవగాహనా కార్య క్రమం నిర్వహించారు. ఇందులో ఇన్స్పెక్టర్ ప్రొటెక్షన్ ఫోర్స్ సంజీవ రావు, సబ్ ఇన్స్పెక్టర్ దీప్తి, ప్రయాణికుల సంఘం ప్రధాన కార్యదర్శి, జెడ్ ఆర్ యూ సి సి మెంబర్ నూర్ పాల్గొన్నారు.

రైల్లో ప్రయాణించే మహిళలు బంగారు నగలు వేసుకుని కిటికీల పక్కన కూర్చోవద్దని, పరిచయం లేని వ్యక్తులనుండి ఎటువంటి తిను బండారాలు.తీసుకోవద్దని, దొంగతనం, మహిళల పై వేధింపులు జరిగితే వెంటనే నంబర్ 139 ఫోన్ చేసి పోలీస్ లకు తెలియ చేయాలనీ కోరారు. రైల్వే టికెట్ లేకుండా ప్లాట్ ఫారం మీద కు రాకూడదని, ఫోన్ లో మాట్లాడుతూ ప్లాట్ ఫారం అంచుల మీదుగా తిరగరాదని, పోకిరీలు, తాగుబోతులు స్టేషన్ పరిసరాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే విడిచిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

ఇటీవల ఫోన్ లో మాట్లాడుతూ ట్రాక్ మీద పడడం, వాకింగ్ చేస్తూ సొమ్మసిల్లి పడిపోవడం లాంటి సంఘటనలను గుర్తు చేశారు. దాదాపు 6.5 లక్షల రూపాయల విలువైన ఏ సి కోచ్ బాటరీ లను దొంగతనం చేసిన వారిని పట్టుకున్న మల్కాజ్ గిరి ఆర్ పి యఫ్ సిబ్బందిని అభినందిస్తూ నూర్, డి ఆర్ యూ సీ సీ మెంబర్ భరద్వాజ్ సంజీవ్ రావు ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు.

### భారత రక్షణ దళాల పరాక్రమానికి

## దక్షిణ మధ్య రైల్వే సంఘీభావం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే సివిల్ డిఫెన్స్ నేతృత్వంలో 'ఆపరేషన్ సిందూర్' విజయానికి గుర్తుగా శుక్రవారం సికింద్రాబాద్లోని దక్షిణ మధ్య రైల్వే (ఎస్.సి.ఆర్.) ప్రధాన కార్యాలయం రైల్ నిలయం నుండి సంగీత్ జంక్షన్ వరకు, తిరిగి రైల్ నిలయం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దక్షిణ మధ్య రైల్వే సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉదయనాథ్ కోట్ల, భారత్ స్కౌట్స్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్ ఎ.కె.రావత్, డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఎస్.ఆర్.షెల్కేతో పాటు ఇతర అధికారులు, రైల్వే సిబ్బంది, దక్షిణ మధ్య రైల్వే స్కౌట్స్ గైడ్స్ నుండి వాలంటీర్లు, ఆర్. పి. ఎఫ్ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్లో పాల్గొన్నారు. 'ఆపరేషన్ సింధూర్' విజయంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ఉగ్రవాదాన్ని అణచివేయడంలో భారత సాయుధ దళాలు ప్రదర్శించిన వ్యూహాత్మక శక్తి, పరాక్రమానికి సంఘీభావాన్ని తెలియజేయడం ఈ ఫ్లాగ్ మార్చ్ యొక్క లక్ష్యం. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ ఈ ఫ్లాగ్ మార్చ్ దేశం పట్ల మన నిబద్ధతను, వీర సైనికులకు మన సంఘీభావాన్ని తెలుపుతుందని అన్నారు. రక్షణ బలగాల పరాక్రమానికి దక్షిణ మధ్య రైల్వే సెల్యూట్ చేస్తూ ఉగ్రవాదంపై పోరులో వారికి అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# విక్రమరావు మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటు

- ఆయన జీవితం ఈ తరం పాత్రికేయులకు ఆదర్శం
- సంతాపసభలో పలువురు వక్తలు
- విక్రమ రావుకు ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టు నేతలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జాతీయ జర్నలిస్టుల ఉద్యమ నాయకుడు,సీనియర్ పాత్రికేయుడు దివంగత కోటంరాజు విక్రమరావు అకాల మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. సామాజిక స్పృహ, ప్రజాస్వామ్య నైతిక విలువలతో యాభై ఏండ్లు జర్నలిస్టుగా పని చేసి దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధనకై అనేక పోరాటాలు చేసిన విక్రమ్ రావు జీవితం పాత్రికేయులకు ఆదర్శమని అన్నారు. విక్రమ్ రావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు పాత్రికేయులు కృషి చేయాలని కోరారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఐఎఫ్ డబ్ల్యూజే), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయగాన సభలో దివంగత కె.విక్రమ్ రావు సంతాపసభ జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్,తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, సీనియర్ పాత్రికేయుడు గౌరీశంకర్, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగె రఘు, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొని విక్రమ్ రావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..జర్నలిస్టుల ఉద్యమానికి అంకితమై గత 60 సంవత్సరాలుగా పాత్రికేయ సమాజానికి సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి విక్రమ్ రావు అని కొనియాడారు. తెలుగువాడైన విక్రమ్ రావు జాతీయ అంతర్జాతీయ స్థాయి పాత్రికేయుడుగానే కాకుండా ఆ స్థాయి యూనియన్ లీడర్ గా ఎదిగిన గొప్ప నాయకుడని అన్నారు. జర్నలిస్టుల ఉద్యమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించారని వారు పేర్కొన్నారు. 1950లో ఢిల్లీలో ఏర్పడిన ఐఎఫ్ డబ్ల్యూజే వ్యవస్థాపకుల్లో విక్రమ్ రావు కీలకపాత్ర పోషించారని, దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలలో యూనియన్ విస్తరించి జర్నలిస్టుల సమస్యలపై అనేక ఉద్యమాలు నడిపించారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ..జర్నలిజం వృత్తికే వన్నె తెచ్చిన విక్రమ రావు.. ఈ తరం జర్నలిస్టులకు మార్గదర్శకులని అన్నారు. విక్రమ రావు మరణించే వరకు ఆయన కలం,గళం ఆగలేదని, సమాజం కోసం కలం, జర్నలిస్టుల హక్కుల కోసం గళం కొనసాగించారని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే నుంచి అనేక జర్నలిస్టు సంఘాలు పుట్టుకొచ్చినా, ఈ సంఘాన్ని చీల్చాలనే కుట్రలు ఎందరు చేసినా విక్రమ్ రావు నేతృత్వంలో చెక్కుచెదరకుండా దేశవ్యాప్తంగా బలపడిందని అన్నారు. జర్నలిస్టుల హక్కుల పై నలభై ఏళ్లు పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన ఘనత విక్రమరావుదే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు కె.పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు, దామెర జగదీశ్వర్, బొల్లం శ్రీనివాస్, తూము వెంకటరామకృష్ణ, జె.ఉదయ్ భాస్కర్ రెడ్డి,అశోక్ గౌడ్, పర్వతాలు,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొని విక్రమ రావుకు నివాళులర్పించారు.



# పిల్లలమర్రికి అందాల భామలు..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మిస్ వరల్డ్ పోటీల కోసం హైదరాబాద్ వచ్చిన సుందరీమణులు శుక్రవారం సాయంత్రం పాలమూరు పర్యటనకు వెళ్లారు. అక్కడ 750 ఏళ్ల చరిత్ర కలిగిన పిల్లలమర్రిని సందర్శిస్తారు. అక్కడ 2 గంటల పాటు సందడి చేశారు. మిస్ వరల్డ్ పోటీల కోసం హైదరాబాద్ వచ్చిన సుందరీమణులు తెలంగాణలో పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం పర్యటనకు వెళ్లారు. అక్కడ పిల్లలమర్రి ని సందర్శిస్తారు. 22 మంది మిస్ వరల్డ్ పోటీదారులు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు పిల్లలమర్రి పరిసరాల్లో సందడి చేయనున్నారు. ముందుగా 16వ శతాబ్దం నాటి శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి దైవ దర్శనం చేసుకుంటారు. అనంతరం పురావస్తు మ్యూజియంను సందర్శించారు.

**గురుకుల పాఠశాలల విద్యార్థులతో ముఖాముఖి.. :** తర్వాత పిల్లలమర్రి మహావృక్షం కింద గురుకుల పాఠశాలల విద్యార్థులతో సుందరీమణులు ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఫోటోషూట్ కూడా చేస్తారు. మిస్ వరల్డ్ పోటీదారుల రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం మూడు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నగరంలోని మెట్టుగడ్డ నుంచి పిల్లలమర్రి వరకు ఆంక్షలు విధించారు. 13 వందల మంది పోలీసులతో మూడంచల బందోబస్తు ఏర్పాటు చేశారు. అందాల భామలకు స్వాగతం పలికేందుకు జిల్లా అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు.

**750 ఏళ్ల చరిత్ర కలిగిన పిల్లలమర్రి.. :** పాలమూరు సమీపంలోని పిల్లలమర్రికి 750 ఏళ్ల చరిత్ర ఉంది. మూడున్నర ఎకరాల్లో విస్తరించిన ఈ మహావృక్షం ప్రపంచ గుర్తింపు పొందింది. సుందరీమణులు హైదరాబాద్ నుంచి 3 ప్రత్యేక బస్సుల్లో సాయంత్రం 5 గంటలకు పిల్లలమర్రికి చేరుకుంటారు. 2 గంటల పాటు అక్కడ గడపనున్నారు. రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం అక్కడే ఉన్న మ్యూజియాన్ని సందర్శిస్తారు.తెలంగాణ చరిత్ర-సంస్కృతి ఆనవాళ్లు, హిందూ, బౌద్ధ, జైన మతాలకు సంబంధించిన శిల్పాలను సందర్శించనున్నారు.



**ఎకో పార్కుకు సుందరీమణులు... :** రంగారెడ్డి జిల్లా, శంకర్పల్లి మండలం, ప్రొద్దుటూరుకు శుక్రవారం మరికొందరు ప్రపంచ అందగత్తెలు రానున్నారు. ఎక్స్పీరియం ఎకో ఫ్రెండ్లీ పార్కులో సందడి చేయనున్నారు. పార్కులోని ప్రకృతి అందాలను తిలకించనున్నారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు పార్కులో గడపనున్నారు. ఈ సందర్భంగా పార్కులోని వివిధ జాతుల మొక్కలు, వృక్షాల విశిష్టతలను నిర్వాహకులు వారికి వివరించనున్నారు. కాగా, మిస్వరల్డ్ పోటీదారులు ఆదివారం సచివాలయానికి వెళ్లనున్నారు. సాయంత్రం 5.30 గంటల నుంచి 7.30 వరకు అక్కడే ఉంటారు. సచివాలయంపై ప్రదర్శించే 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్లో తెలంగాణ చరిత్ర, అభివృద్ధిని వీక్షిస్తారు.

**తెలంగాణ ప్రభుత్వం**
**సాగునీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ,**
కార్యనిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయం, డివిజన్ నెం. 1, సంగారెడ్డి జిల్లా ఫోన్ : 9440816444

**ఇ-ప్రొక్యూర్మెంట్ ప్రకటన**

1. ఇ - ప్రొక్యూర్మెంట్ నోటీసు నెం. 13/EE/ID-1/SRD/2025-26 తేది: 14. 05.2025 (2వ పిలుపు). సాగునీటి పారుదల శాఖా - సంగారెడ్డి జిల్లా, సదాశివపేట్ మండలం, బొబ్బిలిగావ్ గ్రామం, పిన్నకుంట అభివృద్ధి పనుల కొరకు. తేదీ: 20.05.2025 నుండి 03.06.2025 వరకు బిడ్లను ఆహ్వానించనైనది. పని అంచనా విలువ రూ.9.2 లక్షలు. 2. ఇ-ప్రొక్యూర్మెంట్ నోటీసు నెం. 14/EE/ID-1/SRD/2025-26 తేది: 14.05.2025 (2వ పిలుపు). సాగునీటి పారుదల శాఖా - సంగారెడ్డి జిల్లా, సదాశివపేట్ మండలం, సదాశివపేట్ గ్రామం, ఉప్పారి కుంట అభివృద్ధి పనుల కొరకు తేదీ: 20.05.2025 నుండి 03.06.2025 వరకు బిడ్లను ఆహ్వానించనైనది. పని అంచనా విలువ రూ.7.56 లక్షలు. 3. ఇ-ప్రొక్యూర్మెంట్ నోటీసు నెం. 15/EE/ID-1/SRD/2025-26 తేది: 14.05.2025 (2వ పిలుపు). సాగునీటి పారుదల శాఖా - సంగారెడ్డి జిల్లా, సదాశివపేట్ మండలం, సదాశివ పేట్ గ్రామం, పిన్న/ హనుమాండ్ల కుంట అభివృద్ధి పనుల కొరకు తేదీ: 20.05.2025 నుండి 03.06.2025 వరకు బిడ్లను ఆహ్వానించనైనది. పని అంచనా విలువ రూ.9.95 లక్షలు. 4. ఇ - ప్రొక్యూర్మెంట్ నోటీసు నెం. 16/EE/ID-1/SRD/2025-26 తేది:14.05.2025 (2వ పిలుపు). సాగునీటి పారుదల శాఖా - సంగారెడ్డి జిల్లా, సదాశివపేట్ మండలం, వెల్టూర్ గ్రామం, పిన్న కుంట అభివృద్ధి పనుల కొరకు తేదీ: 20.05.2025 నుండి 03.06.2025 వరకు బిడ్లను ఆహ్వానించనైనది. పని అంచనా విలువ రూ.8.39 లక్షలు. 5. ఇ- ప్రొక్యూర్మెంట్ నోటీసు నెం. 17/EE/ID-1/SRD/2025-26 తేది: 14.05.2025 (2వ పిలుపు). సాగునీటి పారుదల శాఖా - సంగారెడ్డి జిల్లా, సదాశివపేట్ మండలం, ఎంకేపల్లి గ్రామం, గౌరయ్య కుంట అభివృద్ధి పనుల కొరకు తేదీ: 20.05.2025 నుండి 03.06.2025 వరకు బిడ్లను ఆహ్వానించనైనది. పని అంచనా విలువ రూ.8.1 లక్షలు. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్ఫామ్ www.tender.telanagana. gov.in వెబ్ సైట్ నందు తేదీ : 20.05.2025 నుండి చూడగలరు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, నీటి పారుదల డివిజన్ నెం. 1, సంగారెడ్డి జిల్లా

DIPR.RO.No.1947-PP/CL/Advt/1/2025-26 , Dt: 16-05-2025

# విలీనం నుండి వికాసం వరకు 'సిక్కిం'

1975 సంవత్సరం భారత చరిత్రలో ఓ ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయింది. అదే సంవత్సరం, హిమాలయాల మధ్య ఉన్న చిన్న రాజ్యం – సిక్కిం, అధికారికంగా భారతదేశంలో 22వ రాష్ట్రంగా విలీనం అయింది. ఈ సంఘటనతో భారతు భౌగోళికంగా, వ్యూహపరంగా మరింత స్థిరత వచ్చిందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అయితే ఈ విలీన ప్రక్రియ సాధారణంగా జరగలేదు. దీని వెనుక చరిత్ర, రాజకీయ పోరాటం, ప్రజాస్వామ్య కోరికలు, రాజరిక వ్యతిరేకత, చైనాతో భద్రతా అంశాలు వంటి అనేక అంశాలు ఉన్నాయి. నేటికి ఈ సిక్కిం భారత్ లో ఒక రాష్ట్రమై యాభై సంవత్సరాలు అయిన సందర్భంగా ఆ గమనాన్ని పరిశీలిద్దాం. 1642లో ఫున్సోగ్ నమ్గ్యాల్ అనే వ్యక్తి, సిక్కింకు తొలి చోగ్యాల్ (రాజు)గా పదవిని అధిరోహించాడు. బౌద్ధమత ప్రచారం కోసం, ఆయనను లామాలే నియమించారు. అతని రాజ్యం బౌద్ధ ధర్మాన్ని అది, కారిక మతంగా ప్రకటించింది. ఇతని తర్వాత వచ్చిన వారందరూ నమ్గ్యా ల్ వంశం వారే. వీరు టిబెటన్ బౌద్ధ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సిక్కిం ను ఒక మతపరమైన కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఈ వంశ రాజులు కొన్ని శతాబ్దాల పాటు టిబెట్, నేపాల్, భూటాన్ వంటి దేశాలతో సంబం ధాలను కొనసాగించారు. అప్పట్లోనే ఈ ప్రాంతానికి వ్యూహాత్మక ప్రాధాన్యత పెరిగింది. నేపాల్తో తలెత్తిన యుద్ధాల వల్ల సిక్కింకు రాజులు బ్రిటిష్ సహాయం కోరే పరిస్థితి వచ్చింది. 1817లో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ సిక్కింకు రాజకీయాల్లో చొ ్ బాటు ప్రారంభించింది. నేపాల్తో యుద్ధంలో సిక్కింకు రాజుకి బ్రిటిష్ వారు సాయమిచ్చారు. ఈ నేపథ్యంలో 1817లో సిక్కింకు మరియు బ్రిటిష్ మధ్య ట్రీటీ ఆఫ్ టైటాలియా అనే ఒప్పందం కుదిరింది. ఇందులో, సిక్కింకు స్వతంత్రతను బ్రిటిష్ ఒప్పుకున్నా, తర్వాత కాలంలో జోక్యం పెరిగింది. 1861లో మరోసారి ట్రీటీ ఆఫ్ తుమ్లాంగ్ కుదిరింది. దీనివల్ల బ్రిటిష్ అధికారులు సిక్కింకు రాజకీయాలపై ఎక్కువ నియంత్రణ సాధించారు. అధికారికంగా సిక్కింకు ఒక బ్రిటిష్ ప్రొటెక్టరేట్గా మారింది. అంటే స్వయం పాలిత రాజ్యం అయినప్పటికీ, విదేశాంగ విధానం, పరస్పర సంబంధాల్లో బ్రిటిష్ తీర్పే అంతిమం. 1947 వరకు సిక్కింకు బ్రిటిష్ ప్రొటెక్టరేట్గా కొనసాగింది. అంటే, సిక్కింకు అంతర్గత పాలన రాజు చేతిలో ఉండేది కానీ విదేశాంగ వ్యవహారాలు, రక్షణ అంశాలు బ్రిటిష్ నియంత్రణలో ఉండేవి. బ్రిటిష్ నిష్క్రమణతో ఇది పూర్తిగా శూన్యంలోకి వెళ్లింది. సిక్కింకు స్వతంత్ర దేశంగా మిగిలిపోయింది కానీ, భద్రత మరియు ఆర్థికంగా నిలదొక్కుకునే స్థితిలో లేదు. భారత ప్రభుత్వం, ముఖ్యంగా జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంలోని తొలితరం నాయకులు, సిక్కింకు భద్రత విషయాన్ని చాలా తీవ్రమైన అంశంగా పరిగణించారు. చైనా సమీపంలో ఉండటం, టిబెట్ మార్గానికి నూతన విధానాలు అవసరం కావడం వంటి కారణాలతో, భారత ప్రభుత్వం సిక్కిం తో ఒప్పందం అవసరమని భావించింది. 1950లో టిబెట్పై చైనా ఆక్రమణ కొనసాగించడంతో, సిక్కింకు ప్రాధాన్యం మరింతగా పెరిగింది. హిమాలయ మార్గాల్లో నాథులా పాస్ వంటి ప్రదేశాలు భారత రక్షణ దృష్టిలో కీలకం అయ్యాయి. చైనా దూకుడుతో, భారత ప్రభుత్వం సిక్కింకు విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన పరిస్థితి వచ్చింది. 1950 ఒప్పందం తర్వాత సిక్కింకు భారత రక్షణ ఆధీనంలోకి వచ్చినా, అంతర్గత పరిపాలన మాత్రం చోగ్యాల్ చేతిలోనే కొనసాగింది. ఈ పరిపాలన శక్తిని పూర్తిగా ఉపయోగించుకుంటూ రాజవంశం నిరం కుశ పాలన సాగించసాగింది. అయితే, దేశంలో ప్రజలలో ప్రజాస్వామ్య చైతన్యం కలుగడం మొదలైంది. నేపాలీ వంశజులు, భుటియా, లెప్చా ప్రజలలో రాజకీయంగా చైతన్యం పెరిగింది. ఇది సిక్కింకు భవిష్యత్తును మారుస్తున్న ప్రాముఖ్యమైన దశగా నిలిచింది. 1975 సంవత్సరంలో సిక్కింకు భారతదేశంలో విలీనం జరిగింది. ఈ చారిత్రాత్మక చర్యకు వెనుక ఉన్న అత్యంత శక్తివంతమైన నాయకురాలు %-% శ్రీమతి ఇందిరా గాంధీ. అప్పటిదాకా సిక్కింకు ఒక హిమాలయ పర్వత ప్రాంతంలోని చిన్న రాజ్యంగా, చోగ్యాల్ అనే రాజవంశీయుల పాలనలో కొనసాగుతూ భారతదేశానికి ఒక రక్షణ భాగస్వామిగా మాత్రమే ఉండేది. శక్తివంతమైన ప్రపంచ దేశాల ఒత్తిళ్లు ఉన్నా, చైనాతో సున్నా స్థితిలో సంబంధాలున్నా, ఇందిరా గాంధీ ముందుకు నడిచారు. ఇందిరా గాంధీ 1975లో పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టి, ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం సిక్కింకు 22వ రాష్ట్రంగా ప్రకటించారు. ఇది గంభీరమైన, ధైర్యమైన నాయకత్వ నిదర్శనం. విలీనానికి ముందర సిక్కింలో విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి చాలా తక్కువగా ఉండేది. ప్రజలు సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వైద్యం, సురక్షిత రవాణా వంటి మౌలిక సదుపాయాలకే దూరంగా ఉండేవారు. అయితే భారతదేశంలో చేర్చిన తర్వాత, కేంద్ర ప్రభుత్వ మద్దతుతో వివిధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. సెంట్రల్ స్కూల్స్, ప్రభుత్వ ఆసుపత్రులు, హైవేల నిర్మాణం, పర్యాటక రంగ అభివృద్ధి వంటి ప్రణాళికలు సిక్కింకు ఒక ఆదర్శ రాష్ట్రంగా మలిచాయి. సిక్కింకు ప్రపంచంలోనే మొట్టమొదటి సేంద్రియ వ్యవసాయ రాష్ట్రంగా గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయం. దీని వల్ల ఆ ప్రాంత రైతులకు మంచి ఆదాయం లభించడంతోపాటు, ప్రకృతి పరిరక్షణలోనూ సిక్కింకు ముందంజలో నిలిచింది. పర్యాటక రంగం వేగంగా అభివృద్ధి చెందడంతో వేలాది మంది స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. గురుదొంగ్మార్ సరస్సు, నాథులా పాస్ వంటి ప్రాంతాలు దేశవ్యాప్తంగా పర్యాటక ఆకర్షణగా మారాయి.


రాజకీయంగా కూడా సిక్కింకు భారత రాజ్యాంగం ద్వారా పూర్తిస్థాయి రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ప్రజలు తమ నాయకులను స్వేచ్ఛగా ఎన్నుకునే అవకాశం పొందారు. కేంద్ర ప్రభుత్వ మద్దతుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నూతన జీవం పోశాయి. ఇప్పటి సిక్కిం ఒక మోడల్ రాష్ట్రంగా పేరుగాంచినది. దీన్ని సాధించడానికి ఇందిరా గాంధీ తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయం మరియు ప్రజల సంకల్పమే మూలకారణం.

శ్రీమతి ఇందిరా గాంధీ తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయం మాత్రమే కాకుండా, భారత రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛలు, కేంద్ర రాష్ట్ర సహకారం, స్థానిక ప్రజల చొరవ %-% ఇవన్నీ కలిసి ఈ 50 ఏళ్ల ప్రయాణాన్ని విజయవంతంగా మార్చాయి. విద్య, వైద్యం, పర్యాటకం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సిక్కింకు ఆదర్శంగా నిలిచింది.

ఈ సువర్ణోత్సవ వేళ, గతాన్ని గర్వంగా తలుచుకుంటూ, భవిష్యత్తు పట్ల విశ్వాసంతో ముందుకు సాగడం మనందరి బాధ్యత. సిక్కింకు భారతదేశానికి ఒక మాణిక్యంగా మారింది. ఇది సార్వత్రికత, సాంస్కృతిక సౌభ్రాతృత్వం, జాతీయ ఐక్యతకు ప్రతీక. రాబోయే రోజుల్లో సిక్కిం మరింత అభివృద్ధిని సాధించి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షిద్దాం.

# బిజెపి కి కాంగ్రెస్ చెక్

- వరుసగా జైహింద్ సభలు పెట్టబోతున్న హస్తం పార్టీ
- 20 నుండి 30 వరకూ దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో జరపాలని నిర్ణయం
- భారత ఆధిపత్యం పెరగడం %-% పశ్చిమ దేశాలకు ఆందోళన
- సోషల్ మీడియా దుష్ప్రచార యుద్ధం విపరీతం
- దేశభక్తి ముసుగులో ప్రజల్లోకి తీసుకెళ్లే కొందరి కుట్రాత్మక చర్య



తేజస్వి
హైదరాబాద్

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్%-%పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, మోదీ ప్రభుత్వం అకస్మాత్తుగా కాల్పులు ఆపినందుకు సంబంధించిన కారణాలపై కాంగ్రెస్ పార్టీ అనేక సందేహాలు, అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యం, ఆయన చేసిన వ్యాఖ్యలు వంటి అంశాలపై స్పష్టత కోరుతూ, కాంగ్రెస్ పార్టీ ఈ నెల 20 నుండి 30 వరకూ దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో 'జైహింద్ సభలు' నిర్వహించేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో దేశ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, భద్రతా బలగాల వీరత్వాన్ని స్మరించేందుకు కాంగ్రెస్ పార్టీ మే 20 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా 'జైహింద్' సభలను నిర్వహించనున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ తెలిపారు. ఈ సభల ద్వారా సాయుధ దళాల ధైర్యసాహసాలకు అభినందనలతో పాటు, కేంద్ర ప్రభుత్వంపై సమీక్షాత్మక దృష్టిని కూడా సమర్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. "జాతీయ భద్రతలో తలెత్తిన లోపాలపై ప్రశ్నించాల్సిన సమయం ఇది. ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరించాలి. విదేశీ నేతల జోక్యాన్ని అంగీకరించే మౌనంతో మోడీ ప్రభుత్వం స్పందించడం అనుమానాలకు తావిస్తుంది" అంటూ తన ఎక్స్ ట్వీట్లో వేణుగోపాల్ వ్యాఖ్యానించారు.

అంతర్జాతీయ మీడియా ప్రతికూలత : భారత దేశం ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ , ఇది ఉగ్రవాదంపై ఒక గట్టి దెబ్బగా మారిన సాహసోపేతమైన సైనిక చర్య. దేశ భద్రత కోసం, మానవత్వం కోసం ఈ ఆపరేషన్ భారత ప్రభుత్వం చేపట్టగా, భారతీయుల అభిప్రాయంలో ఇది ఒక యోధ వీర విజయం. కానీ, అంతర్జాతీయ మీడియా ముఖ్యంగా పశ్చిమ దేశాల ఆధిపత్యంలో నడిచే మీడియా సంస్థలు దీన్ని వేరే కోణంలో, మరింతగా ప్రతికూలంగా ప్రజల ముందుకు తీసుకెళ్లాయి.

కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు భారతదేశం చేసిన ప్రతికూల చర్యగా ప్రాచారం చేసాయి. శాంతి చర్చలకు అవకాశం ఇవ్వకుండా ఆయుధాలను ముందుగానే ప్రయోగించిందని వ్యాఖ్యానించాయి. అంతర్జాతీయ న్యాయబద్ధతను ఉల్లంఘించిందన్న అభిప్రాయాన్ని నిర్మించేందుకు ప్రయత్నించాయి. దీనికి కారణాలను గమనిస్తే ప్రధాన కారణం విదేశీ ఆయుధ మార్కెట్ల క్షీణతను నిర్మూలించడానికే.

భారతదేశం మిలిటరీ ఆపరేషన్లలో విజయవంతమవడం అనేది అమెరికా, యూరప్ వంటి దేశాల ఆయుధ మార్కెట్లకు ముప్పుగా మారే అంశం. ఎందుకంటే, భారత్ ఇప్పుడు ఎక్కువగా స్వదేశీ ఆయుధాలు అభివృద్ధి చేస్తోంది, విదేశీ కంపెనీలపై ఆధారపడటం తగ్గించుకుంటోంది. ఈ నేపథ్యంలో, భారత ఆపరేషన్లను నెగిటివ్గా చూపించడం ద్వారా దేశాన్ని ఒత్తిళ్లలోకి నెట్టడం, ఆయుధ దిగుమతులపై మళ్లీ ఆధారపడేలా చేయడమే వారి వ్యూహం. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తన రక్షణ శక్తి, సాంకేతిక సత్తా, ఇంటెలిజెన్స్ సామర్థ్యంను అంతర్జాతీయంగా చూపించింది. ఇది పాశ్చాత్య దేశాలకు ఒక హెచ్చరికగా మారింది. భారతదేశం మౌనంగా ఉండే దేశం కాదని, దాడులకు సమాధానం చెప్పగల శక్తిగా మారిందని ఈ ఆపరేషన్ నిరూపించింది. ఈ నేపథ్యంలో పశ్చిమ దేశాలు భారత ఎదుగుదలను నియంత్రించాలన్న ఉద్దేశంతో, మీడియా వేదికగా నెగిటివ్ ప్రచారం ప్రారంభించాయి.

**మానవ హక్కుల పేరుతో విమర్శలు:** ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంలో భారత సైన్యం పౌరులపై దాడులు చేసిందన్నట్టుగా అర్థం వచ్చేలా వార్తలు వస్తున్నాయి. నిజానికి భారత ఆపరేషన్ టార్గెట్లు ఖచ్చితంగా ఉగ్రవాద స్థావరాలే అయినప్పటికీ, పౌర హక్కులు, అంతర్జాతీయ నిబంధనలు వంటి పేర్లతో భారత చర్యలను విమర్శించడమే వారి వ్యూహం. ఇది ప్రపంచస్థాయిలో భారత ప్రతిష్టను దెబ్బతీయడానికే ప్రయత్నం.

**సోషల్ మీడియా దుష్ప్రచార యుద్ధం:** అంతర్జాతీయ మీడియా నివేదికలు మాత్రమే కాకుండా, అనేక పశ్చిమ ఆఫిలియేట్ సోషల్ మీడియా పేజీలు కూడా భారత్పై ఫేక్ న్యూస్, మారుపరిణామాలు పంచి, అంతర్జాతీయ సమాజాన్ని తప్పుదారిపట్టించేందుకు ప్రయత్నించాయి. భారత ఆర్మీపై అవాస్తవమైన వార్తలతో నెగిటివ్ అభిప్రాయాలు పెంచే పనిలో పడ్డాయి.

**జైహింద్ సభలు %ొ%బిజెపి పైనా దాడేనా ? :** దాడికి అనంతరం మోదీ ప్రభుత్వం హఠాత్తుగా కాల్పుల విరమణ ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై విమర్శలు మొదలుపెట్టాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ ముందుండగా, జాతీయ భద్రతపై ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ, 'జైహింద్ సభలు' అనే కార్యక్రమాన్ని మే 20 నుండి 30 వరకూ దేశవ్యాప్తంగా నిర్వహించేందుకు సిద్ధమైంది.

ఈ సభల మూల ఉద్దేశం –దేశవ్యాప్తంగా ప్రజల్లో భద్రతపై చైతన్యం కలిగించడం అనే మాట వాడినా, దాని వెనుక రాజకీయ వ్యూహమేనని స్పష్టమవుతోంది. భద్రతా విభాగంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రస్తావిస్తూ, ప్రజల్లో అపోహలు రేకెత్తించటం ద్వారా బీజేపీ పైన నెగటివ్ న్యారేటివ్ ఏర్పాటు చేయడమే ప్రధాన లక్ష్యం. జైహింద్ సభలు పేరుతో కాంగ్రెస్ చేపట్టిన ఈ దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం కేవలం సైనికుల వీరత్వానికి నివాళి అనే రూపంలో మాత్రమే కాకుండా, దీని వెనుక లోతైన రాజకీయ వ్యూహం కూడా ఉంది. భద్రతా వ్యవస్థపై మోదీ ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం, ప్రజల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయాలన్న దురుద్దేశం, అలాగే వచ్చే ఎన్నికల నేపథ్యంలో బీజేపీపై వ్యతిరేక వాతావరణం ఏర్పరచే కుట్ర కాంగ్రెస్ వ్యూహాలలో భాగంగా నిలిచాయి. కాంగ్రెస్ తలపెట్టిన ప్రధాన అంశం ం పెహల్గాం దాడి తరువాత దేశ భద్రత లోపించిందన్న ప్రచారం. మోదీ ప్రభుత్వం ఎందుకు కాల్పుల విరమణకు అంగీకరించిందో స్పష్టత లేదు అని ప్రజల్లో సందేహాలు కలిగించేలా ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. అంతేకాదు, ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చూపడం కూడా కాంగ్రెస్కు చక్కటి ఆయుధంలా మారింది. దీనిని దేశ భద్రతపై విదేశీ జోక్యంగా చిత్రీకరించడంతో, బీజేపీ పట్ల ప్రజలలో అనుమానం పెంచే ప్రయత్నం చేస్తున్నది. ఈ సభలు దేశవ్యాప్తంగా 15 కీలక రాష్ట్రాల్లో జరుగనున్నాయి. ఆ రాష్ట్రాల్లో రాబోయే అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ కార్యక్రమాలు నిర్దేశిత వ్యూహంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఈ సభల ద్వారా కాంగ్రెస్ పార్టీ తన పునాదిని బలోపేతం చేసుకునే ప్రయత్నంలో ఉంది. ఈ సభల్లో మోదీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని తీవ్ర విమర్శలు చేయడం వ్ల, అక్కడ బీజేపీ అధికారంలో ఉన్న పరిస్థితుల్లో ప్రజల్లో భద్రత పట్ల అనిశ్చితి కలుగుతుంది.

సైనికుల వీరత్వాన్ని రాజకీయం చేయడం అనైతికం అయినా, కాంగ్రెస్ అదే పనిలో పడింది. 'జైహింద్' అనే దేశభక్తి గల నినాదాన్ని తన ప్రచార పరికరంగా మార్చుకొని, సైనికుల వీరత్వాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటోంది. ఇది ఒకవైపు మోదీ ప్రభుత్వాన్ని దేశభక్తికి వ్యతిరేకంగా చిత్రీకరించే ప్రయత్నం, మరోవైపు ప్రజల్లో మానసికంగా అయోమయం రేకెత్తించే యత్నం.

కాంగ్రెస్ 'జైహింద్ సభల' వెనుక ఉన్న వ్యూహం మోదీ ప్రభుత్వాన్ని భద్రతా దృష్టికోణంలో నిర్దాక్షిణ్యంగా విమర్శించటం, ప్రజల్లో ప్రభుత్వ నైపుణ్యం పట్ల అనిశ్చితిని రేకెత్తించటం, తద్వారా భాజపా మౌలిక ఓటు బ్యాంకును దెబ్బతీయటం. ఇది పూర్తిగా రాజకీయం చేసిన జాతీయభద్రత అంశాన్ని, దేశభక్తి ముసుగులో ప్రజల్లోకి తీసుకెళ్లే కుట్రాత్మక చర్య.

ఈ కాంగ్రెస్ దాడిని తిప్పి కొట్టాలంటే బీజేపీ అత్యంత కీలకంగా కాంగ్రెస్ భద్రతా పరమైన పాలన వైఫల్యాలను ప్రజల్లో గుర్తు చేయాలి. ముంబై 26/11 దాడి సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, దాదాపు పదేళ్లపాటు ఉగ్రదాడులు వరుసగా జరగడంపై ప్రభుత్వ చేతులెత్తివేత, నిర్లక్ష్యం వంటి విషయాలను ప్రజల్లో తిరిగి మళ్లీ ముందుకు తెచ్చాలి. మరోవైపు మోదీ ప్రభుత్వ హయాంలో సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్ వంటి ప్రతీకార చర్యలు తీసుకొని దేశానికి గౌరవం తీసుకొచ్చిన విషయాలను ప్రచారం చేయాలి.

కాంగ్రెస్ పార్టీ జైహింద్ సభలను సైనికులపై గౌరవాన్ని ప్రకటించేందుకు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నా, దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశం రాజకీయ లాభం కోసమే అని ప్రజల్లో స్పష్టత ఇవ్వాలి. నిజమైన దేశభక్తి ఉంటే, కేంద్ర ప్రభుత్వం సైనికులకు అందిస్తున్న సాయాలను మరియు విజయాలను ప్రశంసించాల్సి ఉంటుంది. కానీ కాంగ్రెస్ ఆ దిశగా కాకుండా విమర్శలకే ఎక్కువ స్థానం ఇస్తోంది. దీనిని బీజేపీ తక్కకుండా ఎక్స్పోజ్ చేయాలి.

భద్రతా పరంగా మోదీ ప్రభుత్వం చేసిన సహాయక చర్యలను, సైనికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. ఉదాహరణకు వన్ ర్యాంక్ ,వన్ పెన్షన్ సోషల్ మీడియా వేదికల్లో బీజేపీ సపోర్టర్లు మరియు అధికారిక పేజీలు కౌంటర్ ప్రచారానికి సిద్ధమవ్వాలి. కాంగ్రెస్ జైహింద్ సభల్లో చేసిన ఆరోపణలకు వెంటనే సమాధానాలు ఇచ్చే వీడియోలు, పోస్టర్లు విడుదల చేయాలి. యువత ఈ ప్లాట్ఫామ్స్లో ఎక్కువగా ఉండటంతో అక్కడే పోరాటం జరగాలి.

బీజేపీ కూడా "నేషనల్ సెక్యూరిటీ సక్సెస్ ర్యాలీ" వంటి పేరుతో ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ సభలకు ప్రత్యామ్నాయంగా బహిరంగ సభలు నిర్వహించాలి. ఈ సభల్లో మోదీ హయాంలో దేశం ఎలా భద్రంగా ఉందో, పాకిస్తాన్ ఏవిధంగా వెనక్కి తగ్గించబడిందో, ఉగ్రవాదం ఎలా తగ్గిందో పటిష్టమైన ప్రెజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించాలి. అంతర్జాతీయంగా భారత్కి వచ్చిన గుర్తింపును కూడా ప్రజల్లోకి తీసుకురావాలి. అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాల భద్రతా వ్యవస్థలు భారత్ విధానాలను మెచ్చుకున్నాయని, ఐక్యరాజ్య సమితిలో భారత్ గొంతు ఎలా బలంగా వినిపించిందో వివరించాలి. మోదీ నాయకత్వం అంతర్జాతీయంగా ఎలా గౌరవం పొందిందో స్పష్టత ఇవ్వాలి. అంతేగాక, మోదీని వ్యక్తిగతంగా ఉగ్రవాదంపై పోరాడే నాయకుడిగా ప్రజల్లో ప్రతిష్టించాలి. మోదీ భద్రతా పరంగా తీసుకున్న తక్షణ నిర్ణయాలు, దాడులకు సమయోచితంగా ఇచ్చిన బదుల్లు ప్రజలకు తెలిసేలా చేయాలి. మోదీ పాలనలో దేశం సురక్షితంగా ఉందన్న నమ్మకాన్ని తిరిగి బలపరచాలి.

మొత్తానికి, కాంగ్రెస్ జైహింద్ సభలు నెపంతో మోదీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో అనుమానాలు కలిగించాలనే ప్రయత్నం చేస్తున్నా, బీజేపీ చురుకైన, మేధోప్రాప్తి కలిగిన వ్యూహంతో ప్రతిస్పందిస్తే ప్రజలు ఎవరి పాలన మెరుగైందో నిర్ణయించుకోగలరు. ఒకవేళ బీజేపీ పైన తెలిపిన విధంగా ముందడుగు వేస్తే, కాంగ్రెస్ సభలు బూమరాంగ్ అయి తిరిగి వారిపైనే ప్రభావం చూపే అవకాశముంది. బిజెపి ఏ రకంగా కాంగ్రెస్ కి బదులు చెప్తుందో వేచి చూడాల్సిందే!

# భారత ఆర్థిక ప్రయాణానికి దిక్సూచి

- కొనుగోలు నిర్వాహకుల సూచీ రహస్యం తెలియాలి
- మన స్థూల దేశీయోత్పత్తి పై పెద్ద లెక్కలు ఉన్నాయి
- దేశ ఆర్థిక పరిస్థితిని అంచనా వేవేసేందుకు ఆస్కారం
- పిఎమ్ఐకి ఏమైనా పరిమితులు ఎంతవరకు ఉపయుక్తం
- కొనుగోలు నిర్వాహకుల సూచీ మన ఆర్థిక ప్రయాణానికి నిదర్శనం



జనక మోహన రావు దుంగ
8247045230

మన ఆర్థిక వ్యవస్థ ఎలా ముందుకు సాగుతోంది? మనం సరైన దారిలోనే ఉన్నామా? సామాన్యుడి జీవితంలో మార్పులు వస్తున్నాయా? ఇలాంటి ప్రశ్నలు మన మదిని తొలుస్తూనే ఉంటాయి. అయితే, ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పే ఒక ముఖ్యమైన 'ముందస్తు సంకేతం' ఉందంటే మీరు నమ్ముతారా? అదే 'కొనుగోలు నిర్వాహకుల సూచీ' (పిఎమ్ఐ)! ఇది కేవలం ఒక సంఖ్య కాదు, మన ఆర్థిక ఆరోగ్యాన్ని ముందుగానే చెప్పే ఒక రహస్యమైన గొంతు.

**పిఎమ్ఐ అంటే ఏమిటి? దాని వెనుక ఉన్న మ్యాజిక్ ఏమిటి?**

ఈ సూచీని అర్థం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఇది ఒక సర్వే లాంటిది. వ్యాపారాల్లో వస్తువులు కొనే ముఖ్యమైన వ్యక్తుల (కొనుగోలు నిర్వాహకులు) అభిప్రాయాలను సేకరించి లెక్కిస్తారు. ఒక స్కోరును ( సున్నా నుండి వంద వరకు ). ఈ స్కోరును బట్టి ఆయా రంగాల్లో వ్యాపారం ఎలా ఉందో తెలుసుకోవచ్చు. ఒకవేళ స్కోరు 50 ఉంటే, వ్యాపారం నిలకడగా ఉందని అర్థం. ఎలాంటి పెద్ద మార్పులు లేవని సూచన. స్కోరు 50 కంటే ఎక్కువ ఉంటే, అద్భుతం! వ్యాపారం పుంజుకుంటుందని, అంతా సానుకూలంగా ఉందని సంకేతం. ఆర్థిక చక్రం వేగంగా తిరుగుతోందని చెప్పవచ్చు. ఒకవేళ స్కోరు 50 కంటే తక్కువగా ఉంటే మాత్రం కాస్తంత ఆందోళన చెందాలి. వ్యాపారం మందగిస్తోందని, ఆర్థికంగా అంతంతమాత్రంగానే ఉందని అర్థం. ఈ కొలమానం ఒక రకంగా చెప్పాలంటే, మార్కెట్లోని వేడిని ముందుగానే పసిగట్టే ఒక 'థర్మామీటర్' లాంటిది. కొనుగోలు చేసే వ్యక్తులు మార్కెట్లోని మార్పులను తొందరగా గమనించగలరు కాబట్టి, వారి అభిప్రాయాలు ఆర్థికవేత్తలకు ఒక విలువైన సమాచారాన్ని అందిస్తాయి.

**ముందుచూపుతో నిర్ణయాలు:** పిఎమ్ఐ ఎలా ఉపయోగపడుతుంది ! ఈ సూచీ ఎందుకంత ముఖ్యం అంటే, మన స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) వంటి పెద్ద లెక్కలు బయటకు రాకముందే ఆర్థిక వ్యవస్థలో ఏం జరుగుతుందో ఇది చెబుతుంది. ఒక అడుగు ముందుగానే భవిష్యత్తును ఊహించే శక్తి దీనికి ఉంది. అందుకే ప్రపంచవ్యాప్తంగా దీనికి అంత ప్రాధాన్యం. ఆర్థిక మార్పులను ముందుగానే గుర్తిస్తే ఏం లాభం అనుకుంటున్నారా? అప్పుడే అసలు విషయం ఉంది. ప్రభుత్వం ముందుగానే మేల్కొని, ఆర్థిక వ్యవస్థను కాపాడటానికి లేదా మరింతగా పెంచడానికి కావలసిన చర్యలు తీసుకోవచ్చు. వ్యాపారాలు తమ భవిష్యత్ ప్రణాళికలను మార్చుకోవచ్చు. సామాన్యుడి జీవితం కూడా ఈ మార్పుల వల్ల ప్రభావితమవుతుంది కదా! డబ్బులెక్కడ పెట్టాలి? వడ్డీ రేట్లు ఎలా ఉంటాయి? అనే ప్రశ్నలకు పిఎమ్ఐ చెబుతుంది. పెట్టుబడి పెట్టేవారికి, ఆర్థిక నిపుణులకు ఈ సూచీ ఒక దిక్సూచి లాంటిది. దేశ ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి, ఎక్కడ పెట్టుబడి పెట్టాలో ఒక స్పష్టమైన అవగాహనకు రావడానికి ఇది సహాయపడుతుంది. అంతేకాదు, బ్యాంకులు వడ్డీ రేట్లు పెంచాలా లేక తగ్గించాలా అనే నిర్ణయాలు తీసుకోవడానికి కూడా ఈ సూచీ గణాంకాలను పరిశీలిస్తాయి. వ్యాపారాలు ఎంత ఉత్పత్తి చేయాలో, ధరలు ఎలా ఉండాలో కూడా దీని ఆధారంగానే నిర్ణయిస్తాయి.

**పిఎమ్ఐలో ఎన్ని రకాలు:** పిఎమ్ఐ ముఖ్యంగా మూడు రకాలు ఉంటాయి. అవి 1) తయారీ రంగ పిఎమ్ఐ: ఫ్యాక్టరీల్లో వస్తువులు ఎలా తయారవుతున్నాయో ఇది చెబుతుంది. కొత్త ఆర్డర్లు వస్తున్నాయా, ఉత్పత్తి పెరుగుతోందా, ఎంతమందికి ఉద్యోగాలు ఇస్తున్నారు వంటి విషయాలను పరిశీలిస్తుంది

2) సేవల రంగ పిఎమ్ఐ: బ్యాంకులు, ఆసుపత్రులు, స్కూళ్లు వంటి సేవలు అందించే రంగాల పనితీరును ఇది అంచనా వేస్తుంది. ఇక్కడ వ్యాపారం ఎలా ఉంది, కొత్తగా ఎంతమంది వస్తున్నారు వంటి విషయాలు ముఖ్యం.

3) సంయుక్త పిఎమ్ఐ: ఈ రెండు రంగాల గణాంకాలను కలిపి, మన మొత్తం ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో ఒక అంచనాకు వస్తారు. ఏ రంగం ఎక్కువ ముఖ్యమో దానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు.

దీని కోసం ప్రతి నెలా కొన్ని కంపెనీల నుంచి సమాచారం సేకరిస్తారు. కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి, ఉద్యోగాలు, డెలివరీ సమయం, నిల్వలు వంటి విషయాలపై వారి అభిప్రాయాలు తెలుసుకుంటారు. వచ్చిన సమాధానాలను బట్టి ఒక ప్రత్యేకమైన ఫార్ములా ఉపయోగించి ఈ సూచీని లెక్కిస్తారు.

**అన్ని లెక్కలూ కరెక్టేనా? పిఎమ్ఐకి ఏమైనా పరిమితులు ఉన్నాయా?**

పిఎమ్ఐ చాలా ఉపయోగకరమైనది. అయినప్పటికీ కొన్నిసార్లు ఇది తప్పుదారి పట్టించవచ్చు. ఎందుకంటే, ఇది కొద్దిమంది అభిప్రాయాలపై ఆధారపడి ఉంటుంది. అందరి అభిప్రాయాలు ఇందులో ఉండకపోవచ్చు. కొనుగోలు చేసేవారి వ్యక్తిగత ఆలోచనలు కూడా దీనిపై ప్రభావం చూపవచ్చు. వాతావరణంలో మార్పులు లేదా ఇతర తాత్కాలిక సమస్యల వల్ల కూడా గణాంకాలు మారవచ్చు. ఇది ఎక్కువగా తయారీ, సేవల రంగాల గురించి మాత్రమే చెబుతుంది. వ్యవసాయం వంటి ఇతర ముఖ్యమైన రంగాల గురించి అంతగా చెప్పదు. అందుకే పిఎమ్ఐ ఒక్కదాన్నే నమ్ముకుంటే సరిపోదు. మన ఆర్థిక వ్యవస్థ యొక్క పూర్తి చిత్రాన్ని చూడాలంటే జిడిపి వంటి ఇతర ముఖ్యమైన లెక్కలను కూడా పరిశీలించాలి.

**భారతదేశంలో పిఎమ్ఐ పరిస్థితి ఏమిటి?:** ప్రపంచవ్యాప్తంగా చాలా సంస్థలు ఈ సూచీలను తయారు చేస్తాయి. మన భారతదేశంలో అయితే హెచ్ఎస్బిసి ఇండియా అనే సంస్థ ఈ పని చేస్తుంది. వారు దాదాపు. 400 తయారీ సంస్థలు, 400 సేవా ప్రదాత సంస్థలు, మొత్తం 800 కంపెనీల నుంచి ప్రతి నెలా సమాచారం సేకరిస్తారు. దీని ద్వారా మన దేశంలోని తయారీ, సేవల రంగాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుస్తుంది.

**ప్రభుత్వం దీనిని ఎలా చూస్తుంది? :** మన ప్రభుత్వం కూడా పిఎమ్ఐని చాలా ముఖ్యమైన సూచికగా భావిస్తుంది. ఆర్థిక వ్యవస్థ ఏ దిశగా వెళుతుందో తెలుసుకోవడానికి ఇది సహాయపడుతుంది. జిడిపి కంటే ముందే సమాచారం అందుతుంది కాబట్టి, ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడానికి లేదా మంచి జరిగితే మరింత ప్రోత్సహించడానికి వీలు కలుగుతుంది.

**తాజా లెక్కలు ఏం చెబుతున్నాయి:** ఈ లెక్కలు ఆనందించే విషయ–మేనా? ఏప్రిల్ 2025 నాటికి వచ్చిన తాజా పిఎమ్ఐ లెక్కలు చూస్తే కాస్తంత ఊపిరి పీల్చుకోవచ్చు. తయారీ రంగం పిఎమ్ఐ. 58.2 గా నమోదైంది. గత 10 నెలల్లో ఇదే అత్యధికం. సేవల రంగం పిఎమ్ఐ కూడా 58.7 వద్ద ఉంది. మొత్తం కలిపిన పిఎమ్ఐ అయితే 59.7 కు చేరుకుంది. ఇది గత 8 నెలల్లో రికార్డు. ఈ లెక్కలు చూస్తుంటే మన దేశంలో తయా రీ, సేవల రంగాలు బాగా అభివృద్ధి చెందుతున్నాయని అర్థమవుతోంది. దేశీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతోంది. వ్యాపారాలు కూడా మంచి నమ్మకంతో ఉన్నాయి. అయితే పైపైన చూస్తే అంతా బాగానే ఉన్నట్టు అనిపించినా, లోతుగా పరిశీలిస్తే కొన్ని సమస్యలు కూడా కనిపిస్తున్నాయి. కొన్ని రంగాల్లో వృద్ధి ఆశించినంతగా లేదు. ఎగుమతులు కూడా కొన్నిసార్లు దేశీయ డిమాండ్తో పోటీ పడలేకపోతున్నాయి. కాబట్టి, ప్రభుత్వం ఈ బలహీన రంగాలపై దృష్టి పెట్టి వాటిని మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

**ముందున్న దారి – సవాళ్లు, చేయాల్సిన పనులు: :** ప్రపంచంలోని పెద్ద సంస్థలు కూడా వచ్చే ఏడాది మన ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంటుందని అంచనా వేస్తున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని చర్యలు కూడా మంచి ఫలితాలను ఇవ్వవచ్చు. కానీ, నిజమైన అభివృద్ధి అంటే కేవలం లెక్కలు పెరగడం కాదు. సామాన్యుడి జీవితంలో మార్పు రావాలి. నిరుద్యోగం తగ్గాలి, అందరికీ మంచి జీతం వచ్చే ఉద్యోగాలు దొరకాలి, పేదరికం పోవాలి, ధరలు అందుబాటులో ఉండాలి. దీని కోసం మనం కొన్ని ముఖ్యమైన పనులు చేయాలి అనే విషయం చూస్తే, ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు ఎక్కువ ఉద్యోగాలు వచ్చే రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. యువతకు మంచి నైపుణ్యాలు నేర్పించాలి. రోడ్లు, రవాణా వంటి సౌకర్యాలను మెరుగుపరచాలి. చిన్న వ్యాపారాలకు సహాయం చేయాలి. ప్రభుత్వం, ప్రైవేటు కలిసి పనిచేయాలి. మన వస్తువులను ఇతర దేశాలకు ఎక్కువగా అమ్మాలి. ఇవన్నీ చేస్తేనే మన ఆర్థిక వ్యవస్థ నిజంగా బలపడుతుంది.

**ఒక కన్ను అటు, ఒక కన్ను ఇటు!** చివరిగా చెప్పేది ఏంటంటే, కొనుగోలు నిర్వాహకుల సూచీ మన ఆర్థిక ప్రయాణంలో ఒక ముఖ్యమైన గైడ్ లాంటిది. ఇది మనకు విలువైన సమాచారం ఇస్తుంది. కానీ, కేవలం దీనినే నమ్ముకుంటే సరిపోదు. ఇతర ఆర్థిక లెక్కలను కూడా పరిశీలిస్తూ, అప్రమత్తంగా ఉంటేనే మనం మన ఆర్థిక లక్ష్యాలను చేరుకోగలం. ప్రస్తుతానికి ఈ సూచీ మంచి సంకేతాలే ఇస్తోంది. ఈ ఉత్సాహాన్ని నిలబెట్టుకుంటూ, ముందున్న సవాళ్లను అధిగమిస్తే మన భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## నష్టాల్లో ముగిసిన సూచీలు..

### సెన్సెక్స్ 200, నిఫ్టీ 42 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టాలను చవిచూశాయి. భారతీ ఎయిర్టెల్, ఇన్ఫోసిస్, ఎస్బీఐ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 200 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ మాత్రం 25 వేల పాయింట్ల పైనే కొనసాగుతోంది. స్మాల్, మిడ్క్యాప్ సూచీలు మాత్రం రాణించాయి. నిఫ్టీ మిడ్క్యాప్ 100 సూచీ 0.94 శాతం మేర లాభపడగా.. నిఫ్టీ స్మాల్క్యాప్ 100 సూచీ 1.86 శాతం మేర లాభపడింది.
సెన్సెక్స్ ఉదయం 82,392.63 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,530.74) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,146.95 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 200.15 పాయింట్ల నష్టంతో 82,330.59 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 42.30 పాయింట్ల నష్టంతో 25,019.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 3 పైసలు బలపడి 85.51గా ఉంది.



సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, టాటా మోటార్స్ షేర్లు రాణించాయి. భారతీ ఎయిర్టెల్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మళ్లీ 3200 మార్కు దాటి 3205 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## సిమెంట్ పరిశ్రమ కోసం సిఐఐ ఎక్స్పో




హైదరాబాద్ , : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ - గ్రీన్ బిజినెస్ సెంటర్ మే 15 - 16 తేదీలలో హైదరాబాద్లోని హెచ్ ఐసిసి లో 21వ ఎడిషన్ గ్రీన్ సిమెంటెక్ 2025 కాన్ఫరెన్స్ - ఎక్స్పోజిషన్ను నిర్వహించనుంది. సిమెంట్ తయారీదారుల సంఘం భాగ్నస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది."రోడ్ టువార్డ్స్ నెట్ జీరో కార్బన్" అనే థీమ్తో, గ్రీన్ సిమెంటెక్ 2025 సిమెంట్ పరిశ్రమ నాయకులు మరియు స్థిరత్వ నిపుణులు నికర-సున్నా పరివర్తనలో తాజా పరిణామాలను పంచుకోవడానికి, ప్రద ర్శించడానికి మరియు చర్చించడానికి ఒక డైనమిక్ వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ కార్యక్రమంలో భారతీయ సిమెంట్ పరిశ్రమలో నికర-సున్నా పరివర్తనపై ప్రదర్శనలు మరియు చర్చలు ఉంటాయి. 10o సాంకేతిక సెషన్లు, 50o జాతీయ మరియు అంతర్జాతీయ స్పీకర్లు, 500o పాల్గొనేవారు మరియు తాజా సాంకేతికతలు మరియు సేవలను ప్రదర్శించే 70o స్టాళ్లతో, ఈ ఈవెంట్ సిమెంట్ నిపుణులకు ఈ రంగ్నంలో స్థిరత్వ ఎజెండాను నడిపించే సహచరులు, సాంకేతిక ప్రదాతలు మరియు ఆలోచనా నాయకులతో నెట్వర్క్ చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది.

## ఇరుకైన లేరోడ్లకు అనుకూల 4 వీలర్ ఈవీ



కిక్కిరిసిన చార్మినార్ లేన్ల నుండి వర్షంలో తడిసిన రోడ్ల వరకు, హైదరాబాద్లోని వాణిజ్య డ్రైవర్లు నిజమైన ఆన్-రోడ్ గ్నందరగోళాన్ని ఎదుర్కొంటారు. ఇది పేలోడ్ లేదా ధరల గ్నురించి మాత్రమే కాదుఇది పికప్ నుండి డ్రాప్ వరకు చెమట పట్టకుండా వెళ్ళడం గ్నురించి. నేటి 4 వీలర్స్ వాణిజ్య ఈవీ లు సరిగ్గా దాని కోసం రూపొందించబడ్డాయి: చురుకుదనం, అప్టైమ్ మరియు డ్రైవర్ సౌలభ్యం, కఠినమైన ఆపరేటింగ్ వాతావరణాలలో కూడా. ఇది రద్దీగా ఉండే రోడ్లలో సజావుగా త్వరణాన్ని అనుమతిస్తుంది, స్థిరమైన గేర్ పని నుండి డ్రైవర్ అలసటను తగ్గిస్తుంది. ఆశ్చర్యకరమైన బ్రేక్డౌన్లు అంటే తప్పిపోయిన డెలివరీలు మరియు అధిక ఖర్చులు. ఈ %జుఎ%లు తెలివైన ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థలను కలిగి ఉంటాయి, ఇవి వైఫల్యాలు సంభవించే ముందు డ్రైవర్లు మరియు ఫ్లీట్ మేనేజర్లను తక్కువ బ్యాటరీ, బ్రేక్ వేర్ లేదా మోటార్ ఒత్తిడి గ్నురించి హెచ్చరిస్తాయి. ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ సర్వీస్ కార్యకలాపాలను పట్టాలు తప్పకుండా నిర్ధారిస్తుంది.

## లివ్ప్యూర్ నుంచి సరికొత్త వాటర్ ప్యూరిఫైయర్లు




వినియోగ్నదారుల శ్రేయస్సుకు అంకితమైన భారతదేశంలోని ప్రముఖ, అత్యంత విశ్వసనీయ కస్టమర్-కేంద్రీకృత బ్రాండ్లలో ఒకటైన లివ్ప్యూర్, తన టీవీసీ ప్రచారం 'హాథీ మత్ పాలో' పునః ప్రారంభంతో 'భారతదేశంలో అతిపెద్ద నిర్వహణ రహిత నీటి ప్యూరిఫైయర్ల శ్రేణి'ని పరిచయం చేస్తూ కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తోంది. ప్రతి సంవత్సరం సగ్నటున రూ. 5,000 దాకా ఉండే వాటర్ ప్యూరిఫైయర్ల అధిక వార్షిక నిర్వహణ ఖర్చు అనే వినియోగ్నదారుల ప్రధాన సమస్యను పరిష్కరిస్తోంది. ఈ ప్రచారం ఐపీఎల్ సమయంలో ప్రధాన జాతీయ, ప్రాంతీయ టెలివిజన్ ఛానెల్ల ప్రసారం అవుతుంది.
ఈ కార్యక్రమంలో భాగ్నంగా లివ్ప్యూర్ ప్రీమియం వాటర్ ప్యూరిఫైయర్లపై 30 నెలల వరకు ఇంటిగ్రేటెడ్ నిర్వహణ సేవలను అందిస్తోంది. వీటిలో అల్లూరా, అల్లూరా ప్రీమియా, సెరెనో, ఎటర్నా, ఎటర్నా ప్రీమియా ఉన్నాయి. ఈ మైలురాయి గ్నురించి లివ్ప్యూర్ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ కౌల్ మాట్లాడుతూ, "లివ్ ప్యూర్లో మేం కస్టమర్ అనుభవాన్ని మెరుగ్నుపరచడానికి అవిశ్రాంత నిబద్ధతతో ముందుకు సాగ్నుతున్నాం. ఎంబెడెడ్ నిర్వహణ సర్వీస్ను ప్రవేశపెట్టడం ఒక పరివర్తనాత్మక మైలురాయిని సూచిస్తుంది. ఇది మా వినియోగ్నదారులకు సౌలభ్యం, పూర్తి మనశ్శాంతిని అందిస్తుంది. ఈ కార్యక్రమం ఒక ఫీచర్ కంటే కూడా ఎక్కువ - ఇది నమ్మకం, విశ్వసనీయత, దీర్ఘకాలిక విలువ వాగ్దానం. వాటర్ ప్యూరిఫైయర్ నిర్వహణ సాధారణ ఇబ్బందులను తొల గించడం ద్వారా, నీటి శుద్ధీకరణలో కొత్త ప్రమాణాన్ని ఏర్పాటు చేయడం, మా కస్టమర్లకు యాజమాన్యాన్ని నిజంగా సజావుగా చేయడంలో మా నిబద్ధతను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. వాటర్ ప్యూరి ఫైయర్ పరిశ్రమ ప్రమాణాలను పునర్నిర్మించడానికి, భారతదేశంలో నీటి శుద్ధీకరణ అనుభవించే విధానాన్ని పెంచడానికి ఇది ఒక ముందడుగ్ను" అని అన్నారు.

## కిచెన్ క్లాగ్స్ కోసం హార్పిక్ కొత్త డ్రైన్ క్లీనర్




న్యూఢిల్లీ - ప్రముఖ అంతర్జాతీయ వినియోగ్నదారు ఆరోగ్యం మరియు పరిశుభ్రతా కంపెనీ రెకిట్, సరికొత్త హార్పిక్ డ్రైన్ ఎక్స్ పర్ట్ తో తమ డ్రైన్ క్లీనర్ శ్రేణిలో విప్లవాత్మకమైన కొత్త సూత్రీకరణను విడుదల చేసింది. ఈ నవీన ఉత్పత్తి సౌకర్యాన్ని పునః నిర్వచిస్తోంది, కేవలం 15 నిముషాల్లో కిచెన్ డ్రైన్స్ అడ్డంకులను తొలగించే భారతదేశపు అత్యంత వేగ్నవంతమైన డ్రైన్ క్లీనర్లి తో వినియోగ్నదారులకు కేటాయిస్తుంది.
గౌతమ్ రిషి, మార్కెటింగ్ డైరెక్టర్, హైజీన్, రెకిట్- దక్షిణాసియా మాట్లాడుతూ , "కొత్త హైర్పిక్ డ్రైన్ ఎక్స్ పర్ట్ తో, మేము కిచెన్ క్లాగ్స్ కోసం భారతదేశపు కుటుంబాలకు మేము శక్తివంతమైన ఆవిష్కరణను తెస్తున్నాం - ఉన్నతమైన, వేగ్నవంతమైన, ప్రభావవంతమైన మరియు వినియోగించడానికి సులభమైన పరిష్కారం ఇది. ఈ ఉత్పత్తి కేవలం 15 నిముషాల్లోనేగీ అత్యంత కఠినమైన కిచెన్ క్లాగ్స్ ను కూడా వినియోగ్న దారులకు వేగ్నవంతమైన మరియు సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. రోజూవారీ జీవితాన్ని సులభదరం చేసి మరియు భారతదేశంవ్యాప్తంగా పరిశుభ్రతా ప్రమాణాలను మెరుగ్నుపరిచే ఉన్నతమైన ఉత్పత్తులను అందించడానికి మా నిబద్ధతకు కొత్త హార్పిక్ డ్రైన్ ఎక్స్ పర్ట్ ఒక నిరూపణ." అని అన్నారు.

## 10 మెగా ఛార్జర్లను ప్రారంభించిన టాటా. ఈవీ


ముంబయి :భారతదేశంలో అతిపెద్ద ఫోర్-వీలర్ ఈవీ తయారీదారు మరియు ఈవీ విప్లవానికి నాయకత్వం వహిస్తున్న టాటా. ఈవీ ఈరోజు తన తొలి 10 టాటా.ఇవి మెగా ఛార్జర్లను ప్రారంభించింది. చార్జ్‌జోన్ మరియు స్టాటిక్ సంస్థలతో భాగస్వామ్యంలో ఈ వేగవంతమైన ఛార్జర్లను ప్రారంభించడం, భారత్‌లో ఈవీ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్న టాటా. ఈవీ ఇచ్చిన హామీకి అనుగుణంగా ఉంది.2027 నాటికి దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఛార్జింగ్ పాయింట్లను రెండింతలు పెంచి 4 లక్షలకు చేరవేయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని సంస్థ చేపట్టింది.ఈ ప్రారంభోత్సవం భారత దేశంలో ఈవీ వినియోగాన్ని వేగవంతం చేయడంలో ఒక కీలక మెరుగుదలగా నిలుస్తుంది. భారతదేశంలో విద్యుతీకరణ యొక్క తదుపరి దశను ముందుకు నడిపిస్తూ, టాటా.ఈవీతన 'సహకార' విధానంతో వివిధ చార్జ్ పాయింట్ ఆపరేటర్లుమరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో విజయవంతంగా భాగస్వామ్యాలను ఏర్పాటు చేసింది. అంతేకాక, ప్రధాన ప్రదేశాలలో ప్రత్యేకంగా జాతీయ రహదారుల



ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేసింది.తద్వారా దూర ప్రాంతాలకు ఈవీ ప్రయాణాలు నిరాఘాటంగా కొనసాగేలా చేసింది.ఈ ప్రాముఖ్యమైన ప్రణాళికలో భాగంగా టాటా.ఈవీ మెగా ఛార్జర్ నెట్‌వర్క్‌ను స్థాపించడం ఒక ప్రధాన కార్యక్రమం. ఈ నెట్‌వర్క్ అధిక వేగంతో ఛార్జింగ్ చేయడమే కాకుండా, వినియోగదారులకు అసాధారణమైన విశ్వసనీయతను కూడా అందించనుంది.
దేశంలో తొలి 10 టాటా.ఈవీ మెగా ఛార్జర్ సైట్లను ప్రారంభించిన సందర్భంగా, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మరియు టాటా మోటార్స్ ప్యాసింజర్ వీకల్స్ లిమిటెడ్ స్ట్రాటజీ అధికారి బాలజీ రాజన్ ఆనందం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. "ఈవీ వినియోగం వేగంగా పెరుగుతున్న ఈ సమయంలో, సమర్థవంతమైన, విశ్వసనీయ-ంమైన ఛార్జింగ్ మౌలిక సదుపాయం అత్యంత అవసరం. దేశంలోని కీలక ఈవీ కారిడార్లలో ఏర్పాటు చేసిన ఈ తొలి 10 టాటా.ఈవీ మెగా ఛార్జర్ సైట్లు, ప్రధాన రహదారుల మీద ఏర్పాటుచేయబోయే సూపర్‌ఫాస్ట్ ఛార్జింగ్ నెట్‌వర్క్‌కు ప్రారంభ దశ ఇది. టాటా.ఈవీ మెగా ఛార్జర్ నెట్‌వర్క్ దేశంలోని ప్రధాన నగరాలన్నింటిని కలుపుతూ, ఛార్జింగ్ భయాన్ని తొలగించడంలో కీలక పాత్ర పోషించనుంది.

## మెట్‌లైఫ్ కొత్త గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ ఆరంభం

హైదరాబాద్ మరియు పూణే లో టెక్నాలజీ హబ్ ల ఏర్పాటు ద్వారా భారత దేశంలో వారి కార్యాయకలాపాలను విస్తరిస్తున్నట్లు మెట్ లైఫ్ తెలిపింది. ఈ మార్పు సంస్థ యొక్క నిరంతర నిబద్ధత ను మెరుగుపరుస్తూ ఎదుగుదల, డిజిటల్ ఆధునీకరణ మరియు మెట్ లైఫ్ గ్లోబల్ నెట్వర్క్ లలో వారి నైపుణ్యాన్ని మెరుగుపరుస్తుంది.
ఏప్రెల్ లో టెక్నాలజీ సహచారుల యొక్క కలయిక మొదలయ్యింది. కొత్తగా వస్తున్న టెక్నాలజీ లు మరియు పరిష్కార డెలివరీ కోసం ఆధునిక యనలిటిక్స్ ని మరింత మెరుగుపరచడానికి మరియు వినియోగదారుల అనుభవాన్ని ముందుకు తీసుకొని వెళ్ళడానికి ఈ బృందాలు ముఖ్య పాత్ర ని పోషిస్తాయి. దాని తో పాటు వాళ్ళు సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ మైగ్రేషన్ మరియు ఐ టి మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం మరియు అభివృద్ధి చెయ్యడం లో వారు సహాయం చెయ్యడం కొనసాగిస్తూనే ఉంటారు.
ప్రస్తుతం ఉన్న నోయిడా మరియు జైపూర్ లో ఒక దశాబ్దం కన్నా ఎక్కువ రోజుల నుంచి మెట్ లైఫ్ బృందాలతో పాటు ఇండియా యొక్క ఆపరేషన్స్ ని మెట్ లైఫ్ గ్లోబల్ సామర్థ్యం ఉన్న కేంద్రాలు( ఏం జి సి సి) అని అంటారు. అవిమెట్ లైఫ్ గ్లోబల్ టెక్నాలజీ మరియు ఆపరేషన్స్ బృందం యొక్క విస్తరణ గా పని చేస్తూ ఉంటాయి.అది 90 మిలియన్ కన్నా ఎక్కువ మంది కస్టమర్ లను 40 కన్నా ఎక్కువ మార్కెట్ లకు సేవలను అందిస్తుంది.



"మా కొత్త గుర్తింపు తో మా దృష్టి అంతా టెక్నాలజీ ఆధారిత సేవలను మరియు పరిష్కారాలను అందిస్తుంది. అది సంస్థ కోసం ముఖ్యమైన విలువ ని మరియు ఎదుగుదల ని సంస్థ కి మరియు పరిష్కారాలను అందిస్తూ ఉద్యోగులకు మరియు అవకాశాలను అందిస్తుంది," ఏం జి సి సి యొక్క సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ఆశిష్ శ్రీవత్సవ అన్నారు.
""మేము ఇప్పుడు సాంకేతిక నైపుణ్యం మరియు కస్టమర్-కేంద్రీకృత ప్రాధాన్యతలనుఅద్భుతంగా అందిస్తూ ఉన్నాము " అని శ్రీవాస్తవ అన్నారు. "కొత్త అవకాశాలను అన్‌లాక్ చేయడంలో, ప్రతిభను పెంపొందించడంలో, ఆవిష్కరణలను నడిపించడంలో మరియు ప్రపంచ స్థాయిలో ప్రభావాన్ని వేగంగా అందించగల మా సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో ఇది ఒక ఉత్తేజకరమైన అడుగు." అన్నారు,

## ఐఎంటి హైదరాబాద్ భాగస్వామ్యంతో అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్

## "ఆరో అస్త్ర - పోస్ట్-గ్రాడ్యుయేషన్ సర్టిఫికేషన్ ఇన్ లీడర్‌షిప్ "

హైదరాబాద్ : అరబిందో ఫార్మా, దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అపిటోరియా ద్వారా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ, హైదరాబాద్ (ఐఎంటిహెచ్) సహకారంతో దాని ప్రతిష్ఠాత్మక నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం , "ఆరో అస్త్ర - పోస్ట్-గ్రాడ్యుయేషన్ సర్టిఫికేషన్ ఇన్ లీడర్‌షిప్ (సిఎల్ పి )"ను ప్రారంభించినట్లు ప్రకటించింది.ఆరో అస్త్ర ప్రారంభోత్సవంలో అరబిందో ఫార్మా (సీనియర్ వైస్ ప్రెసిడెంట్ - కార్పొరేట్ హెచ్ఆర్) డాక్టర్ యుఎన్‌బి రాజు మాట్లాడుతూ, "మా ప్రధాన విలువలైన బిజినెస్ కేర్, పీపుల్ కేర్ మరియు ఆర్గనైజేషన్ కేర్‌ను ముందుకు తీసుకువెళ్లే నాయకులను అభివృద్ధి చేయడంలో మా నిబద్ధతను ఆరో అస్త్ర ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమం మా



మిడిల్ మేనేజర్‌లను విశ్వాసం మరియు చురుకుదనంతో పెద్ద బాధ్యతలను స్వీకరించేలా చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు" అని అన్నారు.
ఐఎంటి హైదరాబాద్ డైరెక్టర్ మరియు ప్రొఫెసర్ డాక్టర్ కె ఎం బహరుల్ ఇస్లాం మాట్లాడుతూ, "ఈ పరివర్తన ప్రయాణంలో అరబిందో ఫార్మాతో భాగస్వామ్యం చేసుకోవడానికి మేము సంతోషిస్తున్నాము. నిపుణులైన అధ్యాపకుల నేతృత్వంలోని కేస్ స్టడీస్, సిమ్యులేషన్స్ మరియు అనుభవపూర్వక అభ్యాస పద్ధతులను కలిగి ఉన్న సిఎల్ పి లీనమయ్యే మరియు అభ్యాస-ఆధారితంగా రూపొందించబడింది" అని అన్నారు

## బిజ్ ప్లస్ కరెంట్ అకౌంట్స్'ను ప్రారంభించిన హెచ్ డిఎఫ్ సి బ్యాంక్

హైదరాబాద్ 5: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ కరెంట్ అకౌంట్ డిపాజిట్ల బ్యాంకు అయిన హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ తన కొత్త బిజ్ ప్లస్ కరెంట్ అకౌంట్స్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది భారతీయ వ్యాపారాల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన కరెంట్ అకౌంట్ ఆఫర్‌ల యొక్క పునఃరూపకల్పన సూట్. ఖాతాల శ్రేణి మొదటి రోజు నుండి మొత్తం బ్యాంకును కస్టమర్ వద్దకు తీసుకురావడం ద్వారా వ్యాపారాలను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.
ప్రతి బిజ్ ం కరెంట్ ఖాతా నగదు నిర్వహణ సేవలు, సజావుగా లేని డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు అంకితమైన బ్యాంక్/రిలేషన్‌షిప్ మేనేజర్ మద్దతుతో పాటు

HDFC BANK
We understand your world

వ్యాపారాలకు బ్యాంకింగ్ అవసరాల యొక్క పూర్తి స్పెక్ట్రమ్‌ను పరిష్కరించే బండిల్డ్ సొల్యూషన్‌లతో సహా ప్రధాన ప్రయోజనాలతో కూడి ఉంటుంది.
కొత్త నుండి బ్యాంకు కరెంట్ అకౌంట్ కస్టమర్ల కోసం కొత్త ఆఫర్ యొక్క ఒక ముఖ్యమైన హైలైట్ ఏమిటంటే మొదటి సంవత్సరం మొదటి రోజు నుండి సమగ్ర వ్యాపారం మరియు చెల్లింపు రక్షణ భీమా కవరేజీని చేర్చడం. ఇది వ్యాపార యజమానులు ఊహించని నష్టాల నుండి వారి సంస్థలను రక్షించుకోవడానికి సహాయపడుతుంది.
ఈ ఆవిష్కరణ సందర్భంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ చెల్లింపులు, బాధ్యత ఉత్పత్తులు, కన్స్యూమర్ ఫైనాన్స్ మరియు మార్కెటింగ్ కంట్రీ హెడ్ పరాగ్ రావు మాట్లాడుతూ, "లావాదేవీల నుండి విలువ ఆధారిత నిశ్చితార్థాన్ని అందించే దిశగా ఇది ఒక వ్యూహాత్మక మార్పు, మరియు వ్యాపార మరియు వ్యక్తిగత బ్యాంకింగ్ అవసరాలను తీరుస్తుంది. మేము ఇప్పుడు మరింత మాడ్యులర్, స్కేలబుల్ మరియు వ్యాపార జీవిత దశ-సమలేఖన ప్రతిపాదనను అందిస్తున్నాము. మా Biz+ ఖాతా శ్రేణి అనుకూలమైనదిగా రూపొందించబడింది - వ్యాపార వృద్ధికి అనుగుణంగా స్కేల్ అయ్యే డైనమిక్ మల్టిప్లైయర్ ప్రయోజనాలతో, ఘర్షణను తొలగిస్తుంది." అన్నారు.

## 18 రాష్ట్రాలలో 2.5 లక్షల మంది బాలికలకు

## అజీమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్



హైదరాబాద్ : పాఠశాల తర్వాత ఉన్నత విద్యను అభ్యసించే బాలికలకు మద్దతు ఇవ్వడానికి అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ అజీమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్‌ను ప్రకటించింది. ప్రభుత్వ (ప్రభుత్వ) పాఠశాలల్లో 10 మరియు 12 తరగతుల విద్యను పూర్తి చేసిన బాలికలు.%శీ% డిగ్రీ లేదా డిప్లొమా ప్రోగ్రామ్‌లో నిజాయితీగల ఉన్నత విద్యా సంస్థ లో ప్రవేశం కలిగి ఉండాలి. 'బోనా-ఫైడ్' %ఎజు×%ల జాబితాలో అన్ని ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు ఉంటాయి మరియు ప్రైవేట్ఉన్నత విద్యా సంస్థ లు కూడా ఎంపిక చేయబడతాయి. డిగ్రీ లేదా డిప్లొమా ప్రోగ్రామ్ వ్యవధికి సంవత్సరానికి రూ. 30,000, ఆ అమ్మాయి ఈ ప్రోగ్రామ్‌లో విజయవంతంగా కొనసాగితే. అందిస్తారు. %శీ% డబ్బును ప్రతి సంవత్సరం రెండు విడతలుగా బాలికల బ్యాంకు ఖాతాకు నేరుగా బదిలీ చేస్తారు. ఆమె అవసరమైన విధంగా డబ్బును ఉపయోగించవచ్చు. 2025-26 విద్యా సంవత్సరంలో 2.5 లక్షల మంది బాలికలకు అజీమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్‌ను అందించనున్నట్లు ఫౌండేషన్ అంచనా వేసింది. ఈ కార్యక్రమం దేశంలోని 18 రాష్ట్రాల్లో అందుబాటులో ఉంటుంది.
"మంచి పాఠశాల విద్య జీవితానికి పునాది, అయితే ఉన్నత విద్య జీవితంలో సామాజిక మరియు ఆర్థిక అవకాశాలను మారుస్తుంది. భారతదేశం సాధించిన సమగ్ర పురోగతి ఉన్నప్పటికీ, బాలికలు విద్య యొక్క అన్ని స్థాయిలలో విభిన్న సామాజిక మరియు ఆర్థిక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి బాలికలు మద్దతు ఇవ్వడానికి మేము గణనీయమైన నిబద్ధతను చేస్తున్నాము, ఇది వారి జీవిత పథంపై ఎక్కువ నియంత్రణను పొందడానికి సహాయపడుతుంది, "అని అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనురాగ్ బెహర్ పేర్కొన్నారు.

## వివో వి50 ఎలైట్ ఎడిషన్ విడుదల




ఈ ఏడాది ప్రారంభంలో లాంచ్ అయిన వివో వి50 స్మార్ట్ ఫోన్ ఎక్స్ క్లూజివ్ వి50 ఎలైట్ ఎడిషన్ ను లాంచ్ చేసింది. రోజ్ రెడ్ 12 జిబి ం 512 జిబి 1 స్టోరేజ్ వేరియంట్ లో లభించే వి50 ఎలైట్ ఎడిషన్ ఇన్-బాక్స్ టిడబ్ల్యుఎస్ ను ప్యాక్ చేయడానికి వివో యొక్క ఏకైక పరికరం, ఇది బాక్స్ నుండి అద్భుతమైన మరియు ఆరోగ్యకరమైన వినియోగదారు అనుభవాన్ని అందిస్తుంది. 6,000 ఎంఏహెచ్ భారీ బ్యాటరీని ప్యాక్ చేసిన ఇది కెమెరా, డిజైన్ మరియు పనితీరులో వి50 యొక్క అద్భుతమైన లక్షణాలను ముందుకు తీసుకువెళుతుంది. ఇప్పుడు డార్క్ ఇండిగో రంగులో వివో టిడబ్ల్యుఎస్ 3ఇ యొక్క ఇంటిగ్రేటెడ్ యాక్సెసరీ అనుభవంతో మెరుగుపడింది. వివో వీ50 ఎలైట్ ఎడిషన్ ధర రూ.41,999/- (పన్నులతో కలిపి) మే 15 నుంచి ఫ్లిప్కార్ట్, అమెజాన్, అన్ని భాగస్వామ్య రిటైల్ స్టోర్లలో అమ్మకానికి రానుంది.

## జాగిల్ తో మెష్ పేమెంట్స్ భాగస్వామ్యం




ముంబై , : భారతదేశంలోని ప్రముఖ వ్యయ నిర్వహణ వేదిక అయిన జాగిల్, ఏఐ - ఆధారిత ట్రావెల్ మరియు ఎక్స్‌పెన్స్ ( పరిష్కారాల ప్రదాత అయిన మెష్ పేమెంట్స్‌తో భాగస్వామ్యం చేసుకుంది. మెష్‌తో జాగిల్ భాగస్వామ్యంతో భారతీయ ఎంఎన్ సి లు ప్రపంచ మార్కెట్లలో కార్పొరేట్ కార్డులను జారీ చేయడానికి వీలు కల్పిస్తుంది, అయితే భారతదేశంలో పనిచేస్తున్న మెష్ యొక్క గ్లోబల్ క్లయింట్లు, వారి జిసిసిల ద్వారా, కార్పొరేట్ క్రెడిట్ కార్డ్‌లు, ప్రీపెయిడ్ కార్డ్‌లు, ఫారెక్స్ కార్డ్‌లు మరియు ట్రావెల్ సొల్యూషన్‌లలో విస్తరించి ఉన్న జాగిల్ యొక్క విస్తారమైన స్పెండ్ మేనేజ్‌మెంట్ పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకోవచ్చు.
ఈ భాగస్వామ్యం గురించి జాగిల్ వ్యవస్థాపకుడు , ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ రాజ్ పి నారాయణం మాట్లాడుతూ, "మెష్‌తో మా భాగస్వామ్యం మా నాయకత్వాన్ని సరిహద్దులకు మించి విస్తరించడానికి, మా కస్టమర్‌లను బలమైన, ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ కార్పొరేట్ కార్డ్ సామర్థ్యాలతో ప్రపంచ మార్కెట్లలో నావిగేట్ చేయడానికి సాధికారత కల్పించడానికి ఒక వ్యూహాత్మక చర్య " అని అన్నారు.
జాగిల్ ఎండి %ఁ% సీఈఓ అవినాష్ గోడింది మాట్లాడుతూ ,"భారతదేశం యొక్క డిజిటల్ పరివర్తన తెలివైన ఖర్చు పరిష్కారాల కోసం అపూర్వమైన డిమాండ్‌ను సృష్టిస్తోంది. ఆ అవసరాన్ని తీర్చడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈ భాగస్వామ్యం మా పరిధిని విస్తరించడానికి మరియు మెష్ యొక్క ప్రపంచ కస్టమర్లకు భారతదేశంలో సజావుగా అడుగుపెట్టడానికి తోడ్పడుతుంది" అని అన్నారు.
మెష్ పేమెంట్స్ సీఈఓ మరియు సహ వ్యవస్థాపకుడు ఓడెడ్ జెహావి మాట్లాడుతూ , "జాగ్లేతో ఈ భాగస్వామ్యం మా అంతర్జాతీయ విస్తరణలో కీలక మైలురాయిని సూచిస్తుంది. భారతదేశం ఒక శక్తివంతమైన , వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార మార్కెట్.ఈ భాగస్వామ్యం మా ప్రపంచ క్లయింట్లు భారతదేశంలోకి నమ్మకంగా ప్రవేశించినప్పుడు వారికి మద్దతు ఇవ్వడానికి వీలు కల్పిస్తుంది" అని అన్నారు.

## టాటా మోటార్స్ మరియు వెర్టెలో ఒప్పందం

ముంబై : టాటా మోటార్స్, భారతదేశంలో అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు మరియు వెర్టెలో, బెస్పోక్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్, దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి రెండు కంపెనీల మధ్య ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేస్తున్నట్లు ప్రకటించాయి.
ఈ భాగస్వామ్యం ద్వారా, వెర్టెలో అనుకూలీకరించిన లీజింగ్ పరిష్కారాలను అందిస్తుంది, ఇది ఫ్లీట్ యజమానులు స్థిరమైన మొబిలిటీకి సజావుగా మారడానికి సహాయపడుతుంది. ఈ పరిష్కారాలు మొత్తం టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహన పోర్ట్‌ఫోలియోకు వర్తిస్తాయి.
రాజేష్ కౌల్, వైస్ ప్రెసిడెంట్ %ఁ% బిజినెస్ హెడ్ - ట్రక్స్, టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ మాట్లాడుతూ "టాటా మోటార్స్, ఎలక్ట్రిక్ మొబిలిటీని ప్రజాస్వామ్యీకరించడం మరియు స్థిరమైన రవాణా పరిష్కారాల ప్రాప్యతను విస్తరించడం పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తోంది. మా అధునాతన ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలకు విస్తృత ప్రాప్యతను సాధించడానికి ఒక ముఖ్యమైన మైలు రాయిని సూచిస్తుంది. ఈ సహకారాల ద్వారా, మేము స్థిరమైన రవాణా పరి ష్కారాలను వేగవంతం చేయడమే కాకుండా, భారతదేశంలో బలమైన EV పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి కూడా దోహదపడుతున్నాము" ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, మిస్టర్ సందీప్ గంభీర్, సిఈఓ , వెర్టెలో ఇలా అన్నా రు, "బస్సులు, ట్రక్కులు మరియు మినీ-ట్రక్కులు వంటి విస్తృత శ్రేణి ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలలో స్వీకరణను వేగవంతం చేయడంలో టాటా మోటార్స్ తో భాగస్వామ్యం చేసుకోవడం మాకు సంతోషంగా ఉంది. ఈ భాగస్వామ్యం బెస్పోక్ లీజింగ్ సొల్యూషన్‌లను సులభతరం చేస్తుంది మరియు వాణిజ్య ఫ్లీట్ ఆపరేటర్లకు ఎలక్ట్రిక్ మొబిలిటీని సహజ ఎంపికగా చేసే స్థిరమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి దోహదపడుతుంది. ఈ సహకారం టాటా మోటార్స్ మరియు వెర్టెలో ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాల



స్వీకరణను వేగవంతం చేయడా నికి మరియు పర్యావరణ అనుకూల మొబిలిటీ పరిష్కారాలను స్థాయిలో రూపొందించడానికి వీలు కల్పిస్తుంది."టాటా మోటార్స్, టాటా ఏస్ ఈవీ తో పాటు టాటా అల్ట్రా మరియు టాటా స్టార్‌బస్ శ్రేణిని మాస్-మొబిలిటీ సొల్యూషన్స్‌లో అందిస్తోంది. అన్నారు.

సూర్య
హైదరాబాద్
శనివారం
17 మే 2025



# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు..82మంది మృతి

గాజా : ఇజ్రాయెల్– హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. గాజాపై వరుస దాడుల్లో టెల్అవీవ్ విరుచుకుపడుతోంది. తాజాగా దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్, దేర్ అల్–బలా నగర శివార్లపై వైమానిక దాడులు చేసింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు కొనసాగిన ఈ దాడుల్లో 82 మంది మృతి చెందినట్లు అక్కడి ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మృతదేహాలను నాజర్ ఆస్పత్రికి తరలించారని ఆరోగ్య అధికారులు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యప్రాచ్యం పర్యటనలో ఉండగా గాజాపై ఇజ్రాయెల్ విస్తృతమైన దాడులకు పాల్పడడం గమనార్హం. కాగా తాజా దాడులపై ఇజ్రాయెల్ సైన్యం ఎటువంటి ప్రకటనా చేయలేదు. బుధవారం టెల్అవీవ్ గాజాపై చేసిన దాడుల్లోనూ 70 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. ఇటీవల అగ్రరాజ్యం మధ్యవర్తిత్వంతో హమాస్–ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో ఇరువర్గాలు బందీలను విడుదల చేస్తున్నాయి. గాజాతో యుద్ధంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇటీవల మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాలో తమ యుద్ధాన్ని ఆపడానికి ఎటువంటి మార్గం లేదని స్పష్టంచేశారు. హూతీలు తమపై దాడులు జరపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హూతీలను కచ్చితంగా ఎదురుదెబ్బ తీస్తామన్న ఆయన గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈసారి దాడులు మామూలుగా ఉండవని.. బాంబుల మోతలతో హోరెత్తుతాయని హెచ్చరించారు. దీంతో యుద్ధ విరమణ ఆశలు సన్నగిల్లాయి. గాజాలోని పాలస్తీనియన్లు ఖాళీ చేయాలని గతంలో ప్రతిపాదించిన ట్రంప్ గురువారం పశ్చిమాసియాలో మాట్లాడుతూ.. గాజాను అమెరికా అధీనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గాజాలో కూలిన శిథిలాల కిందే ప్రజలు ఉంటున్నారని..అది ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు.



# ప్రధాని మోదీ దృఢ సంకల్పం 'ఆపరేషన్ సిందూర్'

- ఆర్మీ పవర్కు నిఘా వ్యవస్థలకు ప్రతిబింబం
- మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు తో సమాచార సమన్వయం
- మౌంట్ మకాలు, మౌంట్ అన్నపూర్ణ అధిరోహికలకు అభినందనలు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ దృఢ సంకల్పం, వివిధ సంస్థల ద్వారా సేకరించిన కచ్చితమైన నిఘా సమాచారం, భారత సాయుధ దళాల అమోఘమైన ఫైర్ పవర్కు– ఆపరేషన్ సిందూర్ ప్రతిబింబమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం అన్నారు. దిల్లీలో వివిధ సంస్థల నిఘా సమాచార భాగస్వామ్యం కోసం కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ఈ



మేరకు వ్యాఖ్యానించారు. 26/11 ముంబయి ఉగ్రదాడుల తర్వాత ఇంటెలిజెన్స్ బ్యూరో కింద మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు చేశారు. వివిధ ఏజెన్సీల మధ్య సకాలంలో సమాచారం పంచుకునే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్– పాక్, పీఓకేలోని 9 ఉగ్ర శిబిరాలపై మెరుపు దాడులు చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మే10న ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. అయితే ఇప్పటికైతే తమ ఆపరేషన్ను నిలిపివేశామని, తమ భవిష్యత్తు చర్యలు పాకిస్థాన్ బిహేవియర్పై ఆధారపడి ఉంటాయని ప్రధాని మోదీ తేల్చి చెప్పారు. అంతేకాకుండా న్యూక్లియర్ బూచిని చూపి భారత్ను ఇబ్బందిపెట్టలేరని గట్టి వార్నింగ్ ఇచ్చారు.

ఇదిలా ఉండగా, ఇటీవల ఏప్రిల్ 19న ప్రపంచంలోని ఐదో ఎత్తైన శిఖరం మౌంట్ మాకాలును(8,485 మీటర్లు) విజయవంతంగా అధిరోహించిన ఐటీబీపీని అమిత్ షా అభినందించారు. "ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ ఐటిబిపి సిబ్బంది పర్వత శిఖరంపై తిరంగ జెండాను ఎగురవేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తితో పరిశుభ్రతా డ్రైవ్ను నిర్వహించారు. 150 కిలోల చెత్తను తొలగించారు" అని ఐటీబీపీ జవాన్లను కొనియాడారు. సిబ్బంది ధైర్యం, నిబద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. కేంద్ర సాయుధ పోలీసు దళం విభాగమైన ఐటీబీపీ ఈ శిఖరాన్ని అధిరోహించడం ఇదే మొదటిసారి అని సీఏపీఎఫ్ తెలిపింది. మౌంట్ మకాలు చైనా–నేపాల్ సరిహద్దులో ఉంది. మార్చి 21న దిల్లీలోని ఐటీబీపీ ప్రధాన కార్యాలయంలో ఈ చారిత్రాత్మక అంతర్జాతీయ పర్వతారోహణ యాత్ర ప్రారంభమైంది. డిప్యూటీ కమాండెంట్ అనూప్ కుమార్ నేగి నేతృత్వంలో, డిప్యూటీ కమాండెంట్ నిహాస్ సురేష్ డిప్యూటీ లీడర్గా, 12 మంది సభ్యుల యాత్రా బృందాన్ని ఆరుగురు సభ్యులతో రెండు గ్రూపులుగా విభజించారు. ఈ యాత్రలో భాగంగా రెండు బృందాలు మౌంట్ మకాలు, మౌంట్ అన్నపూర్ణను (8,091 మీటర్లు) అధిరోహించారు. విజయవంతమైన అధిరోహకులలో అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సోనమ్ స్టోబ్దాన్, హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్ పన్వర్, హెడ్ కానిస్టేబుల్ బహదూర్ చంద్, కానిస్టేబుల్ విమల్ కుమార్ ఉన్నారు.

# రక్షణ బడ్జెట్ రూ.50వేల కోట్ల పెంపు..!



## కేంద్రం పంచలన నిర్ణయం

న్యూఢిల్లీ : భారత్–పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్ లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో డిఫెన్స్కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి. చైనా, పాకిస్థాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. ఈ పద్దు కింద రూ.6,81,210 కోట్లను ప్రతిపాదించింది. 2024–25 బడ్జెట్ కేటాయింపుల (రూ.6.22 లక్షల కోట్లు)తో పోలిస్తే ఇది 9.53 శాతం అధికం. సవరించిన అంచనాల (రూ.6.41 లక్షల కోట్ల)తో పోలిస్తే 6.2 శాతం ఎక్కువ. తాజా కేటాయింపుల్లో కొత్త ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు పెద్దపీట వేశారు. స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో రక్షణ కేటాయింపులు 1.91 శాతంగా ఉన్నాయి.

**18 వరకు కాల్పుల విరమణకు భారత్–పాక్ అంగీకారం**

రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014–15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికి ప్రతిగా పీఓకే, పాక్లోని ఉగ్రస్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ ధ్వంసం చేసింది. అది జీర్ణించుకోలేని పాక్ తర్వాత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అయితే భారత్ ధాటిని తట్టుకోలేని పాక్ వెనక్కి తగ్గటంతో కాల్పులు విరమణ ఒప్పందం కుదిరింది.

# ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

- అప్పులు తెచ్చి..మసూద్ అజార్ కు రూ.14 కోట్ల పరిహారం
- ఉగ్రవాదాన్ని ఆపరేషన్ సిందూర్ తో భారత్ 23 నిమిషాల్లోనే తుడిచేసాం
- కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్



న్యూఢిల్లీ : పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని కేంద్ర రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు.

ఆపరేషన్ సిందూర్లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐఎంఎఫ్ పాక్కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు.

ఆపరేషన్ సిందూర్లో పాక్కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటుందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ..సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు.

ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) ఆ దేశానికి మంజూరయ్యాయి. ఎక్స్టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది.

పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటుంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేవలం మసూద్ కుటుంబానికి రూ.14 కోట్లు చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్బేస్లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. నిన్న జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు.

# సౌదీని షేక్ చేస్తున్న పాక్ బిచ్చగాళ్లు..!

పెసావర్ "మేము ఏ మిత్రదేశానికి వెళ్లినా.. అడుక్కోవడానికే వచ్చామన్నట్లు చూస్తారు".. ఇది దాదాపు మూడేళ్ల క్రితం ప్రస్తుత పాక్ పీఎం షెహబాజ్ షరీఫ్ ఓ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు. ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో గానీ.. దాని మిత్ర దేశాలను మాత్రం పాక్ బిచ్చగాళ్లు హడలెత్తిస్తున్నారు. యాచకులను ఎగుమతి చేసే దేశంగా అయాచిత అపకీర్తిని పొందింది.


తాజాగా సౌదీ అరేబియాలో పాకిస్థాన్కు చెందిన 5,033 మంది పాక్ బిచ్చగాళ్లను వారి స్వదేశానికి బలవంతంగా పంపించింది. మరో 369 మందిని ఇతర దేశాలకు అప్పగించింది. ఈ విషయాన్ని పాక్ ఇంటీరియర్ మంత్రి మొహసిన్ నక్వీ ఇటీవల నేషనల్ అసెంబ్లీ (ఆ దేశ పార్లమెంట్)లో వెల్లడించినట్లు డాన్ పత్రిక కథనంలో పేర్కొనడం గమనార్హం.

**సంపన్న ప్రావిన్స్ల నుంచే అత్యధిక మంది..**

ఇక 2024 జనవరి నుంచి తమ మిత్ర దేశాలు తరిమేసిన పాక్ బిచ్చగాళ్ల సంఖ్యను కలుపుకొంటే ఇది 5,402కు చేరుతుందని వెల్లడించారు. వీరిని సాగనంపిన వారిలో సౌదీతోపాటు.. ఇరాక్, మలేసియా, ఒమన్, ఖతార్, యూఏఈ ఉన్నాయి. ఈ మొత్తంలో సింధ్ ప్రావిన్స్కు చెందినవారు 2,795 మంది, పంజాబ్ ప్రావిన్స్ నుంచి 1,437, కేపీ నుంచి 1,002, బలోచిస్థాన్ 125, పీవోకే 33, మరో 10 మంది ఇస్లామాబాద్ నుంచి ఉన్నారు.

**వీసా సమస్యలు..**

పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఏప్రిల్ 19న సియాల్కోట్లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశంలో యాచన ఓ పెద్ద సమస్యగా మారిందన్నారు. దీనివల్ల ఇతర దేశాలు వీసాలు జారీ చేయడం లేదని



చెప్పారు. దేశంలో దాదాపు 2 కోట్ల మంది యాచకులు ఉన్నట్లు చెప్పారు. వీరి నెలసరి ఆదాయం 4,200 కోట్ల పాకిస్థానీ రూపాయిలు అని ఆయనే వెల్లడించారు. సియాల్ కోట్ నుంచి వారిని రెండుసార్లు ఏరివేస్తే.. మళ్లీ తిరిగి వచ్చారన్నారు.

2023లో పాక్ సెనెట్ ప్యానెల్ ఎదుట నాటి ఓవర్సీస్ మినిస్ట్రీ సెక్రటరీ జుల్ఫికర్ హైదర్ మాట్లాడుతూ విదేశాల్లో అరెస్టు అవుతున్న 90 శాతం బిచ్చగాళ్లు పాక్కు చెందినవారని వెల్లడించారు. చాలామంది యాత్రికుల వీసాలను తీసుకొని సౌదీ, ఇరాన్, ఇరాక్ వంటి ప్రదేశాలకు వెళ్లి అడుక్కుంటున్నట్లు చెప్పారు. వీరికి జపాన్ కొత్త కేంద్రంగా మారుతోందని నాడు వెల్లడించారు.

# మోడీ పాదాలు మొక్కాలి

## భారత ఆర్మీపై ఎంపి డిప్యూటీ సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు



భోపాల్: కల్నల్ సోఫియా ఖురేషి పై మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చిక్కుల్లో పడ్డారు. తాజాగా ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ఇండియన్ ఆర్మీపై చేసిన వ్యాఖ్యలు సైతం రాజకీయ దుమారం రేపుతున్నాయి. "భారత ఆర్మీతో సహా యావద్దేశం నరేంద్ర మోదీ పాదాలకు మొక్కాలి" అని దేవ్డా అన్నారు. జబల్పూర్లో జరిగిన పౌర రక్షణ వలంటీర్ల శిక్షణా శిబిరంలో జగదీష్ దేవ్డా మాట్లాడుతూ, పహల్గాం ఉగ్రవాదులకు మోదీ దీటుగా జవాబిచ్చారని ప్రశంసించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ తీసుకున్న నిర్ణయానికి యావద్దేశంతో పాటు, మిలటరీ మొత్తం ఆయన పాదలకు మొక్కాలని అన్నారు. ముఖ్యంగా మోదీ సారథ్యంలో పాక్ ఉగ్రవాదులపై తీసుకున్న నిర్ణయాత్మక చర్యలను ఎంత పొడిగినా తక్కువేనని చెప్పారు. పహల్గాంలో ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా టూరిస్టులను వారి భార్యాపిల్లల కళ్లముందే మతం అడిగి మరీ కాల్చిచంపారని, ఇలాంటి కిరాతకులకు బదులిచ్చి తీరాల్సిందేనని అన్నారు. మిలిటెంట్లు, వారి మద్దతుదారులను మట్టుబెట్టేంత వరకూ దేశం విశ్రమించకూడదని చెప్పారు.

# భారత్ సమీపంలో చైనా గూఢచారి నౌక

## హిందూ మహా సముద్రంలో డ యాంగ్ యి హావో కదలికలు

న్యూఢిల్లీ : పాకిస్థాన్ సహా, పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసేందుకు మన బలగాలు ఆపరేషన్ సిందూర్ ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ జరిగిన వెంటనే భారత జలాల్లో చైనాకు చెందిన గూఢచారి నౌక ద యంగ్ ఈ హౌ ' కదలికలు కనిపించడం చర్చనీయాంశమైంది. ఇది పాక్–చైనా బంధాన్ని తెలిపేలా ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనం రాసుకొచ్చింది

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో చైనా నౌక భారత జలాలకు సమీపంలో సంచరించడం పలు అనుమానాలకు తావిచ్చింది. మన సముద్ర జలాల్లోని భారత నౌకల కదలికలు, నిఘా, ప్రతిస్పందన సామర్థ్యాన్ని, జలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో చైనా పసిగట్టే అవకాశం ఉందని ఆ వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో ఉత్తరం వైపు మన నౌకాదళం అత్యంత అప్రమత్తమైన సంగతి తెలిసిందే. ఐఎన్ఎస్ విక్రాంత్ , బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది. ఆ గూఢచారి నౌకకు ఉన్న అధునాతన సెన్సర్లతో ఐఎన్ఎస్ విక్రాంత్ సహా భారత యుద్ధ నౌకల కదలికలను పసిగట్టేందుకు వీలుంది. పాక్కు తమ మద్దతు ఉందని సంకేతాలు పంపేందుకు, నిఘా సమాచారాన్ని సేకరించేందుకు ఈ మోహరింపు ఉపయోగించుకొని ఉండొచ్చని అనుమానాలు. ఒకవేళ పాకిస్థాన్లోని కరాచీపై భారత్ దాడి చేసేందుకు సన్నాహాలు చేస్తే, వాటిని ముందుగానే పసిగట్టి, సదరు సమాచారాన్ని పాకిస్థాన్కు తెలియజేసేలా ఈ మోహరింపు ఉండి ఉండొచ్చు.

చైనా ప్రతిష్ఠాత్మక బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ (బీఆర్ఐ) కింద చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ నిర్మాణం జరుగుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా సీపెక్ ప్రాజెక్టు చేపట్టడంపై భారత్ మొదట్నుంచీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేస్తోంది. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే పాక్లో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరమైన పరిస్థితులు ఉండటం





డ్రాగన్కు అత్యంత కీలకం. అది కూడా నిఘా వెనక కారణం కావొచ్చు. ఈ నౌక భారత నౌకాదళ విభాగాల మధ్య కమ్యూనికేషన్ను అడ్డంకులు సృష్టించగలదు. యాంటీ సబ్మెరైన్ వార్ఫేర్లో కీలకమైన జలాంతర్గాముల రాకపోకలను ఇది మ్యాప్ చేయగలదు. అలాగే ఇక్కడ సేకరించిన సమాచారాన్ని పాక్లో నిర్మించాలనుకుంటున్న మిలిటరీ లాజిస్టిక్స్ బేస్ కోసం ఉపయోగించుకోవచ్చు.

హిందూ మహాసముద్రంలో ఇలా చైనా నౌకల కదలికలు ఉండటం ఇదే తొలిసారి కాదు. 2024లో యువాన్ వాంగ్–6 వంటి నౌకలను మోహరించింది. ఈ ప్రాంతంతో భారత ఆధిపత్యాన్ని సవాలు చేసే లక్ష్యంగానే ఈ చర్యలు ఉన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## అంతర్జాతీయ సమాజం దృష్టికి

# పాక్ ఉగ్ర కుట్రలు

- పలు దేశాల రాయబారులు, విదేశాంగ మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్
- ఆపరేషన్ సిందూర్ పై ప్రపంచ దేశాలకు వివరించాలని నిర్ణయం
- విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్రం చర్యలు
- మే 22నుంచి జూన్ మొదటివారం వరకు ప్రతినిధుల పర్యటనలు
- సరిహద్దు ఉగ్రవాదం అంశంపై దేశ ఐక్యతను ప్రదర్శించే ప్రయత్నం




న్యూఢిల్లీ : ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్పై భారత్ ఇప్పటికే దౌత్య చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత దాయాది పై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేంద్రం పలు దేశాల రాయబారులు, విదేశాంగ మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదంపై పాకిస్థాన్ పోషిస్తున్న పాత్రపై న్యూఢిల్లీ వైఖరిని అంతర్జాతీయ సమాజానికి స్పష్టం చేయడానికి విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

అందుకోసం వివిధ రాజకీయ పార్టీలతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రతి ప్రతినిధి బృందంలో 5–6 మంది ఎంపీలు, ఒక విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారి, ప్రభుత్వ ప్రతినిధి ఉంటారు. మొత్తం ఎనిమిది గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈ బృందాలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ నేతృత్వం వహించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. వీరు మే 22న భారతదేశం నుంచి వివిధ దేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. వారు ముఖ్యంగా ఐదు అంశాలకు ప్రపంచ దేశాలకు వివరిస్తారు.

**ఆపరేషన్ సిందూర్.. రక్షణ బడ్జెట్ రూ.50వేల కోట్ల పెంపు..!**

1. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు
2. పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్ను ఎలా చేపట్టిందో వివరణ
3. భవిష్యత్తులో భారత్పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత
4. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం
5. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నోఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించడం

ఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరుపుతోందని.. త్వరలో ఈ బృందాలను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దు ఉగ్రవాదం అంశంపై దేశ ఐక్యతను ప్రదర్శించడానికి చేసే ఒక సమష్టి ప్రయత్నంగా దీనిని అభివర్ణించాయి. ఈ బృందాలు విదేశీ ప్రభుత్వాలు, రక్షణ అధికారులు, మీడియా సంస్థలతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు.. అటల్ బిహారీ వాజ్పేయిని ఎన్హెచ్ఆర్సీకి కి పంపడం వంటి విషయాలను ఆదర్శంగా తీసుకొని ఈ చర్యలకు సమాయత్తమవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

**నాడు వాజ్పేయిని ఐరాసకు పంపిన పీవీ..** 1994లో భారత్– పాకిస్థాన్ తీవ్ర ఉద్రిక్తతలను ఎదుర్కొన్న సమయంలో జమ్మూకశ్మీర్లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి ఇస్లామాబాద్.. యూఎన్ మానవ హక్కుల కమిషన్ లో ఒక తీర్మానాన్ని సమర్పించడానికి సిద్ధమయ్యింది. దీంతో అప్పటి భారత ప్రధాని పీవీ నరసింహారావు పాక్పై దౌత్య వ్యూహాన్ని అమలుచేశారు. ఇరుదేశాల మధ్య పరిస్థితులను అక్కడి అధికారులకు వివరించడానికి ఐరాస వద్దకు భారత్ నుంచి బహుళ పార్టీల ప్రతినిధుల బృందాన్ని పంపారు. దీనికి దివంగత భాజపా నేత అటల్ బిహారీ వాజ్పేయీ నాయకత్వం వహించారు. అప్పటి విదేశాంగ సహాయ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, ఫరూక్ అబ్దుల్లా ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఆ సమయంలో యూఎన్లో భారత రాయబారిగా ఉన్న హమీద్ అన్సారీ కూడా కీలక పాత్ర పోషించారు. వీరంతా కలిసి యూఎన్లో పాకిస్థాన్ ఆరోపణలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ.. ఆ దేశం చేసిన తీర్మానాన్ని సమర్థవంతంగా పరిష్కరించారు. దీంతో ఇస్లామాబాద్ తన తీర్మానాన్ని ఉపసంహరించుకుంది.


# ఆమోదించలేనివి రష్యా డిమాండ్లు

## శాంతి చర్చలలో ఉక్రెయిన్ ఆరోపణలు



న్యూఢిల్లీ : మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే చర్యల్లో భాగంగా ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఆమోదించలేని డిమాండ్లను రష్యా ప్రతిపాదించిందని ఉక్రెయిన్ ఆరోపించింది. ఏ విధమైన పురోగతి లేకుండానే నేటి చర్చల నుంచి వెళ్లిపోవాలనే ఉద్దేశంతోనే రష్యా బృందం ఇలా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని పేర్కొంది. అమెరికా, ఈయూతోపాటు ఇతర దేశాలు ప్రతిపాదించినట్లుగా కాల్పుల విరమణ తక్షణం అమల్లోకి రావడం, దౌత్యానికి ఓ మార్గం సుగమం చేయడంపై తాము దృష్టి పెట్టామని ఉక్రెయిన్ వర్గం పేర్కొంది. కాల్పుల విరమణను పూర్తి స్థాయిలో అమలు చేయాలంటే తమ నియంత్రణలో ఉన్న భూభాగం నుంచి బలగాలను ఉపసంహరించుకోవాలని రష్యా కోరుతోందని తెలిపింది. అయితే, ఇవన్నీ గతంలో చర్చకు రాలేదని వెల్లడించింది. రష్యా–ఉక్రెయిన్ మధ్య తొలిసారిగా ముఖాముఖి శాంతి చర్చలు మొదలయ్యాయి. ఇందుకు ఇస్తాంబుల్ వేదికైంది. తుర్కియే మధ్యవర్తి త్వంతో ఇవి కొనసాగుతున్నాయి. ఉక్రెయిన్ తరఫున రక్షణ మంత్రి రుస్తెమ్ ఉమెరోవ్ నేతృత్వంలోని బృందం ఇందులో పాల్గొనగా.. రష్యా నుంచి అధ్యక్షుడి ప్రతినిధి వ్లాదిమిర్ మెడిన్స్కీ పాల్గొన్నారు. అయితే, ఈ చర్యలకు పుతిన్ దిగువస్థాయి అధికార బృందాన్ని పంపించి పెద్ద తప్పిదం చేశారని నాటో చీఫ్ మార్క్ రుట్టే విమర్శించారు. ఈ చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ మాత్రం హాజరు కాలేదు. దీంతో మూడేళ్లకుపైగా చేస్తున్న ఈ యుద్ధంలో తక్షణ పురోగతి పెద్దగా ఉండకపోవచ్చని అధికారులు, విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కీలక ప్రకటన చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. త్వరలోనే తాను పుతిన్ తో నేరుగా భేటీ అవుతానని చెప్పారు.

## త్వరలోనే పుతిన్తో ముఖాముఖి భేటీ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి



అబుదాబీ: రష్యా – ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవ ర్తిత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తుర్కియే వేదికగా ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు మొదలయ్యాయి. అయితే, వీటికి పుతిన్ గైర్హాజరయ్యారు. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే తను పుతిన్ తో ముఖాముఖి భేటీ కానున్నట్లు తెలిపారు.

పశ్చిమాసియా పర్యటన ముగించుకుని ట్రంప్ అమెరికా తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన.. రష్యా–ఉక్రెయిన్ శాంతి చర్చల అంశాన్ని ప్రస్తావించారు. "ఈ చర్చలకు పుతిన్ హాజరుకాకపోవడం నన్నేమీ ఆశ్చర్యపర్చలేదు. ఎందుకంటే నేను లేకుండా ఆయన అక్కడకు వెళ్లరు. బహుశా మేమిద్దరం కలుసుకునే సమయం వచ్చినట్లు ఉంది. వీలైనంత త్వరలోనే పుతిన్తో నేను ముఖాముఖిగా సమావేశమవుతా" అని ట్రంప్ వెల్లడించారు. తన కుమార్తె టిఫనీ బిడ్డకు జన్మనిచ్చిందని, అందుకే తాను వెంటనే అమెరికా వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 30 రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలంటూ అమెరికా చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ అంగీకరించిన విషయం తెలిసిందే. అయితే రష్యా మాత్రం ఎలాంటి నిర్ణయమూ చెప్పలేదు. ఈ క్రమంలోనే తుర్కియే వేదికగా ఇరు దేశాలు శాంతి చర్చలు ప్రారంభించాయి. మూడేళ్ల యుద్ధంలో ఇరు దేశాల మధ్య నేరుగా చర్చలు జరగడం ఇదే తొలిసారి. దీనికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తన బృందంతో హాజరయ్యారు. కానీ, పుతిన్ మాత్రం తన స్థానంలో కేవలం ప్రతినిధుల బృందాన్ని పంపించారు. దీనిపై జెలెన్స్కీ మాట్లాడుతూ.. యుద్ధాన్ని ముగించడం రష్యాకు ఇష్టం లేదని ఆరోపించారు.

సూర్య
హైదరాబాద్ శనివారం 17 మే 2025





# రెండు దశల్లో విజయవాడ మెట్రో

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతిలో భాగంగా ఏర్పాటు చేయనున్న లైట్ మెట్రోకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. రెండు దశల్లో ఏర్పాటు చేయనున్న ఈ ప్రాజెక్టుకు మొదటి దశకు రూ.11,009 కోట్లు, భూ సేకరణకు రూ. 1,152 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేసింది. దీనికి సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారీ బాధ్యతను శిస్ట్రా కన్సల్టెన్సీకి అప్పగించింది. కంపెనీ ప్రాథమిక నివేదికను మెట్రో రైల్ కార్పొరేషన్‌కు అప్పగించినట్లు తెలిసింది. విభజన హామీల్లో భాగంగా కేంద్రం అమరావతికి రైల్ కనెక్టివిటీ అవకాశం కల్పించింది. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు మధ్య రైల్వేలైన్‌కు అనుమతులు వచ్చాయి. అదే సమయంలో విజయవాడ నుండి రాజధాని అమరావతికి లైట్ మెట్రోను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. విజయవాడలో లైట్ మెట్రో (ట్రామ్ తరహా రవాణా)ను రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నారు. మొదటి దశలో రెండు భాగాలుగా నిర్మించనున్నారు. మొదటి భాగం (1ఎ)లో విజయవాడ నుండి గన్నవరం, రెండో భాగం(1బి)లో విజయవాడ నుండి పెనమలూరు వరకు 38.40 కిలోమీటర్లు నిర్మించనున్నారు. రెండో దశలో విజయవాడ నుండి అమరావతిలోని నీరుకొండ రిజర్వాయర్ వరకు 27.75 కిలోమీటర్లు ఎలివేటెడ్ (లైట్ మెట్రో (ట్రాన్సిట్) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతానికి మొదటి దశకు మాత్రమే డీపీఆర్ సిద్ధం చేశారు. ఈ మేరకు రుణ సమీకరణకూ మెట్రో చర్యలు జరుపుతోంది. జయవాడ నుండి గన్నవరం వరకు ఏర్పాటు చేయనున్న రైల్వేలైన్‌లో 23 కిలోమీటర్లు ఎలివేటెడ్ కారిడార్, 2.9 కిలోమీటర్లు అండర్‌గ్రౌండ్ కారిడార్ మొత్తం 25.9 కిలోమీటర్లు, రెండోదశలో పెనమలూరు లైన్లో 12.5 కిలోమీటర్లు పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మించనున్నారు. మొత్తం రెండు రూట్లలో 33 స్టేషన్లు ఉండనున్నాయి. గన్నవరం రూట్లో ఒకచోట అండర్‌గ్రౌండ్ స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదన ఉంది. వీటినంత త్వరలో పనులు ప్రారంభం అవుతాయని, కేంద్రం నుండి అనుమతులు వస్తాయని మెట్రో కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

# రికార్డు సృష్టించేలా అంతర్జాతీయ యోగా డే

- మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ ● రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాల నిర్వహణ ● నెలరోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ● విశాఖలో లక్షల మందితో ప్రధాని యోగాసనాలు ● ఆర్‌కె బీచ్ నుంచి సముద్ర తీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహణ ● యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి ● జూన్ 21 విశాఖలో ప్రధాని పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమ నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే ను రికార్డు సృష్టించేలా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా డే కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈసారి విశాఖలో పాల్గొంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రధాని స్వయంగా ప్రకటించారు. దీంతో ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. గ్రాండ్ సక్సెస్ చేసే అంశంపై ఫోకస్ పెట్టిన సీఎం...కార్యదర్శులు, సీఎం క్యాంప్ ఆఫీస్‌లో అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా తీసుకున్నారు. జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. ప్రధాని వస్తున్న ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడంతో పాటు..రాష్ట్రంలో యోగా అభ్యాసానికి ఇది నాంది పలకాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. కనీసం రెండు కోట్లమందికి ఈ కార్యక్రమం చేరాలి. యోగాంధ్ర-2025 థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. దీని కోసం ప్రజలను సన్నద్ధం చేసేందుకు ఇవాళ్టి నుంచి (మే 21) నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలి. ఈ నెల రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలి. దీని కోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలి. నెలరోజుల పాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ప్రజలకు యోగా పై శిక్షణ ఇవ్వాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా యోగా డేలో పాల్గొనే అంశంపై ప్రజల నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకోవాలి. అదే విధంగా రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీ విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యుల్ని చేయాలి. యోగా అనేది ప్రాథమిక బాధ్యత అనేలా ప్రజలు భావించాలి. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి. రాష్ట్రంలో ప్రతి చోటా యోగాపై నెలరోజుల పాటు విస్తృతంగా చర్చ జరగాలి. మనం నిర్వహించే యోగా డే విశ్వవ్యాప్తంగా ప్రచారం కల్పించాలని ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థల సహకారాన్ని తీసుకోవాలి. ఏపీలో జరిగే యోగా డే గత 10 ఏళ్ల కార్యక్రమాలను తిరగరాసేలా ఉండాలి అని సిఎం చంద్రబాబు సూచించారు.

**లక్షల మందితో కార్యక్రమం**

ఆర్కె బీచ్‌లో ప్రధాని కార్యక్రమం, ప్రజల పాల్గొనే ప్రాంతాలు, నిర్వహణపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్ని చోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ రోడ్ వరకు సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. యోగా నిర్వహించేందుకు 68 ప్రాంతాలను గుర్తించారు. ఆర్కే బీచ్, రుషికొండ, స్కూల్, క్రికెట్, పోలీస్, స్పోర్ట్స్, నావీ ప్రాంగణాలతో పాటు పలు ఖాళీ ప్రదేశాలను యోగా నిర్వహణకు గుర్తించారు. ఈ 68 లోకేషన్ల ద్వారా 2,58,948 మంది యోగా సాధనకు అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రకటించి 10 ఏళ్లు పూర్తియిన సందర్భంగా, ప్రధాని పాల్గొనే విశాఖ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా 5 లక్షల మంది భాగస్వాములు అయ్యేలా ఆర్కె బీచ్ నుంచి శ్రీకాకుళం వరకు బీచ్ పొడవునా అన్ని అనుకూల ప్రాంతాల్లో ప్రజలను ఆహ్వానించి యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

**యోగాలో కొత్త రికార్డ్ సృష్టిద్దాం :**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ చొరవతో జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా డేగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. యోగా డే రోజుల ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగా సాధన ఉంటుంది. 2015లో తొలిసారి అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు 36 వేల మందితో ఒకే వేదికపై నిర్వహించిన కార్యక్రమం గిన్నిస్ రికార్డుకు ఎక్కింది. తొలి ఏడాది 84 దేశాల్లో యోగాను నిర్వహించారు. ప్రపంచంలోని 170కి పైగా దేశాలు యోగా డే ను ప్రస్తుతం నిర్వహిస్తున్నాయి. 2023లో సూరత్‌లో 1,53,000 మందితో ఒకే చోట అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపి మరోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లకు ఎక్కింది. సూరత్ తరహా మోడల్‌లో విశాఖలోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించి... ఈసారి ఆ రికార్డును తిరగరాయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వైద్య ఆరోగ్య శాఖ, ఆయుష్, కేంద్ర ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వారందరికీ ధన్యవాదాలు చెప్పిన పవన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి.. దానికి ప్రతిస్పందనగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన వేళ.. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. భారతదేశ రక్షణ కోసం అహర్నిషలు కృాషి చేస్తున్న సైనిక బలగాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి, దేశ ఐక్యతను చాటడానికి అందరూ కలిసి నిలబడాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పిలువునిచ్చారు. ఇక జాతీయ భద్రత కోసం జనసేన పార్టీ సర్వమత ప్రార్థనలు నిర్వహించింది. ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల వేళ.. దేశంలోని అన్ని పార్టీలు, వర్గాలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు.. అంతా సపోర్ట్ చేశారు. కేంద్రం తీసుకునే ఏ నిర్ణయానికైనా తమ మద్దతు ఉంటుందని ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో బీజేపీ.. దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు చేపట్టింది. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ కూడా జైహింద్ ర్యాలీ నిర్వహించింది. మరోవైపు.. పాక్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టడమే కాకుండా.. పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సాయుధ బలగాలకు మద్దతుగా సామాన్య ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే జనసేన పార్టీ కూడా ఏపీలోని పలు ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో సర్వ మత ప్రార్థనలు నిర్వహించింది. ఈ నేపథ్యంలోనే జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఎక్స్‌లో ఒక వీడియోను షేర్ చేసి.. దాని ఎమోషనల్ క్యాప్షన్ ఉంచారు. ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో.. జాతీయ భద్రత కోసం జనసేన పార్టీ సర్వమత ప్రార్థనలు నిర్వహించినట్లు జనసేనాని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం తెలిపిందని పవన్ కళ్యాణ్ వివరించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారత్‌కు, రక్షణ బలగాల రక్షణ కోసం తమిళనాడులోని 6 సుబ్రమణ్య స్వామి ఆలయాలు.. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రమణ్య స్వామి ఆలయాలు.. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయం.. అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం సహా ఇతర ఆలయాలు.. అదే సమయంలో మసీదులు, చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు.

# దేశ ప్రగతి టెక్నాలజీతోనే సాధ్యం

- వికసిత్ భారత లక్ష్యాన్ని అందుకుందాం ● అధికారులు బాధ్యతగా పనిచేస్తున్నారు ● భవిష్యత్తులో భూ వివాదాలు లేకుండా చెక్ పెట్టాలి ● భూ రికార్డుల రీ సర్వే డిజిటలైజేషన్ జాతీయ వర్క్ షాప్ 2వ రోజు కార్యక్రమంలో పెమ్మసాని




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : భారతదేశ అభివృాఎద్ధి, ప్రగతి అనేది ఆధునిక సాంకేతిక విధానాలతో సాధ్యం అవుతుంది. దేశంలో ఏడు రాష్ట్రాలు భూ సర్వే డిజిటలైజేషన్లో ముందడుగులో ఉన్నాయి. అని గ్రామీణ అభివృాఎద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు . గుంటూరులోని స్థానిక ఐటీసీ – వెల్కమ్ హోటల్లో శుక్రవారం జరిగిన భూములు సర్వే/ రీసర్వే భూ రికార్డులు డిజిటలైజేషన్ పై కేంద్ర గ్రామీణ అభివృాఎద్ధి శాఖ జాతీయ వర్క్ షాప్ 2వ రోజు కార్యక్రమానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ అర్బన్ హౌసింగ్ శాఖ మంత్రి పి. నారాయణ తో కలిసి గ్రామీణ అభివృాఎద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ లో పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరులో రెండు రోజులుగా ఈ సమావేశాలను నిర్వహిస్తున్న అధికారులకు, ఉన్నతాధికారులకు నా ధన్యవాదాలు తెలిపారు శాఖ పరంగా, వృాఎత్తిపరంగా విజయవంతమైన పనులు నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. ఇది ఒక నిర్ణీత సమయానికి, రాష్ట్రాలకు నిధులు సేకరించడానికి ఈ కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతుందన్నారుఈ కార్యక్రమం గ్రామీణ సముదాయాలు, మహిళలు , గిరిజనుల పట్ల చాలా కీలకమైనది. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, మనం నిజంగా 2047 నాటికి వికసిత భారతంగా మారాలని కోరుకుంటే, ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా విజయవంతంగా నిర్వహించాలి. ఎందుకంటే అభివృాఎద్ధి చెందిన దేశాలు ఈ పని ఎన్నో సంవత్సరాల క్రితమే పూర్తిచేశాయి. మన పరిపాలనా సమస్యలను పరిగణనలోకి తీసుకుంటే కొంత ఆలస్యం జరుగుతున్నదీ నిజమే. కానీ వచ్చే కొన్ని సంవత్సరాలలో మనం 100% పరిష్కారాన్ని సాధించగలమని తమకు ఆశ గా ఉందన్నారు. మరొక్కసారి, 100% గ్రౌండ్ ట్రూఫింగ్ సాధించినందుకు కర్ణాటక, అస్సాం, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, బీహార్, హర్యానా, ఒడిస్సా రాష్ట్రాలకు అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు పరిష్కరించని భూముల వ్యవహారాన్ని పరిష్కరిస్తున్న అస్సాంను, మరియు 40 సెంటీమీటర్ల అధిక–స్పష్టత గల శాటిలైట్ చిత్రాలతో ముందుకు వస్తున్న రాజస్థాన్‌ను కూడా అభినందించారు.ఇవన్నీ కాకుండా, మన ఆంధ్రప్రదేశ్ గురించి చాలా గర్వంగా ఉంది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృాఎత్వంలో, మంత్రి నారాయణ , ఈ శాఖ ఉన్నతాధికారులు మొత్తం పరిపాలనా యంత్రాంగం ఎంతో అద్భుతమైన పనిని కేవలం 10 నెలల్లోనే పూర్తి చేసి, ప్రోత్సాహక నిధులలో సింహభాగాన్ని దక్కించుకున్నారు. అలాగే, పౌర సాధికారత, సమాజం యొక్క భాగస్వామ్యం కోసం పని చేస్తున్న బీహార్ మరియు ఒడిశాను, అత్యంత పారదర్శక భూ రికార్డు వ్యవస్థను అభివృాఎద్ధి చేస్తున్న హర్యాణాను, అలాగే మొదటి మరియు రెండవ తాత్కాలిక సర్వేలు పూర్తి చేసిన శిబ్రాను అభినందించారు. ఈ ప్రథమ దశలో, మనం 15 లక్షల చ.కిమీ. ప్రణాళికలో భాగంగా 3 లక్షల చ.కిమీ. భూభాగాన్ని కవర్ చేయగలిగాము. ఈ కాన్ఫరెన్స్ మన దేశంలో సహకార పౌరసత్వ వ్యవస్థను ప్రదర్శిస్తుందని, అది మన దేశ బలమని తాను బలంగా నమ్ముతున్నానన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే సమయంలో మనకు కచ్చితమైన అందుబాటులో ఉండే భూ రికార్డులు లభిస్తాయి. విధాన పరంగా, సాంకేతికంగా, నిధుల పరంగా, మరియు అన్ని ప్రామాణిక కార్యాచరణ పద్ధతుల విషయంలో భారత ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ శ్రీమతి జి. జయలక్ష్మి డి ఓ ఎల్ ఆర్ సెక్రెటరీ మనోజ్ జోషి , డి ఓ ఎల్ ఆర్ డైరెక్టర్ డిఎన్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారికి రూ.10 కోట్ల విలువైన ఆభరణాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారికి భక్తులు తమకు తోచినంత కానుకలను అందజేస్తుంటారు. ఓ భక్తుడు స్వామి వారికి శుక్రవారం భారీ విరాళం అందజేశారు. గోయాంక అనే దాత శ్రీవారికి ఛ10 కోట్ల విలువ చేసే ఆభరణాలను సమర్పించారు. శంఖు, చక్రాలు, వరద, కటి హస్తాలను స్వామికి విరాళంగా ఇచ్చారు. ఆలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి గోయాంక ఈ విరాళాన్ని అందజేశారు.అలాగే నిన్న ఓ ఎన్ఆర్ఐ భక్తుడు కూడా వెంకన్నకు భారీ విరాళం సమర్పించారు. అమెరికాలోని బోస్టన్‌కు చెందిన ఎన్ఆర్ఐ ఆనంద్ మోహన్ భాగవతుల టీటీడీ ట్రస్టుకు కోటి 40 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్, ఎస్వీ విద్యా దాన ట్రస్ట్, ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్ట్, ఎస్వీ సర్వశ్రేయస్ ట్రస్ట్‌కు ఈ మొత్తాన్ని విరాళంగా సమర్పించారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని కలిసి విరాళాల చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎన్ఆర్ఐ ఆనంద్ మోహన్ భాగవతులను టీటీడీ చైర్మన్ అభినందించారు.

# బెయిల్ వచ్చిన ఇంకా జైలులోనే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకివ నూజివీడు కోర్టు రిమాండ్‌లో మరో రిమాండ్ విధించింది. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసుకు సంబంధించి శుక్రవారం జడ్జి కే శ్రావణి ముందు వంశీని పోలీసులు హాజరుపర్చారు. ఈ కేసులో వంశీకి ఈ నెల 29 వరకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఇదే కేసులో వంశీతో పాటు ఆయన ప్రధాన అనుచరుడు ఓలుపల్లి మోహన్ రంగారావుకు కూడా రిమాండ్ విధించారు. మరోవైపు నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వల్లభనేని వంశీపై పీటీ వారెంట్‌కు నూజివీడు కోర్టు అనుమతి ఇచ్చింది. వంశీకి 29 వరకు, మోహన రంగారావుకు 14 రోజుల పాటు నూజివీడు కోర్టు రిమాండ్ విధించింది. కాగా... వంశీని కేసులు వెంటాడుతూనే ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అడ్డగోలుగా వ్యవహరించిన వైనంపై వంశీపై వరుసగా కేసులు నమోదు అవడంతో పాటు రిమాండ్ ఖైదీగా జిల్లా జైలులో కొనసాగుతున్నారు. ఇప్పటికే అతడు గన్నవరం టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి కేసులో 71వ నిందితుడిగా ఉన్నారు. ఆ కేసు నుంచి బయటపడేందుకు ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించిన కేసులో ఏ1గా ఉన్నారు. మరోవైపు భూకబ్జా కేసుకు సంబంధించి వంశీపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసుపై దాదాపు 90 రోజుల విచారణ సాగింది. ఆ రెండు కేసుల్లో ఇప్పటికే వంశీకి బెయిల్ మంజూరు అయ్యింది. ఈరోజు విజయవాడ సీఐడీ కోర్టులో టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి తీర్పు వెలువడనుంది. ఈ కేసులో బెయిల్ మంజూరు అవుతుందా, లేక డిస్మిస్ చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. పరిణామాల నేపథ్యంలో అనూహ్యంగా బావులపాడు మండలంలో నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు వంశీపై కేసు నమోదు అయ్యింది. దీనికి సంబంధించి నిన్న (గురువారం) నూజివీడు కోర్టులో పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు.

# భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి రెన్యూ!

- చంద్రబాబు నేతృత్వంలో ఎపి క్లీన్ ఎనర్జీలో ట్రెండ్ సెట్ చేస్తోంది ● కలలు కనడమేకాదు... భారీ పెట్టుబడులతో వాటిని సాకారం చేస్తున్నాం ● 8నెలల వ్యవధిలోనే క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించాం ● క్లీనర్, గ్రీనర్, గ్రేటర్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యసాధనే మా విజన్ ● త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచి రాబోతోంది ● రూ.22వేలకోట్ల రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌కు లోకేష్ శంకుస్థాపన




అనంతపురం: ఈ రోజు రెన్యూపవర్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు మేం వేస్తున్న వునాదిరాయి... భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి వునాదిరాయి లాంటిదని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతవురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లి గ్రామంలో రెన్యూ పవర్ సంస్థ స్థాపించనున్న రూ.22వేలకోట్ల విలువైన 4.8 గిగావాట్ల హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు మంత్రి లోకేష్ భూమివూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రెన్యూ పవర్ వారి వునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం... సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నం. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం నా అదృాఎష్టంగా భావిస్తున్నాను. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా... నిరుద్యోగ యువత ఆశయాలకు ఆజ్యం పోస్తుంది, రేపటి వెలుగుకు దారి చూవుతుంది. వునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు– ఇది ఒక ఉద్యమం. ఈ రోజు మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది. భూమిపై సూర్యకాంతి, స్వచ్ఛమైన, అమూల్యమైన గాలి లభిస్తున్నవుడు భావితరం కోసం మరోగ్రహం కోసం ఎందుకు ఆలోచించాలి? శిలాజ ఇంధనాల నుండి భవిష్యత్ ఇంధనాల వినియోగం కోసం మేం ముందడుగు వేస్తున్నాం. భావితరాల కోసం ఒక ఉన్నత లక్ష్యంతో పని చేస్తున్నాం.

**ఎపి క్లీన్ ఎనర్జీ పాలసీ హరితవిప్లవానికి బ్లూ ప్రింట్**

ఇక్కడ ఉత్పత్తి అయ్యే ప్రతి మెగావాట్ విద్యుత్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుంది, భారతదేశాన్ని ముందుండి నడిపించే శక్తిరథానికి ఆంధ్రప్రదేశ్ సారథ్యం వహిస్తుంది. భారతదేశంలో గ్రీన్ పవర్ హౌస్ గా మారుతున్న ఆంధ్రప్రదేశ్ పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన రెన్యూ చైర్మన్, సిఇఓ సుమంత్ సిన్హా, సంస్థ బృాఎందానికి హృాఎదయపూర్వక ధన్యవాదాలు. రెన్యూ పవర్ ఇక్కడ ఏర్పాటు చేసే భారీ ప్రాజెక్టు మా పాలనా సామర్థ్యాన్ని ప్రతిబింబించడమేగాక భవిష్యత్ పై నమ్మకానికి వెలుగురేఖగా నిలుస్తుంది. ఆరేళ్ల తర్వాత రెన్యూ గతంకంటే మెరుగ్గా ఆంధ్రప్రదేశ్ కు తిరిగి వచ్చింది. ఈ విప్లవాత్మక మార్పు వెనుక ఒక దార్శనికుడు ఉన్నాడు. ఆయన రేపటి గురించే కాకుండా రాబోయే దశాబ్దాల గురించి కూడా ముందుగా ఆలోచిస్తాడు. విజనరీ లీడర్ చంద్రబాబు గారు కేవలం రోడ్లు, మౌలిక సదుపాయాలను మాత్రమే నిర్మించడం లేదు, రేపటితరం భవిష్యత్తుకు బంగారుబాటలు వేస్తున్నారు. ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలను చూశారు. ఆ దార్శనికుడి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ట్రెండ్ ను ఫాలో కావడం లేదు, ట్రెండ్ సెట్ చేస్తోంది. చంద్రబాబు గారి మార్గదర్శకత్వంలో అక్టోబర్, 2024లో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ () పాలసీ భారతదేశ హరిత విప్లవానికి బ్లూప్రింట్‌గా మారింది.

**రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో దూసుకు పోతున్నాం**

చంద్రబాబునాయుడు గారి దార్శనిక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అయిదేళ్ల విరామం తర్వాత సమర్థవంతమైన పనితీరుకు ప్రతీకగా రూపాంతరం చెందుతోంది. భారతదేశ వునరుత్పాదక పటంలో తిరిగి చేరడం కాదు, రెన్యూవబుల్ ఎనర్జీలో సరికొత్త మ్యాప్ లను రూపొందిస్తున్నాం. వునరుత్పాదక ఇంధన పెట్టుబడులకు సంబంధించి 2024లో మేం ఒక ప్రతిష్టాత్మకమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. 2029 నాటికి 72 గిగావాట్ల వునరుత్పాదక శక్తిని సాధించాలన్న మా సాహసోపేతమైన లక్ష్యం అత్యవసరమైంది. మేం కలలు కనడమేగాక వాటిని సాకారం చేస్తున్నాం. కేవలం 8నెలల వ్యవధిలో క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించగలిగాం. టాటా పవర్: 7,000 ఛ49,000 కోట్లు, గ్రీన్ హైడ్రోజన్: ఛ1.86 లక్షల కోట్లు, వేదాంత సెరెంటికా 10,000 ఛ50,000 కోట్లు, ఇండస్ట్రీస్: 1,200 ఛ6,000 కోట్లు, బ్రూక్‌ఫీల్డ్: 8,000 ఛ50,000 కోట్లు...ఇవి కేవలం పెట్టుబడులు మాత్రమే కాదు, అవి సంస్థల ఆమోద ముద్రలు. ఆంధ్రప్రదేశ్ పై ఆయా కంపెనీల నమ్మకంతోపాటు గ్రీన్ ఎనర్జీ లక్ష్యాల సాధనకు ఎపి సిద్ధంగా ఉందనడానికి ఇది నిదర్శనం. అనంతవురం రెన్యూ వునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ రెండు దశల్లో నిర్మితమవుతుంది. తొలిదశలో రెన్యూ సంస్థ 587మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యంగల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యంగల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సముదాయం పెద్దఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృాఎష్టిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది.

**5ఏళ్ల తర్వాత ఎపిలో గ్రీన్ ఎనర్జీ వునరుజ్జీవనం**

ఐదేళ్ల విరామం తర్వాత ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ ఎనర్జీ వునరుజ్జీవనానికి రెన్యూ ప్రత్యక్షసాక్షిగా నిలుస్తోంది. రెన్యూ వంటి ప్రధాన వునరుత్పాదక ఇంధన సంస్థల తిరిగి రాక ప్రపంచానికి బలమైన సందేశాన్ని పంవుతోంది. ఇది ఆంధ్రప్రదేశ్ దశాబ్దం, ఇది క్లీన్ ఎనర్జీ అరుణోదయ రాష్ట్రం. 2019కి ముందు రెన్యూపవర్ ఎపిలో అతిపెద్ద వునరుత్పాదక ఇంధన పెట్టుబడిదారుల్లో ఒకటి అన్న విషయాన్ని మనం మర్చిపోకూడదు. ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ వారు తిరిగి రావడానికి కారణం మనపై నమ్మకం. పాలసీలు బలంగా ఉంటే విశ్వాసం తిరిగి వస్తుంది. దార్శనిక నాయకత్వం ఉంటే అనివార్య వృాఎద్ధి సాధ్యమవుతుంది. రెన్యూ పవర్ చైర్మన్ శ్రీ సుమంత్ సిన్హా మన రాష్ట్రంపైన, భవిష్యత్తుపైన ఉంచిన నమ్మకం స్ఫూర్తిదాయకం. మీ రాక కేవలం భాగస్వామ్యం మాత్రమే కాదు, ఇది దార్శనికత, విలువల కలయిక. ఈరోజు కార్యక్రమానికి కార్యరూపమిచ్చిన ప్రభుత్వ అధికారులు, భాగస్వాములందరికీ ధన్యవాదాలు. మేము కాంక్రీటు వేయడం మాత్రమే కాదు, ఒక విజన్ ను రూపొందిస్తున్నాం. క్లీనర్, గ్రీనర్, గ్రేటర్ ఆంధ్రప్రదేశ్ మా విజన్. నా క్యాబినెట్ సహచరులు, సంబంధిత ఎమ్మెల్యేలు, ,్రా, సంబంధిత జిల్లా అధికారులందరూ ఈ ప్రాజెక్టులు సకాలంలో ప్రారంభించేలా అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందించాలని నేను అభ్యర్థిస్తున్నాను. ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ సమయంలో పెట్టుబడిదారులకు మద్దతు ఇవ్వడానికి ఈరోజు మనం వేసే ప్రతి అడుగు మనల్ని వునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామి రాష్ట్రంగా, క్లీన్ ఎనర్జీకి హబ్‌గా నిలబెట్టడానికి దోహదపడుతుంది. కలసికట్టుగా ఎదుగుతూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిద్దాం. కాలుష్య వారసత్వాన్ని వదిలేసి భవిష్యత్ తరాలకు క్లీన్ ఎనర్జీని అందిద్దాం.

**త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచి తెస్తాం**


త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచి తీసుకు వస్తాం, బెంచి ప్రారంభానికి ప్రధాని మోడీజీని రాయలసీమకు తెస్తాం. ఎంతో పనివత్తిడిలో ఉన్నప్పటికీ ఇటీవల అమరావతి పనుల వునఃప్రారంభానికి రాష్ట్రానికి వచ్చారు. ఎపి ప్రజల అన్ని కోర్కెలను మోడీజీ తీరుస్తున్నారు. దేశంలో రాబోయే అయిదేళ్లలో 500 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ సాధించాలన్న లక్ష్యంతో ప్రధాని మోడీజీ పనిచేస్తున్నారు. 2014 రాష్ట్రవిభజన తర్వాత మనల్ని కట్టుబట్టలతో హైదరాబాద్ నుంచి గెంటేశారు, అప్పుడు చంద్రబాబుగారు రాష్ట్రప్రజలందరినీ ఒప్పించి అభివృాఎద్ధి వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారు. ఆనాడే అనంతవురానికి కియా, జాకీ వంటి పరిశ్రమలను తెచ్చారు, కర్నూలుకు పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు తెచ్చాం. ఒక్క అవకాశం మాయలోపడి జగన్ కు అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రం దారితప్పింది. ముఖ్యంగా గత అయిదేళ్లలో ఎపి యువత తీవ్రంగా నష్టపోయారు. అయిదేళ్లలో కనీసం రాష్ట్రంలో గుంతలు కూడా వూడ్చలేదు. తాము దావోస్ వెళ్లినవుడు రాయలసీమలో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటుచేసేందుకు సుమంత్ సిన్హా హామీ ఇచ్చారు. టిసిఎస్, టాటా ఎనర్జీ సంస్థలను నెలకొల్పేందుకు టాటా చైర్మన్ చంద్రశేఖరన్ అంగీకరించారు.

**బడా పరిశ్రమల రాకకు చంద్రబాబు బ్రాండే కారణం**

నేను డిల్లీ వెళితే అక్కడ మీడియా ప్రతినిధులు మీ పొరుగు రాష్ట్రాలకు హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూరు ఉన్నాయి, మీకు ఏమి ఉందని నన్ను అడిగారు. మాకు చంద్రబాబు బ్రాండ్ ఉందని చెప్పాను. ఆ బ్రాండ్ వల్లే నేడు రెన్యూ సంస్థ చైర్మన్ సుమంత్ సిన్హా ఇంతదూరం వచ్చారు. టిసిఎస్ వంటి ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రానికి రావడానికి ఆ బ్రాండే కారణం. రాష్ట్రంలో యువతకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యసాధనలో భాగంగానే ఈనాడు రెన్యూ ప్రాజెక్టును తెచ్చాం. దీనిద్వారా 10వేలమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.




# పొంచి ఉన్న శక్తి తుఫాన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నైరుతి రుతుపవనాలు ఇప్పటికే బంగాళాఖాతాన్ని తాకాయి. బంగాళాఖాతం దక్షిణ ప్రాంతం, అండమాన్ నికోబార్ దీవులకు సమీపించాయి. అండమాన్ ఉత్తర సముద్రంలో ప్రవేశించాయని, అవి మరింత చురుగ్గా విస్తరించడానికి అనుకూల వాతావరణం ఉందని అటు భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇంకొద్ది రోజుల్లో అరేబియా, బంగాళాఖాతం దక్షిణ ప్రాంతాలు అండమాన్– నికోబార్ అంతటా రుతు పవనాలు విస్తరించనున్నాయి. క్రమంగా– జూన్ 1వ తేదీ కంటే ముందే అంటే.. మే 27 నాటికే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని వివరించింది. దీని ప్రభావంతో ఏపీలో వచ్చే 48 గంటల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని విపత్తు నిర్వహణ విభాగం తెలిపింది. ఏజెన్సీ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో బుధవారం అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, కడప, శ్రీసత్యసాయి వుట్టపర్తి, అన్నమయ్య రాయచోటి జిల్లాల్లో పలుచోట్ల ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. దీనికి అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. పలు జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. అమరావతి గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. రాయలసీమలోని శ్రీసత్యసాయి వుట్టపర్తి జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తాలు కురిశాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలావురంలో– 54 మిల్లీ మీటర్ల మేర వర్షపాతం నమోదైంది. ఏలూరు జిల్లా నిడమర్రు– 54, కాకినాడ జిల్లా కాజులూరు– 42 మిల్లీ మీటర్ల మేర వర్షం కురిసింది. ఇదే తరహా వాతావరణ పరిస్థితులు మరో రెండు రోజుల పాటు కొనసాగనున్నట్లు విపత్తు నిర్వహణ విభాగం తెలిపింది. ఈ పరిస్థితుల మధ్య ఏపీకి మరిన్ని భారీ వర్షాలు పడే అవకాశాలు లేకపోలేదు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ నెల 20– 22వ తేదీ నాటికి ఇది మరింత బలపడనుంది.. అల్పపీడనంగా మారనుంది. 23 నుంచి 28వ తేదీల మధ్య తుఫాన్ గా ఆవిర్భవించడానికి అనుకూల వాతావరణం నెలకొని ఉంది. దీనికి శక్తి అని పేరు పెట్టారు. బంగాళాఖాతం దక్షిణ ప్రాంతం గగనతలంపై 1.5 నుంచి 7.5 కిలోమీటర్ల ఎత్తున ఆవరించింది ఉందీ ఆవర్తనం. ఇది మరింత బలపడానికి అనుకూల వాతావరణం నెలకొని ఉంది.

సూర్య
హైదరాబాద్
శనివారం
17 మే 2025




suryachitramagazine@gmail.com

సూర్య సినిమా


# ఇటలీలో ప్రభాస్‌కొత్త ఇల్లు





కోట్లాది హృదయాలను కొల్లగొట్టిన పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి కొత్తగా చెప్పేదేముంది? బాహుబలితో శిఖరాలను తాకిన ఈ రెబల్ స్టార్, ఆ తర్వాత సలార్, కల్కి 2898 వంటి బ్లాక్‌బస్టర్లతో తన సత్తా చాటారు. ఒకట్రెండు మినహాయిస్తే, ఆయన నటించిన ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించి విజయ ఢంకా మోగించింది. సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, అభిమానుల దృష్టి మాత్రం ప్రభాస్ పెళ్లిపైనే నిలిచింది. అనుష్కతో వివాహం అంటూ ఒకసారి, మరొక అమ్మాయితో నిశ్చితార్థం అంటూ మరోసారి సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, ఈ పుకార్లపై ప్రభాస్ ఎప్పుడూ స్పందించలేదు. టాలీవుడ్ రిచెస్ట్ హీరోలలో ఒకరైన ప్రభాస్ ఆస్తుల గురించి ఎప్పుడూ ఆసక్తికరమైన చర్చ జరుగుతూనే ఉంటుంది. తాజాగా, ఇటలీలో ఆయనకు ఒక విలాసవంతమైన విల్లా ఉందంటూ నెట్టింట జోరుగా ప్రచారం సాగుతోంది. దాదాపు రూ.250 కోట్ల నికర విలువ కలిగిన ప్రభాస్‌కు రూ.124 కోట్ల విలువైన ఆస్తులున్నాయని అంచనా. ఇందులో రూ.24 కోట్ల ఫామ్‌హౌస్‌తో పాటు, ఇటలీలో ఏకంగా రూ.40 కోట్ల విలువైన విల్లా కూడా ఉందట. అంతేకాదు, ఆ విల్లాలో కొంత భాగాన్ని పర్యాటకులకు అద్దెకు ఇస్తున్నారనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ వార్తల్లో నిజమెంతో తెలియదు కానీ, ప్రభాస్ క్రేజ్ మాత్రం అంతర్జాతీయ స్థాయిలో ఎలా ఉందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ.

# ఐకానిక్ బయోపిక్‌లో ఎన్టీఆర్



**-ఇంత బరువైన పాత్రలో సెట్ అవుతాడా?**
**- ఎమోషనల్ కథలో ఆయనను ఊహించగలమా?**
**- నటన ఎలా ఉంటుందనేది ఆసక్తిగా మారింది**

టాలీవుడ్‌లో యాక్షన్, మాస్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్న జూనియర్ ఎన్టీఆర్, ఇప్పుడు ఓ ఐకానిక్ బయోపిక్‌తో అభిమానులను ఆశ్చర్యపరిచేందుకు సిద్ధమవుతున్నాడని టాక్ వస్తోంది. ఇండియన్ సినిమా జనకుడు దాదాసాహెబ్ ఫాల్కే జీవిత కథ ఆధారంగా రూపొందుతున్న 'మేడ్ ఇన్ ఇండియా' సినిమాలో ఎన్టీఆర్ నటించనున్నట్లు ముంబై మీడియా వర్గాల సమాచారం. ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2', ప్రశాంత్ నీల్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. నెక్స్ట్ దేవర 2'తో లైన్ లో ఉంది. అలాగే రీసెంట్ గా ఈ బయోపిక్ కోసం ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. ఈ సినిమా ఎస్.ఎస్. రాజమౌళి, ఆయన తనయుడు కార్తికేయ, మాక్స్ స్టూడియోస్ వరుణ్ గుప్తా సమర్పణలో రూపొందనుందట. 'మేడ్ ఇన్ ఇండియా' స్క్రిప్ట్‌ను విన్న ఎన్టీఆర్, దాదాసాహెబ్ ఫాల్కే జీవితంలోని తెలియని కోణాలతో ఆకట్టుకున్నాడని, వెంటనే ఈ పాత్రను చేయడానికి ఓకే చెప్పినట్లు సమాచారం. దాదాసాహెబ్ ఫాల్కే 1870లో జన్మించి, 1913లో భారతదేశపు తొలి ఫీచర్ ఫిల్మ్ 'రాజా హరిశ్చంద్ర'ను తెరకెక్కించారు. మొత్తం 95 సినిమాలు చేసిన ఆయన, సినిమా కోసం తన ఆస్తులను అమ్మి, లండన్ నుంచి కెమెరా తెచ్చుకుని, భార్య ఆభరణాలను కూడా అమ్మి సినిమా తీసిన ఆయన కష్టాలు అనేకం. ఈ సినిమా ఆయన జీవితంలోని ఎమోషనల్, డ్రామాటిక్ అంశాలను తెరపైకి తీసుకొస్తుందని అంటున్నారు. ఎన్టీఆర్ ఇప్పటివరకు మాస్, యాక్షన్ సినిమాలతో అలరించిన హీరో. ఇలాంటి బయోపిక్‌లో ఆయన నటన ఎలా ఉంటుందనేది ఆసక్తి రేకెత్తిస్తోంది. ఎన్టీఆర్ వంద శాతం ఈ పాత్రకు న్యాయం చేయగలడని అభిమానులు నమ్ముతున్నారు, కానీ ఇప్పటివరకు ఇలాంటి స్లో పేస్, ఎమోషనల్ కథల్లో ఆయనను ఊహించని వారు కూడా ఉన్నారు. అయితే, రాజమౌళి వెనక ఉ ండటం సినిమా కంటెంట్‌పై నమ్మకాన్ని కలిగిస్తోంది. దర్శకుడు ఎవరనేది కూడా ఈ సినిమా విజయంలో కీలకంగా మారనుంది. దాదాసాహెబ్ ఫాల్కే జీవితం ఎంతో డ్రామాటిక్‌గా సాగింది. 1903లో ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌లో ఫొటోగ్రాఫర్‌గా చేరిన ఆయన, 1910లో 'లైఫ్ ఆఫ్ క్రైస్ట్' సినిమా చూసి స్ఫూర్తి పొందారు. సినిమా తీసేందుకు ఆయన తన ఆస్తులను అమ్మి, లండన్‌లో కెమెరా కొనుగోలు చేసి, రూ.10,000 సమకూర్చుకున్నారు. ఆయన భార్య సరస్వతి బాయ్ కూడా ఆభరణాలు అమ్మి ఆర్థికంగా సపోర్ట్ చేసింది. ఈ సినిమా ఆయన జీవితంలోని ఈ ఎమోషనల్ అంశాలను తెరపైకి తీసుకొస్తుందని అంటున్నారు. దాదాసాహెబ్ ఫాల్కే జీవితం చివరి రోజులు విషాదంగా సాగాయి. భారత సినిమాకు జన్మనిచ్చిన ఆయన, చివరి ఆరేళ్లు సొంత ఇల్లు లేక దీనస్థితిలో జీవించారు. అనారోగ్యంతో ఆయన మరణించారు, ఇది సినిమాకు ఎమోషనల్ డెప్త్‌ను జోడిస్తుంది. ఇలాంటి పాత్రలో ఎన్టీఆర్ నటన సినిమాకు కీలకం కానుంది.

# స్యామ్ కన్‌ఫర్మ్ చేసేసిందిగా...?





ప్రముఖ స్టార్ హీరోయిన్ సమంత మరోసారి హాట్ టాపిక్ గా మారింది. గత కొంత కాలంగా ఈ కుందనపు బొమ్మ.. బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోర్‌తో డేటింగ్ లో ఉన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే ఓ మూవీ ప్రమోషన్ లో ఆయనతో కలిసి దిగిన ఫోటోలను పోస్ట్ చేస్తూ ఇన్ డైరెక్ట్ గానే రిలేషన్ షిప్ పై అనౌన్స్ మెంట్ ఇచ్చేలా క్యాప్షన్ పెట్టింది. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా ఆ విషయంలో సైతం రాజ్ ఫోటోలు పోస్ట్ చేయడంతో ఇక అఫిషియల్ గా అనౌన్స్ మెంట్ ఇచ్చేసిందా అనే టాక్ నడుస్తోంది. ఏం పోస్ట్ చేశారంటే..? రీసెంట్ గానే సమంత నిర్మాతగా వ్యవహరించిన "శుభం"సినిమా రిలీజ్ అయ్యింది. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 9న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మూవీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రీయా కొంతం, చరణ్ పేరి ప్రధాన పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ నుంచే రాజ్ తో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేస్తున్న సామ్.. సక్సెస్ అందుకున్న తర్వాత కూడా ఆయనతో కలిసి ఉ న్న ఫోటోలను, మూవీ టీంతో పాటు పోస్ట్ చేసింది. ది ఫ్యామిలీ మ్యాన్, ఫర్జీ, సిటాడెల్ వెబ్ సిరీస్ లతో బాలీవుడ్ లో స్టార్ డైరెక్టర్స్ గా గుర్తింపు తెచ్చుకున్నారు రాజ్ అండ్ డీకే. వారి డైరెక్షన్ లోనే వచ్చిన ది ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ తో సామ్.. బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ సిరీస్ తోనే సామ్ జీవితం టర్నింగ్ పాయింట్ తీసుకుందని చెప్పాలి. ఆ మూవీలోని కొన్ని సీన్స్ కారణంగానే సామ్, చైతన్యకు విభేదాలు వచ్చాయని.. అందుకే విడాకులు కూడా తీసుకున్నారని అంటుంటారు. అంతే కాకుండా ఆ సమయంలోనే రాజ్- సమంత మధ్య పరిచయం కాస్త ప్రేమకు దారితీసిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. చైతూతో విడాకులు అనంతరం అనారోగ్యం అంటూ సైలెంట్ గా ఉన్న సామ్.. ఇక ఇప్పుడు కాస్త మామూలుగా అయ్యారని భావిస్తున్నారు. అందుకే ఎప్పుడూ రాజ్ తో కలిసి కనిపిస్తోంది సమంత. పికిల్ బాల్ టోర్నమెంట్‌లో ఒకరి చేయి ఒకరు పట్టుకుని సామ్- రాజ్ కలిసి ఉండడం ఫుల్ హాట్ టాపిక్ అయ్యింది.


# సంచలన దర్శకుల న్యూ అప్‌డేట్స్



పాన్ ఇండియాలో భారీ హిట్లు ఇచ్చినా డైరెక్టర్లు ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది? అంటే స్టార్ హీరోల డిమాండ్ ఏ రేంజ్ లో ఉందో అద్దం పడుతుంది. వాళ్లు ఖాళీ అయ్యేవరకూగానీ స్టార్ డైరెక్టర్లు ఎవ్వరూ మరో హీరోతో సినిమా చేయడానికి సాహసించడం లేదు. డైరెక్టర్లు అంతా రాజమౌళి రూల్ నే పాటిస్తున్నారు. అవసరమైతే రెండు మూడేళ్లు అయినా ఖాళీగా ఉంటాం తప్ప హీరోల విషయంలో తగ్గేదేలే అంటున్నారు. మరి అలా ఖాళీగా ఉన్న డైరెక్టర్ల విషయానికి వస్తే... ఆర్సీ 17 చిత్రాన్ని సుకుమార్ రామ్ చరణ్ తో ప్రకటిం చిన సంగతి తెలిసిందే. %-%గేమ్ ఛేంజర్%-% ఆన్ సెట్స్ లో ఉండగానే ఈప్రకటన వచ్చింది. తన శిష్యుడితో చేయాల్సిన ఆర్సీ 16 పెద్దిపూర్తయితే గానీ చరణ్‌నుంచి క్లియరెన్స్ రాదని తెలిసినా? సుకుమార్ 17 నాదేనంటూ ప్రకటనిచ్చారు. కానీ ఇప్పుడీ సినిమా ఎప్పుడు మొదలవుతుంద కూడా తెలియదు. %-%పెద్ది%-% పూర్తవ్వాలి. రిలీజ్ అవ్వాలి. ఆ తర్వాతే రామ్ చరణ్ ఆర్సీ 17 గురించి ఆలోచించేది. అప్పటి వరకూ సుకుమార్ 17ని చెక్కుతూనే ఉంటారు. గురూజీ త్రివిక్రమ్ కూడా ఇదే వరుసలో ఉన్నాడు. బన్నీ 22వ చిత్రం ఛాన్స్ అట్లీకి ఇవ్వడంతో గురూజీ వెయిట్ చేయాల్సిన పరిస్థితి. మధ్యలో వెంకటేష్ తో సినిమా చేస్తాడని వినిపిస్తుంది. కానీ అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. అలా జరగలేదు అంటే ఏడాదిన్నర పాటు త్రివిక్రమ్ బన్నీ కోసం ఎదురు చూడాల్సిందే. యంగ్ సంచలనం ప్రశాంత్ వర్మ కూడా ఖాళీగా నే ఉంటున్నాడు. %-%కాంతార%-% ఫేం రిషబ్ శెట్టితో %-%హను మాన్%-% కి సీక్వెల్ గా %-%జై హనుమాన్%-% ప్రకటించాడు. కానీ రిషబ్ %-%కాంతార%-% ప్రీక్వెల్ పనుల్లో ఉండటంతో? అది పూర్తయ్యే వరకూ అతడి డేట్లు దొరికే పరిస్థితి లేదు. ప్రస్తుతం పీసీయూ పనుల్లో ప్రశాంత్ బిజీగా ఉన్నాడు. ఇంకా వంశీ పైడిపల్లి లాంటి స్టార్ డైరెక్టర్ కూడా హీరో కోసమే ఎదురు చూస్తున్నారు.

# 14 ఏళ్లు షూట్ చేసిన సినిమా

కాలానుగుణంగా చిత్రపరిశ్రమ ఎన్నో మార్పులు చవిచూస్తూ, సాంకేతికత, బడ్జెట్, కథానికల పరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. నేడు ఇండియన్ సినిమాలు అంతర్జాతీయంగా కూడా విశేష గుర్తింపు పొందుతున్నాయి. విదేశాల్లోనూ మన చిత్రాలు భారీ కలెక్షన్లు సాధిస్తున్నాయి. అయినప్పటికీ, గతంలో తీసిన కొన్ని సినిమాలు ఇప్పటికీ ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసేలా నిలిచిపోయాయి. ఇప్పట్లో 5,6 సంవత్సరాల సమయంలో ఒక సినిమాను తెరకెక్కించడం చాలా పెద్ద విషయంగా మారింది. కానీ అప్పట్లో ఒక సినిమా షూటింగ్ పూర్తి కావడానికి 14 ఏళ్లు పట్టింది అంటే నమ్ముతారా.. ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ ఇది నిజం. ఆ సినిమా పేరు 'మొఘల్-ఏ-ఆజం'. కె. అసీఫ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా యాక్టర్ దిలీప్ కుమార్ హీరోగా, మధుబాల హీరోయిన్ గా నటించారు. నేటి తరానికి ఇది ఒక కల్ట్ క్లాసికల్ అని చెప్పొచ్చు. ఈ సినిమా షూటింగ్ 1944లో ప్రారంభమై చివరికి 1960లో విడుదలై, భారతీయ సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడే స్థాయికి చేరుకుంది. ఆ కాలంలోనే సినిమా బడ్జెట్ రూ.1.5 కోట్లు కాగా, ఇది నేటి విలువల్లో దాదాపు రూ.300 కోట్లకు సమానం. అలాంటి బడ్జెట్‌తో, అంచనాలు మించి రూపొందిన సినిమా ఇది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా పనిచేసిన నౌషాద్ సంగీత ప్రియుల మనసుల్లో ఓ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు. ముఖ్యంగా 'ప్యార్ కియా తో డర్నా క్యా' పాట కోసం అప్పట్లోనే రూ.10 లక్షలు ఖర్చు చేశారు. ఇప్పటి లెక్కల్లో చెప్పాలంటే దాదాపు రూ.50-100 కోట్లకు సమానం. ఈ పాట షూటింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన షీష్ మహల్ సెట్స్ అందరినీ అబ్బురపరిచాయి. అద్దాల కాంతుల్లో మెరిసిపోయే ఆ సెట్, లతా మంగేష్కర్ స్వరం ప్రేక్షకులను కట్టిపడేశాయి. 'మోహే పంగత్ పే', 'తేరీ మెహఫిల్ మే' వంటి మిగతా పాటలు కూడా సంగీతం పరంగా ఈ సినిమాను తారాస్థాయికి తీసుకెళ్లాయి. 1960 ఆగస్టు 5న విడుదలైన ఈ చిత్రం ఊహించని స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. టికెట్ల కోసం రెండు రోజులు ముందే క్యూలు, రాత్రంతా థియేటర్ల వద్ద బస చేసేందుకు సైతం వెనుకాడ లేదంటే అతిశయోక్తి కాదు. కొన్ని థియేటర్ల వద్ద ఐదు కిలోమీటర్ల పొడవైన క్యూలు ఉన్నాయని కూడా చెబుతుంటారు.




# మే 23న 'కేసరి ఛాప్టర్ 2'

బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ నటించిన హిస్టారికల్ కోర్ట్ డ్రామా 'కేసరి ఛాప్టర్ 2: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్‌వాలా బాగ్' థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడుతూ, ఇప్పటికే సుమారు రూ.100 కోట్ల వసూళ్లు సాధించింది. కరణ్ సింగ్ త్యాగీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రస్తుతం నాలుగో వారంలోను హౌస్ ఫుల్ గా రన్ అవుతుంది. అక్షయ్ కుమార్, ఆర్. మాధవన్, అనన్య పాండే నటించిన ప్రధాన పాత్రలు, ఎమోషన్స్ తో నిండిన కోర్ట్ సన్నివేశాల్లో వారి నటనకు విశేష ప్రశంసలు లభించాయి. ఇప్పుడు ఈ చిత్రం తెలుగులోకి డబ్ చేయబడి మే 23న విడుదల కాబోతుంది. ఇప్పటికే హిందీ వర్షన్‌కు విమర్శకుల ప్రశంసలతో పాటు భారీ వసూళ్లు రావడంతో, తెలుగు ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ ఆసక్తి నెలకొంది. సురేష్ ప్రొడక్షన్స్ లాంటి ప్రముఖ సంస్థ ఈ సినిమాను విడుదల చేయడం వల్ల, తెలుగు రాష్ట్రాల్లో దీన్ని భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. 'కేసరి ఛాప్టర్ 2' తో ప్రేక్షకులకు పవర్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ అందించబోతుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.